సెప్టెంబర్ - 2015

DECCAN LAND, HYDERABAD

37

₹ 15

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక



- ఆత్మహత్యలను ఆపలేమా?
- పర్యాటకాన్ని ప్రోత్సహిద్దాం
- దాతృత్వం చాటుకుందాం
- ప్రజాస్వామ్య పరిరక్షణ




KNOWLEDGE IS POWER


# Oxford Grammar School

13th Street , Himayatnagar, Hyderabad

**CBSE & SSC**

**040-2763 6214**

**99590 20512**




## బతుకు చిత్రం

తెలంగాణ అంటే గుర్తుకు వచ్చేది గ్రామీణ జీవన విధానం. అమాయకత్వం తాండవించే పల్లెవాసులు, సంచార జాతుల వారి వెతలు. ఆ వెతలను, అమాయకత్వాన్ని ఛాయా చిత్రాల్లో బంధించే వారెందరో ఈ గడ్డపై ఉన్నారు. ఫోటోగ్రఫీతోపాటు అనుబంధ కళారంగాల్లోను వారు తమదైన శైలితో ముందుకు సాగుతున్నారు. అలాంటి ఉత్తమ ఫోటోగ్రాఫర్‌లో ఒకరిగా పేరుగాంచిన కందుకూరి రమేష్ తీసిన చిత్రం ఈ మాసం ముఖ చిత్రం.

TRC
TELANGANA
RESOURCE CENTRE

**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: deccanlandindia@gmail.com website : www.deccanland.com




## మన యాస.. ఇక మన భాష కావాలి

**మ**నదే అసలైన తెలుగు బాస శీర్షికన ప్రచురించిన వ్యాసంలో అనేక అంశాలను ప్రస్తావించారు. అందులో చాలా వరకు అక్షర సత్యాలే. మన యాస... ఇక సంపూర్ణ భాషగా మారాల్సిన అవసరం ఉంది. మన యాస మన భాషగా మారాల్సిన తరుణం ఆసన్నమైంది. తమిళనాడు ప్రభుత్వం కేవలం తొమ్మిదేళ్ళలో అక్కడి పాఠశాలల్లో అన్నింట్లోనూ తమిళ భాషను తప్పనిసరి చేసి విద్యార్థుల్లో తమిళ భాషపై పట్టు పెంచింది. అదే విధంగా ఇక్కడ కూడా కృషి చేస్తే కేవలం తొమ్మిదేళ్ళలో తెలంగాణ బాషను అర్థం చేసుకునే, తెలంగాణ భాషలో మాట్లాడే నవతరం రూపొందగలదు. ఆ కృషిని అలానే కొనసాగిస్తే ఒకటి, రెండు దశాబ్దాల్లో తెలంగాణ భాషలో సాహిత్యం విస్తృతంగా రాగలదు. ఆ దిశలో ప్రభుత్వం కృషి చేయాలి. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలంగాణ భాష నేర్చుకోవడాన్ని తప్పని సరి చేయాలి. ఇంటర్ స్థాయిలోనూ ద్వితీయ భాషగా తెలంగాణ భాషను విద్యార్థులు ఎంచుకునేలా ప్రోత్సహించాలి. భవిష్యత్తులో తెలంగాణ భాష ద్వితీయ భాషగా తీసుకున్న వారికి ప్రోత్సాహం లభించేలా చూడాలి. కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిషా వంటి పొరుగు రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణ విద్యార్థులకు ఉచితంగా తెలంగాణ వాచకాలను అందించాలి. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ భాష ప్రాచుర్యానికి వీలుగా ఏర్పాట్లు చేయాలి. తెలంగాణ భాషలో వెలువడే పుస్తకాలను ప్రభుత్వ గ్రంథాలయాలకు అందించాలి.

తెలంగాణ భాషలో వెలువడే పత్రికలకు ప్రకటనల విషయంలో సహకరించాలి. ఆ పత్రికలకు ప్రకటనల రేట్లను అధికం చేయాలి. దినపత్రికలకు కూడా ఇదే నిబంధనను అమలు చేస్తే ప్రస్తుతం ఆంధ్ర భాషలో వెలువడుతున్న దినపత్రికలు అనేకం తెలంగాణ భాషలో వెలువడే అవకాశం ఉంటుంది. తెలంగాణ అనే పదాన్ని ఒకనాడు అసెంబ్లీలో నిషేధించిన రీతిలోనే ఇప్పుడు ఆ పదాన్ని ఆంధ్ర పాఠ్యపుస్తకాల్లోనూ నిషేధిస్తున్నారు. దీనిపై కూడా ప్రభుత్వం తగు విధంగా స్పందించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రాచీన సాహిత్యం, ప్రాచీన కవులకు ప్రాచుర్యం కల్పించాలి. వీటిపై పరిశోధనలను ప్రోత్సహించాలి. అప్పుడే మనం సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సార్థకత చేకూరుతుంది.

**– ఆర్. నిరంజన్,**
**గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లా**

మీ లేఖలను E-mail: deccanlandindia@gmail.com కు పంపించవచ్చు

## వచ్చిండు.. అచ్చిండు.. వచ్చిన్రు..

సీమాంధ్రులకు తెలంగాణ 'క్రియా పదాలను' వెక్కిరించడం పరిపాటిగా మారింది. వాక్యాల చివర 'వచ్చిండు', 'వచ్చిన్రు' అనే పదాలు రాగానే కిసుక్కున నవ్వుతున్నారు. వాళ్లు 'వచ్చాడు', 'వచ్చారు' అని వాడుతున్నారు. నిజానికి ఈ పదాలకు మాతృక 'వచ్చి ఉన్నవాడు' అనే పదం. ఇది క్రమంగా వచ్చిఉన్నడు.. 'వచ్చి ఉన్నవాడు'..'వచ్చి ఉండు' (మహబూబ్‌నగర్ జిల్లా వాళ్లు ఇప్పటికీ ఈ పదమే వాడుతున్నారు.).. 'వచ్చిండు'గా పరిణామం చెందింది. అంటే సంక్లిష్టం నుంచి సరళంగా మారింది. ఇది ఇంకా మారి 'అచ్చిండు' అయ్యింది. నిజానికి పరిణామ క్రమంలో ఇది సహజం. బహువచనానికి వచ్చేసరికి, వచ్చి ఉన్నవారు.. వచ్చిఉన్నరు.. వచ్చిన్రు (వచ్చింద్రు) అయ్యింది. ఇలాగే చేసిండు, చూసిండు, తిన్నరు, పోయిన్రు.. ఇలా. కానీ కోస్తా భాషకు వచ్చేసరికి 'చ్చి' 'చ్చా' అయ్యి, 'వచ్చాడు' వచ్చింది, ఇది ఏ సంధి సూత్రం ప్రకారం, ఎలా వచ్చిందో అర్థం కాదు. కానీ ఆడవారి విషయంలో మాత్రం, తెలంగాణలో వాడే 'వచ్చింది'నే వాళ్లూ వాడుతున్నారు. 'వచ్చీంది' అని అనాలి కదా! అనడం లేదు. అలాగే ఆంధ్రుల 'చూచుట', 'చేయుట'లను ఇక్కడ 'చూసుడు', 'చేసుడు' అంటారు. ఇది సంక్లిష్టం నుంచి సరళమే! ఈ పదాలను చూడండి..! రోడ్లు వెంట రోడ్లెంట (తెలంగాణ), రోడ్లమ్మట (కోస్తా) ఇటు ఇటుల ఇట్ల(తెలంగాణ), ఇట్టా (కోస్తా), ఇలాగే 'అట్టా', 'ఎట్టా' వగైరా.. వీటిలో ఏ పదాల ఉత్పత్తి సరైందో వేరే చెప్పాలా! దున్న పోతువ దున్నపోతు. ఇక్కడ 'పోతు' అన్నది 'మొగ'ను సూచిస్తున్నది. దీనిని కోస్తాలో యథావిధిగా వాడుతున్నారు. ఇందులో సమస్య లేదు. కానీ కోల్లాగె (కోడెలాగె) (తెలంగాణ)ను ఆంబోతు (ఆవుపోతు) అంటున్నారు. ఇక్కడ ఆవు, పోతు(మొగది) ఎట్లా అవుతుంది? అంటే సమాధానం లేదు. 'పిట్ట' అంటే తెలంగాణలో పక్షి. కానీ కోస్తా వారికి కాదు. కానీ 'పాలపిట్ట' అంటున్నారు. 'గేదె'ను 'బర్రె' కాదంటూనే ఆంగ్ల 'యార్క్'ను 'జడల బర్రె' అంటున్నారు. తెలంగాణ 'చుక్క'ను నక్షత్రంగా ఒప్పుకోరు. కానీ 'వేగు చుక్క' అంటారు. 'రైక'ను 'రవిక' అంటూనే 'కోకారైకా తాకేచోట' అంటూ సరససల్లాపాల్లో మునిగి తేలుతున్నారు. (నిజానికి రవిక అభివృద్ధి చెందితే వచ్చిందే రైక. ఇలాగే ధోవతి నుంచి ధోతి, కొడవలి నుంచి కొడలి.. తెలంగాణలో ఇలాంటి పదాలు ఎన్నో..!

**– చిల్ల మల్లేశం**

☞ **ముఖ్య గమనిక:**

**గత ఏడాది డిసెంబర్‌లో హైదరాబాద్ బుక్ ఎగ్జిబిషన్ సందర్భంగా పలువురు దక్కన్‌ల్యాండ్ మాసపత్రికకు కొత్తగా చందాదారులుగా చేరారు. వారి చిరునామాలు కొన్ని మిస్‌ప్లేస్ అయ్యాయి. వీలైనంత వరకు వారిని చేరుకొని తిరిగి చిరునామాలు సేకరించే ప్రయత్నాలు చేస్తున్నాం. పుస్తక ప్రదర్శన సందర్భంగా చందాలు కట్టిన వారు తమ చందా రసీదును స్కాన్ చేసి మెయిల్ ద్వారా మాకు పంపించినా లేదా జిరాక్స్ చేసి పోస్ట్ చేసినా వారి చిరునామాలను మా జాబితాలో చేరుస్తాం. దయచేసి ఫోన్ నెంబర్, పూర్తి చిరునామా ఇవ్వగలరు.**

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 4 సంచిక : 1 పేజీలు : 60

సెప్టెంబర్ - 2015

సంపాదకులు

**యం. వేదకుమార్**

అసోసియేట్ ఎడిటర్

**ఎన్. వంశీ మోహన్**

సెల్ : 9848902520

లే అవుట్ & కంపోజింగ్

**చరిత ఇంప్రెషన్స్**

ముఖచిత్రం

**కందుకూరి రమేష్**

**ఫొటోలు**

**టి.స్వామి**

వాణిజ్య ప్రకటనలు

**9030626288**

ముద్రణ:

DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.



కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 490,

St.No. 12, Himayatnagar,

Hyderabad - 500 029.

Mobile: 9030626288

Fax: 040-27635644


E-mail: deccanlandindia@gmail.com

website : www.deccanland.com


## వార్షిక చందా

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక చందాదారులుగా చేరదల్చుకున్న వారు పై చిరునామాకు రూ. 150 ఎం.ఒ. పంపించవచ్చు. లేదా దక్కన్‌ల్యాండ్ పేరిట డీడీ పంపవచ్చు. చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలు స్పష్టంగా తెలియజేయగలరు.

# లోపలి పేజీల్లో...





మన కొలువులు.. మన వాళ్ళకే ........ దక్కన్ న్యూస్ ........ 8

తెలంగాణ చరిత్ర పేగుబంధానికి అక్షరరూపం ........ యం.వేదకుమార్ ........ 14

అక్షరం పునాదిగా తెలంగాణ నిర్మించుకుందాం ........ దక్కన్ న్యూస్ ........ 16

మహంకాళి ఉత్సవాలకు ఆద్యుడు ఎవరు? ........ దక్కన్ న్యూస్ ........ 22

ఎవరేమన్నారు? ........ దక్కన్ న్యూస్ ........ 23

మరోసారి గ్రంథాలయ ఉద్యమం ........ దక్కన్ న్యూస్ ........ 24

హక్కుల పోరాట యోధుడు సెబాస్టియెన్ ........ దక్కన్ న్యూస్ ........ 28

దృశ్యమాలిక ........ ఎస్.కె. ........ 30

మా భూపాల్! ........ దక్కన్ న్యూస్ ........ 32

కాళోజీ బతికుంటే ........ హరగోపాల్ ........ 35

వాతావరణ పరామితుల్లో మార్పులు ........ దక్కన్ న్యూస్ ........ 37

బానప్ప మృతిపై న్యాయవిచారణ ........ దక్కన్ న్యూస్ ........ 39

పరిమితులున్నా.. ప్రజలకెంతో మేలు ........ దక్కన్ న్యూస్ ........ 40

తెలుగు వాచకాల విశిష్టత ........ బి.ఎస్.రాములు ........ 44

తుమ్మేటి రఘోత్తమ రెడ్డి కథలు ........ పంజాల జగన్నాథ్ ........ 47

పుక్కిటి పురాణంగా 'శివాజీ చరిత్ర' ........ మచ్చ ప్రభాకర్ ........ 49

కులాల్లేని గురుకులాలు అసాధ్యం ........ దక్కన్ న్యూస్ ........ 50

మన యాస.. ఇక మన బాస ........ వివిం. ........ 51

సంస్కృతీ పరిరక్షణ అవసరం ........ రావుల రాజేశం ........ 52

అసలు తెలుగు ఎవరిది? ........ చిల్ల మల్లేశం ........ 53

గుంట చిక్కులు లేనిది తెలంగాణ వాక్యం ........ డా. నలిమెల భాస్కర్ ........ 57

పుస్తకం ........ దక్కన్ న్యూస్ ........ 58


**'దక్కన్ ల్యాండ్'**లో అచ్చువుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ప్రత్యేక దినాలు

SEPTEMBER 2015

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | 4 |

**సెప్టెంబర్ 2015 కొన్ని ముఖ్యమైన రోజులు**

**1:** ఎమ్మా అండ్ నట్ డే-బిల్డింగ్ అండ్ కోడ్ స్టాఫ్ అప్రిసియేషన్ డే

**2:** వి-జె డే

**3:** స్కైస్రాపర్ డే

**4:** కాలేజ్ కలర్స్ డే-న్యూస్ పేపర్ క్యారియర్ డే-బ్రింగ్ యువర్ మ్యానర్స్ టు వర్క్ డే-లేజీ మామ్స్ డే-హగ్ యువర్ బాస్ డే

**5:** వరల్డ్ బియర్డ్ డే-ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ-ఇంటర్నేషనల్ వల్చర్ అవేర్‌నెస్ డే-చీస్ పిజ్జా డే-బి లేట్ ఫర్ సమ్‌థింగ్ డే

**6:** రీడ్ ఎ బుక్ డే-ఫైట్ ప్రొక్రాస్టినేషన్ డే-పెట్ రాక్ డే

**7:** సలామి డే-బై ఎ బుక్ డే

**8:** అనదర్ లుక్ అన్‌లిమిటెడ్ డే-ఇగువానా అవేర్‌నెస్ డే-లిటరసీ డే - పార్డన్ డే-వరల్డ్ ఫిజికల్ థెరపీ డే

**9.** టెడ్డీ బేర్ డే-వండర్‌ఫుల్ విర్డోస్ డే

**10:** స్వాప్ ఐడియాస్ డే

**11:** పాట్రియాట్ డే-నో న్యూస్ ఈజ్ గుడ్ న్యూస్ డే-మేక్ యువర్ బెడ్ డే-హాట్ క్రాస్ బన్ డే

**12:** వీడియో గేమ్స్ డే-చాకొలెట్ మిల్క్‌షేక్ డే

**13:** ఫార్చ్యూన్ కుకీ డే-పీనట్ డే-కిడ్స్ టేక్ ఓవర్ ది కిచెన్ డే-పాజిటివ్ థింకింగ్ డే-గ్రాండ్ పేరెంట్స్ డే-రువాల్డ్ డాహ్‌డే-ప్రోగ్రామర్స్ డే-హగ్ యువర్ హౌండ్ డే-డిఫే సూపర్‌స్టిషియన్ డే

**14:** ఈట్ ఎ హెూగి డే-బాస్ / ఎంప్లాయీ ఎక్స్‌ఛేంజ్ డే

**15:** ఇంటర్నేషనల్ డాట్ డే-గెట్ రెడీ డే-గ్రీన్ పీస్ డే-ఫెల్ట్ హ్యాట్ డే -మేక్ ఎ హ్యాట్ డే

**16:** ప్లే డో డే-కలెక్ట్ రాక్స్ డే-గుకమోల్‌డే-వర్కింగ్ పేరెంట్స్ డే-వరల్డ్ ఓజోన్ డే-స్టెప్ ఫ్యామిలీ డే

**17:** యాపిల్ డప్లింగ్ డే-యూఎస్ఎ కానిస్టిట్యూషన్ డే-ఇంటర్నేషనల్ కంట్రీ మ్యూజిక్ డే

**18:** రెస్పెక్ట్ డే-వాటర్ మానిటరింగ్ డే-హగ్ ఎ గ్రీటింగ్ కార్డ్ రైటర్ డే-చీజ్ బర్గర్ డే

**19:** కోస్టల్ క్లీనప్ డే-జిమ్నాస్టిక్స్ డే-ఇంటర్నేషనల్ ఈట్ యాన్ యాపిల్ డే-బటర్ స్కాచ్ పుడ్డింగ్ డే-టాక్ లైక్ ఎ పైరేట్ డే

**20:** పంచ్ డే-వైఫ్ అప్రిసియేషన్ డే

**21 :** మినియేచర్ గోల్ఫ్ డే-వరల్డ్ గ్రాట్యిటూడ్ డే

**22:** ఐస్‌క్రీమ్ కోన్ డే-హాబిట్ డే-బిజినెస్ ఉమెన్స్ డే-డియర్ డైరీ డే - వరల్డ్ కార్ ఫ్రీ డే-ఎలిఫెంట్ అప్రిసియేషన్ డే

**23:** రెస్ట్‌లెస్ లెగ్స్ అవేర్‌నెస్ డే-చెకర్స్ డే

**24:** చెర్రీస్ జూబిలీ డే-పంక్చుయేషన్ డే

**25:** వరల్డ్ డ్రీమ్ డే-కామిక్ బుక్స్ డే-హగ్ ఎ వెజిటేరియన్ డే-సైకో థెరపీ డే-వరల్డ్ ఫార్మాసిస్ట్స్ డే

**26:** లవ్ నోట్ డే-లంబర్‌జాక్ డే-ఇంటర్నేషనల్ రాబిట్ డే

**27:** టూరిజం డే-యాన్సిస్టర్ అప్రిసియేషన్ డే-క్రష్ ఎ క్యాన్ డే

**28:** ఫ్యామిలీ డే-గుడ్ నైబర్ డే-డ్రింక్ బీర్ డే

**29:** వరల్డ్ హార్ట్ డే-ఇంటర్నేషనల్ కాఫీ డే

**30:** ఇంటర్నేషనల్ ట్రాన్స్‌లేషన్ డే -మడ్ ప్యాక్ డే-ఆస్క్ ఎ స్టుపిడ్ క్వశ్చన్ డే

**(గమనిక: ఈ జాబితా సమగ్రం కాదు. కొన్ని 'స్పెషల్ డే'లను మాత్రమే ఇస్తున్నాం)**

చందదారులుగా చేరండి! **దక్కన్ ల్యాండ్** చందదారులను చేర్పించండి!

'తెలంగాణ రిసోర్స్ సెంటర్' ఆధ్వర్యంలో ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో ప్రజాఉద్యమాల వేదికగా ఆరంభమైన 'దక్కన్‌ల్యాండ్' తెలుగు సామాజిక రాజకీయ మాసపత్రిక అనతికాలంలోనే అన్ని వర్గాల ఆదరణ పొందింది. తెలంగాణ ఉద్యమకారులకు కరదీపికగా మారింది. ఈ పత్రిక మరిన్ని వర్గాలకు చేరడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

**మా చిరునామా:**

DECCAN LAND


**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
mail: deccanlandindia@ gmail.com, www.deccanland.com

**చందా వివరాలు:**

వార్షిక చందా : రూ. 150
2 సం॥లకు : రూ. 300

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

# సరికొత్త సవాళ్ళు




**సా**మాజిక న్యాయం...పలకడానికి, వినడానికి ఎంతో వినసొంపు అయినప్పటికీ ఆచరణలో దాన్ని అనుసరించడం మాత్రం పాలకవర్గాలకు మొదటి నుంచీ కత్తి మీద సాములాగానే ఉంటోంది. వివిధ రకాల ఒత్తిళ్ళ నేపథ్యంలో పాలకవర్గాలు సామాజిక న్యాయం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నా ఆ ప్రయత్నాల్లో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోంది. దీంతో సామాజిక న్యాయం అనేది ఉపన్యాసాలకు, కంటి తుడుపు చర్యలకు మాత్రమే పరిమితమవుతోంది.


విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గుజరాత్‌లో ఇటీవల మొదలైన ఆందోళన దేశ వ్యాప్తం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో మండల్ కమిషన్ నివేదిక అమలు సమయంలోనూ దేశంలో ఈ విధమైన చిచ్చు రగులుకుంది. అప్పట్లో ఏఎంసీఎఫ్ (యాంటీ మండల్ కమిషన్ ఫోరమ్), పీఎంసీఎఫ్ (ప్రొ మండల్ కమిషన్ ఫోరమ్) పేరిట వివిధ నగరాల్లో తీవ్రస్థాయిలో ఆందోళనలు జరిగిన సంగతి తెలిసిందే.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత ఆరు దశాబ్దాల్లో సగటున ఒక తరం మారుతున్న ప్రతీ సమయంలోనూ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొంత ఆందోళన జరగడం, ఆ తరువాత అది సద్దుమణగడం ఆనవాయితీగా వస్తోంది. ఇతరత్రాగా ప్రభుత్వ విధానాల్లో కీలక మార్పు చోటు చేసుకున్న కొన్నేళ్ళకు, ఆ మార్పు ఫలితాలు వెల్లడవుతున్న క్రమంలో ఈ విధమైన ఆందోళన తలెత్తుతుండడం కూడా గమనార్హం.

రిజర్వేషన్ల లోతుపాతుల్లోకి వెళ్ళి ఆ అంశం గురించి చర్చించాల్సిన అవసరం లేదు. కొన్ని వేల ఏళ్ళ పాటు కనీసం తమ ప్రాణాలపై హక్కు కూడా లేకుండా జీవించిన అణగారిన వర్గాలు ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నాయి. ఈ సమయంలో రిజర్వేషన్ల విధానంలో తీవ్రమైన మార్పులు చేయడమంటే ఆ అరకొర ఊపిరిని ఆపేయడమే.

అదే సమయంలో, గతంతో పోలిస్తే ప్రస్తుతం శరవేగంతో తీవ్రమైన మార్పులు ఇంటర్నెట్, కమ్యూనికేషన్, ఇతరత్రా రంగాల్లో చోటు చేసుకుంటున్నాయి. కొత్తగా ఫేస్‌బుక్ జనరేషన్ పుట్టుకొచ్చింది. సమాజంలో పేరుకుపోతున్న అసహనం కొన్ని సందర్భాల్లో ఊహకు అందని రీతిలో కొత్తపుంతలు తొక్కుతోంది. 'నిర్భయ' లాంటి సంఘటనల్లో జరిగిందిదే. అలా పొంగిపొర్లే ఆవేశం కాస్తంత ఫలితం కనబడగానే చల్లబడుతోంది. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళన కూడా ఇదే విధంగా ఎగిసిపడి సద్దుమణిగే అవకాశం ఉంది. ఈ చిచ్చును సుదీర్ఘకాలం రాజేయకుండా ఒక అంతిమపరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడుతోంది.

గుజరాత్‌లో పటేల్ కులస్తులు చేపట్టిన ఆందోళన నేడు సమాజానికి సరికొత్త సవాళ్ళను విసురుతోంది. నిజానికి ఈ సవాళ్ళు గతంలోనూ వచ్చినప్పటికీ అప్పట్లో వాటి వాడి, వేడి తక్కువగానే ఉండినవి. ఇప్పుడు ఈ సవాళ్ళు కూడా పదునెక్కుతున్నాయి. వాటికి అంతే బలంగా తిరుగు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత సమాజంపై మరీ ముఖ్యంగా ప్రభుత్వంపై ఉంది. అదే సమయంలో సమాజంలో వివిధ వర్గాల్లో చోటు చేసుకున్న అసంతృప్తులను దూరం చేసి అగ్రవర్ణాలు తమకు అంటరాని వర్గాలు కావని సమాధానపర్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది.



(యం.వేదకుమార్)
ఎడిటర్

# మన కొలువులు... మన వాళ్ళకే!




**టీఆర్సీ చర్చ కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఓఎస్డీ తడకమళ్ళ వివేక్. చిత్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిలబస్ కమిటీ సభ్యురాలు ప్రొఫెసర్ రమా మేల్కోటే, తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. చంద్రశేఖర్ గౌడ్**

నీళ్ళు...నిధులు...ఉద్యోగాలు....తెలంగాణ ప్రత్యేక స్వరాష్ట్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళింది ప్రధానంగా ఈ మూడు అంశాలే. తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకే దక్కుతాయి అని విద్యార్థులు భావించారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఉద్యోగాల విషయంలో పురోగతి లేకపోవడం విద్యార్థుల్లో ఆందోళన పెంచింది. సిలబస్‌లో మార్పులు, నోటిఫికేన్ వెలువడే సమయం...ఇలా ఎన్నో అంశాల్లో వదంతులు విద్యార్థుల్లో కలవరాన్ని పెంచాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులను ఆందోళనలను దూరం చేసేలా, వారికి మనోధైర్యం అందించేలా - గతం, వర్తమానం, భవిష్యత్తు-త్రికాలాలను సమ్మిళితం చేస్తూ విశ్లేషణాత్మక రీతిలో టీఆర్సీ ఆధ్వర్యంలో ఈ చర్చా కార్యక్రమం కొనసాగింది.

వారం వారం నిర్వహించే చర్చ' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2015 మార్చి 14న శనివారం నాడు 'తెలం గాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్-పరీక్షలు మరియు సంస్కరణలు' అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఓ ఎస్డి తడకమళ్ళ వివేక్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిలబస్ కమిటీ సభ్యురాలు ప్రొఫెసర్ రమా మేల్కోటే, తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.చంద్రశేఖర్ గౌడ్, సయ్యద్ సలీముద్దీన్ (స్టాటిస్టికల్ ఆఫీసర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) తదితరులు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యారంగ నిపుణుడు కె.సుధాకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

తెలంగాణ అభివృద్ధి చెందాలంటే జనం గోస తెలిసిన భూమిపుత్రులకే ఉద్యోగాలు దక్కాలని వక్తలు అభిప్రాయపడ్డారు. నిరుద్యోగులకు అండగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండగలదన్న ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రస్తుతానికి భారీ మార్పులేవీ ఉండబోవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన చరిత్ర తెలుసుకోవడం తప్పనిసరి కాగలదని భావించారు. నిరుద్యోగుల వెతలు ప్రభుత్వానికి తెలుసునంటూ వారి ఆవేదనలో పాలుపంచుకున్నారు. అదే సమయంలో సంస్కరణలకూ ఇదే సమయం అని స్పష్టం చేశారు. నోటిఫికేషన్లు వెలువడడంతో కాస్తంత జాప్యం జరిగినా... అందరికీ మేలు చేసేవిగా అవి ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్సీ చైర్మన్ యం.వేదకుమార్, మహ్మద్ అహ్మద్ (పిజెటిఎస్ అగ్రికల్చర్ యూనివర్సిటీ), సుధాకర్ (ఆర్టీసీ), మోహన్ రావు (హౌసింగ్ బోర్డ్), నరేందర్ (సామాజిక కార్యకర్త), సుభాష్ (బీఎస్ఎన్ఎల్), మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి, షేక్ ఉస్మాన్ పాషా, పి.వి.రాజేశ్వరరావు, కృష్ణారెడ్డి, జయరాముడు, ఫహీం (టీఎంఎస్ఐఎఫ్ చైర్మన్), గోపాల్ రావు (1969 ఉద్యమకారులు) విద్యార్థులు, మేధావులు పాల్గొన్నారు. 'చర్చ'లో పాల్గొన్న వక్తలు అభిప్రాయాలను పరిశీలిస్తే...

**అపోహలు వద్దు - లోపాలను సవరించుకుందాం**

**(తడకమళ్ళ వివేక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఒఎస్డి)**

ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, అది నిర్వహించబోయే పరీక్షలు, సిలబస్, నోటిఫికేషన్లు వెలువడే సమయం తదితర అంశాల్లో అనేక అపోహలు నెలకొన్నాయి. వాటిని దూరం చేయాల్సిన బాధ్యత

అగ్ని దేవుడు చలికాలంలో చంటివాడు, ఎండకాలంలో ఎదిగినవాడు

మనపై ఉంది. తెలంగాణ ఉద్యమం పునాదుల్లో 'ఉద్యోగాలు' ఒకటి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తోంది. ఈ నేపథ్యంలో యువకులు, అర్హులైన వారు అర్థవంతమైన ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం వైపు చూడడం సహజం. అందులో భాగంగానే వారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దిశగా చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత ఈ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై ఉంది. ఇది రాజ్యాంగబద్దంగా ఏర్పడిన సంస్థ. నియామకాలు, నిబంధనలు తదితర అంశాలను ఇది పరిశీలిస్తుంది. దీని చైర్మన్, సభ్యుల ఏర్పాటు తదితర అంశాలు రాజ్యాంగంలోనే ఉన్నాయి. దీని ఏర్పాటులో సీఎం ఎంతో చొరవ తీసుకున్నారు. కథ ఇక్కడితో ముగిసిపోలేదు. ఇప్పుడు అది తన ఫలితాలను అందించాల్సి ఉంది. ఇప్పుడు అది బాధ్యతలను నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు ఎన్నో సవాళ్ళు ఉన్నాయి. సిలబస్, వయో పరిమితి, పరీక్షల షెడ్యూల్, అర్హతలు, నియమ నిబంధనలు... ఇలా ఎన్నో. అభ్యర్థుల శక్తి సామర్థ్యాలను, విజ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని ఎలా, ఏయే పరామితులపై పరీక్షించాలన్నది కమిషన్ ముందు ఉన్న ప్రధాన సమస్య. సిలబస్ చాలా ముఖ్యమైన అంశం. ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్దంగా ఏర్పడిన ఒక కొత్త రాష్ట్రం తెలంగాణ. అది తన ఆకాంక్షలను నెరవేర్చే యువత కోసం చూడడం సహజం. సిలబస్ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పరిచారు. కమిటీ తన సిఫారసులు చేసింది. అవి పరిశీలనలో ఉన్నాయి. వివిధ సర్వీసులను ఎలా వర్గీకరిస్తారనేది మరో ప్రధాన సమస్య. రకరకాల పేర్లతో రకరకాల వర్గీకరణలతో ఈ ఉద్యోగాలు ఉన్నాయి. వర్గీకరణలో కొన్ని లోపాలు ఉన్నాయన్న భావన కూడా ఉంది. మొదటి నుంచి కూడా ఈ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ విధానాలు చూసినట్లయితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి కూడా ఎన్నో లోపాలతో కొనసాగుతోంది. గత పాలకులకు తమిళనాడు రాష్ట్రాన్ని కాపీ కొట్టడం బాగా అలవాటైపోయింది. ఇందుకు ప్రధాన కారణం ...నాటి ఆంధ్ర రాష్ట్రం తమిళనాడు నుంచి విడిపోయి పుట్టు కొచ్చింది. ఏ సమస్య వచ్చినా తమిళనాడు దిశగా చూడడం వారికి అలవాటైపోయింది. అక్కడ ఉన్న విధానాలెన్నింటినో మక్కీకి మక్కీ దిం పేశారు. అడ్మినిస్ట్రేషన్‌లో కూడా ఇదే విధానం అమలైంది. ఏ సమస్య వచ్చినా... మద్రాస్ స్టేట్‌లో ఏం చేస్తున్నారు..ఆ సమస్యను ఎలా పరిష్కరించారు అనే చూసేవారు. గత పాలకులంతా మద్రాస్ వాసనల తోనే వచ్చారు. అలా కాపీ చేస్తున్న క్రమంలో సర్వీస్‌ల గ్రూపింగ్ సహేతుకంగా చేయలేకపోయారు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల విభజనలో ఎన్నో పొరపాట్లు దొర్లాయి. సాధారణంగా సబార్డినేట్ సర్వీస్‌లను గ్రూప్2లో ఉంచుతారు. గ్రూప్ 1 పోస్టులు సాధారణంగా రాష్ట్రస్థాయి ఉద్యోగాలు. ఇందులోనూ కొన్ని మల్టీ జోనల్ పోస్టులు కూడా ఉన్నాయి. ఈ రకంగా అన్నింటినీ కలిపి గ్రూప్ 1 అని అన్నారు. నిజానికి మల్టీ జోనల్, జిల్లా స్థాయి లాంటివాటిని అన్నింటినీ గ్రూప్2లో ఉంచితే బాగుండేది. ఉదాహరణకు ఎంపీడీవో నిజానికి గ్రూప్2 లో ఉండాల్సింది. దాన్ని కూడా

**ఏ సమస్య వచ్చినా తమిళనాడు దిశగా చూడడం వారికి అలవాటైపోయింది. అక్కడ ఉన్న విధానాలెన్నింటినో మక్కీకి మక్కీ దింపేశారు. అడ్మినిస్ట్రేషన్‌లో కూడా ఇదే విధానం అమలైంది. ఏ సమస్య వచ్చినా... మద్రాస్ స్టేట్‌లో ఏం చేస్తున్నారు..ఆ సమస్యను ఎలా పరిష్కరించారు అనే చూసేవారు. గత పాలకులంతా మద్రాస్ వాసనలతోనే వచ్చారు. అలా కాపీ చేస్తున్న క్రమంలో సర్వీస్‌ల గ్రూపింగ్ సహేతుకంగా చేయలేకపోయారు.**

గ్రూప్ 1లో చేర్చారు. ప్రస్తుత విషయానికి వస్తే... ఇప్పుడు యువకులు సర్వీస్ కమిషన్ నుంచి ఏమి ఆశిస్తున్నారు?, గత తప్పిదాలను సవరించుకోవడం ఎలా? సంస్కరణలు ఎలా చేయాలి? అనే విషయాలు ఇప్పుడు ఆలోచించాలి. గతంలో మన పాలకులు తీసుకున్న నమూనాలు సిలబస్, పరీక్షలు... అన్నీ కూడా కొంత లోపభూయిష్టంగా ఉన్నాయి. ఇప్పుడు మన రాష్ట్రం ఏర్పడింది కాబట్టి మన రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా ఈ కమిషన్ నియమ నిబంధనలను మార్చుకోవాలి. చారిత్రక, భౌగోళిక నేపథ్యంలో భవిష్యత్ అడ్మినిస్ట్రేటర్లుగా మన యువకుల నుంచి మనం ఏమి కోరుకోవాలి, ఏ నైపుణ్యాలతో వారు ఈ పరీక్షలు రాయాలి, ఏ విధంగా వారు సేవలు అందించాలి... అనే విషయాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వచించుకోవాలి. ఈ నేలపై జరిగిన పోరాటాలు, ఇది ఎదుర్కొన్న వివక్ష, ఇక్కడి సమస్యలు, ఇక్కడ ఉన్న అవకాశాలు లాంటివాటిని కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాలి. వీటిపై అవగాహన కలిగిన యువత మనకు కావాలి. అలాంటి యువతను పారదర్శక విధానంతో ఎంపిక చేసుకోగలిగితే చక్కటి అడ్మినిస్ట్రేటర్లుగా వారిని తీర్చిదిద్దుకోవచ్చు. అప్పుడే వారు రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలను చక్కగా అర్థం చేసు కొని సరైన విధంగా సేవలు అందించగలుగుతారు. అందుకు గాను కమిషన్ చక్కటి సిలబస్ రూపొందించడం, పరీక్షల నిర్వహణ విధానం రూపొందించుకోవడం అవసరం. ఇపుడు అభ్యర్థులకు ఎలాంటి సిలబస్‌ను సిఫారసు చేస్తే మంచి వారిని ఎంచుకోవచ్చో ఆలోచించాలి. అదే విధంగా సర్వీస్‌ల గ్రూపింగ్ కూడా ముఖ్యం. గతంలో గ్రూప్ 2లో గ్రూప్ 2ఎ, గ్రూప్ 2బి అని రెండు రకాలున్నాయి. గ్రూప్ 2ఎలో డిప్యూటీ తహసిల్దార్, సబ్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ వంటి ఎగ్జిక్యూటివ్ పోస్టులను చేర్చారు. గ్రూప్ 2బిలో మినిస్టీరియల్ సిబ్బంది అంటే ప్రధానంగా కార్యాలయాలకు పరిమితమై ఫైల్ మేనేజ్‌మెంట్ చేసే పని చేసే సిబ్బందిని చేర్చారు. ఒక దశలో చర్చ ఏమి వచ్చిందంటే, గ్రూప్2కు కూడా ఆబ్జెక్టివ్ విధానంలో సెలెక్ట్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. అది సహేతుకతకు నిలబడలేక పోయింది. గ్రూప్ 2లో ... 25 ఏళ్ళ వయస్సులో ఉద్యోగం పొందితే వారు జాయింట్ డైరెక్టర్ లేదా అడిషనల్ డైరెక్టర్ స్థాయికి కూడా ఎదగగలగుతారు. అలాంటి వారిని ఆబ్జెక్టివ్ టైప్ విధా

అంభంలో కుంభం, ఆదివారంలో సోమవారం

నేడు దేశంలో సెంట్రలైజేషన్ అధికంగా ఉంది. ఆర్థిక వనరుల నియంత్రణ, గవర్నర్ల నియామకం, ఆల్ ఇండియా సర్వీస్ ఆఫీసర్స్ అపాయింట్‌మెంట్... ఇలా ఎన్నో అంశాల్లో ఇది కనిపిస్తోంది. దాని వల్ల ప్రాంతీయ ఆకాంక్షలు తీరడం లేదు. ప్రాంతీయ అసమానతలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా ఉద్యమాలు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమం కూడా అలాంటిదే. ఈ నేపథ్యంలో బిగ్ బ్రదర్ లాంటి ధోరణి సరికాదు. సమాఖ్య స్ఫూర్తి అన్ని చోట్లా కానరావాలి.

నంలో ఎలా ఎంపిక చేయగలుగుతాం? వారి నైపుణ్యాలను ఎలా పరీక్షించిన వారమవుతాం .. లాంగ్వేజ్ నైపుణ్యాలు, సమస్యను పరిష్కరించే శక్తి, ఇన్‌పుట్స్ ఎలా ఇవ్వగలుగుతారు... ఇప్పుడు ఈ అంశాన్ని కూడా పరీక్షించాలి. ఎంపిక కాబోయే వ్యక్తి భవిష్యత్ కెరీర్ గ్రాఫ్‌ను చూసి పరీక్షల అంచెలు నిర్ణయించాలి. అలా చేస్తేనే ఉత్తమ అధికారులను ఇవ్వగలుగుతాము. గ్రూప్ 2ఎ కేవలం ఆబ్జెక్టివ్ అంటే సహేతుకం కాదని నా వ్యక్తిగత అభి ప్రాయం. గ్రూప్1 చూసినట్లయితే.. స్టేట్ లెవల్ పోస్టులనే ఉంచాలి. జోనల్ సిస్టమ్ ఇంకా ఉంది. కానీ, భవిష్యత్ తెలంగాణలో జోనల్ విధానం అవసరమా? ప్రభుత్వస్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. ఇతర రాష్ట్రాలను మరీ ముఖ్యంగా కొత్త రాష్ట్రాలను చూస్తే జోనల్ సిస్టమ్ లేదు. ఇది ఒకప్పటి ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం. అయితే కేడర్ లోకలైజేషన్ మాత్రం ఆలోచించవచ్చు. ఒకస్థాయి ఉద్యోగిని ఒక పరిధికి పరిమితం చేయడం లోకలైజేషన్. ఉదాహరణకు ఆఫీస్ సబార్డినేట్‌ను ఒక జిల్లాకో లేదా రెండు జిల్లాలకో పరిమితం చేయవచ్చు. ఆదిలాబాద్‌కు చెందిన వ్యక్తిని గద్వాలకు బదిలీ చేయడం సమంజసం కాదు. పొరుగు రాష్ట్రాల్లో ఈ విధమైన లోకలైజేషన్ లేదు. ఒక ప్రాంతానికి చెందిన చిన్న స్థాయి వ్యక్తిని రాష్ట్రంలో ఎక్కడికైనా బదిలీ చేయవచ్చు. మన దగ్గర మాత్రం లోకలైజేషన్ చేసుకోవచ్చు. అది ఆ ఉద్యోగులకు ఎంతో వెసలు బాటుగా ఉంటుంది. ఉద్యోగి స్థాయి పెరిగే కొద్దీ బదిలీ చేసే పరిధిని విస్తరించుకోవచ్చు. ఈ అంశాన్ని మరింతగా పరిశీలించాల్సి ఉంది. రాష్ట్ర స్థాయి ఉద్యోగాలకు వచ్చినట్లయితే, నిర్దిష్ట సర్వీసులకు ఎంపికైన వారికే అది మంచి అవకాశాలను అందించేదిగా, మేలు చేసేదిగా ఉంది. మిగిలిన వారికి అన్యాయం జరుగుతున్న దాఖలాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం మనం మద్రాసు నమూనాను అనుసరించడం. ఉదాహరణకు డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వీటిల్లో చేరిన వారు ఓ పదేళ్లలోపు కన్‌ఫర్డ్ ఐఏఎస్‌లుగా మారే అవకాశం ఉంది. ఇది ఎంపిక ప్రక్రియలో చాలా అనర్థాలకు దారి తీసింది. తెలంగాణ వారు పలువురు ఈ పోస్టులకు ఎంపిక కాలేకపోయారు. అప్పట్లో కమిషన్‌లో కీలకస్థానాల్లో ఉన్నవారు మన ప్రాంతేతరులే కావడంతో తెలంగాణ ప్రతిభావంతులను పక్కన బెట్టి, ప్రాంతేతరులను ఎంపిక చేసుకున్నారు. రాత పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినప్పటికీ, మౌఖికపరీక్షల్లో గరిష్ఠ మార్కులను ఇవ్వడం ద్వారా వారిని ఎంపిక చేసుకున్నారు. ఇక్కడి వారికి తక్కువ ప్రాధాన్యం ఉన్న ఉద్యోగాలే దక్కాయి. ఇటీవలి ఉదంతం అందరికీ తెలిసిందే. ఇలాంటి వాటితో తెలంగాణ వారు విలువైన అవకాశాలు కోల్పోయారు. మేము కూడా ఈ విధమైన వివక్షలకు గురయ్యాం. ఒక మంచి చేయడానికి అప్పటికే ఒక నమూనా అమల్లో ఉండాలా? అలాంటి నమూనాను మనమే కల్పించుకోలేమా? ఇవాళ ఈ అంశాలన్నీ ఎందుకు చర్చిస్తున్నామంటే... మనకంటూ ఓ రాష్ట్రం ఏర్పడింది. మన తలరాతను మనమే రాసుకునే అవకాశం ఇప్పుడు లభించింది. లోటుపాట్లను సవరించుకుంటేనే చక్కటి అధికారులను మనం పొందగలుగుతాం. ఈ నేపథ్యంలో పాత వ్యవస్థలో మార్పులు తెచ్చుకోవాలి. పారదర్శకమైన, సహేతుక విధానాలు రూపొందించుకోవాలి. మనకు ఎలాంటి అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ కావాలో ఆలోచించుకోవాలి. తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఏర్పరచుకోవాలి. మిగితా రాష్ట్రాల్లో కూడా ఉన్నాయి. కర్నాటక, రాజస్థాన్.. ఇలా ఎన్నో రాష్ట్రాల్లో ఇవి ఉన్నాయి. ప్రభుత్వం ఒక కమిటీని కూడా ఏర్పరిచింది. కమిటీ ఈ విషయాన్ని పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోగలదని ఆశిస్తున్నాం. నేడు దేశంలో సెంట్రలైజేషన్ అధికంగా ఉంది. ఆర్థిక వనరుల నియంత్రణ, గవర్నర్ల నియామకం, ఆల్ ఇండియా సర్వీస్ ఆఫీసర్స్ అపాయింట్‌మెంట్... ఇలా ఎన్నో అంశాల్లో ఇది కనిపిస్తోంది. దాని వల్ల ప్రాంతీయ ఆకాంక్షలు తీరడం లేదు. ప్రాంతీయ అసమానతలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా ఉద్యమాలు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమం కూడా అలాంటిదే. ఈ నేపథ్యంలో బిగ్ బ్రదర్ లాంటి ధోరణి సరికాదు. సమాఖ్య స్ఫూర్తి అన్ని చోట్లా కానరావాలి. ఎక్కడి నుంచో వచ్చిన వారి కంటే ఈ నేల బిడ్డలు మరింత సమర్థంగా ఇక్కడి వారికి సేవలందించగలుగుతారు. అందుకు టిఎఎస్ దోహదపడగలదు. ఐఏఎస్‌లకు సమాంతరంగా ఈ వ్యవస్థ ఉంటుంది. ఉజ్వల భవిత గల తెలంగాణ నిర్మాణానికి ఇది తోడ్పడుతుంది.

**మన చరిత్ర తెలిసిన వారికే ఉద్యోగాలు రావాలి**
**(ప్రొఫెసర్ రమా మేల్కోటే)**

సిలబస్ కమిటీ సభ్యురాలిగా నేను ప్రధానంగా సిలబస్‌కు సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తాను. సర్వీస్‌లను రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉంది. కమలనాథన్ కమిటీ నివేదిక ఇంకా రాలేదు. అనేక విషయాల్లో స్పష్టత లేదు. అదే సమయంలో ఎంతో మంది కమిషన్‌పై ఆశలు పెట్టుకున్నారు. సిలబస్‌కు సంబంధించి మేము కొన్ని సూచనలు చేశాం. ఆయా ఉద్యోగాల స్థాయిని బట్టి ఆయా పరీక్షలు ఉంటాయి. ఇదే సమయంలో యూనివర్సిటీ సిలబస్‌లను కూడా పరిశీలించాలి. ఉద్యోగాలకు వచ్చే వారంతా ప్రధానంగా గ్రాడ్యుయేట్లు. అందుకే యూనివర్సిటీ సిలబస్‌లను చూడాలి. ఎన్నో కమిషన్లు వచ్చాయి. విదేశీ

"అ ఆ"లు రావు అగ్రతాంబూలం కావాల

> **ఆబ్జెక్టివ్ టైప్ అనేది వంద ప్రశ్నలు ఉంటే ఏ విధంగా టిక్ చేసినా కొన్ని కరెక్ట్ అవుతాయి. ఈ పరీక్షలో పాస్ అయిన వారికి సబ్జెక్ట్ నాలెడ్జ్ ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకం. సామాజిక శాస్త్రాల్లో క్రిటికల్ అండర్‌స్టాండింగ్ అవసరం. దీన్ని అబ్జెక్టివ్ విధానంలో చేయలేం. ఇప్పటి ఉద్యోగ పరీక్షల్లో చాలా వరకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉన్నాయి. ఇప్పుడు మాత్రం సిలబస్‌లో మేజర్ మార్పులు ఏవీ ఉండవు. సిస్టమ్స్‌లో మాత్రం మార్పులు రావచ్చు.**

యూనివర్సిటీలపై కూడా ఎన్నో ప్రతిపాదనలున్నాయి. యశ్‌పాల్ కమిటీ దీన్ని వ్యతిరేకించింది. మన యూనివర్సిటీలను మనం మెరుగుపర్చుకోవాలి. డిగ్రీ స్థాయి వరకు పిల్లలు రెగ్యులర్‌గా వస్తారు.. ఆ తరువాత పీజీ స్థాయిలో మాత్రం రారు. వస్తే మొదటి సెమిష్టర్ వరకే వస్తారు. ఆ తరువాత ఇక ఉద్యోగ పరీక్షలకు సన్నద్ధం కావడం మొదలెడుతారు. దాన్ని బట్టి చూస్తే డిగ్రీ స్థాయి పరిజ్ఞానం ఈ పరీక్షలకు సరిపోతుంది అని అర్థమవుతోంది. కానీ విద్యారంగంలో ప్రమాణాలు క్రమంగా పతనమవుతున్నాయి. ఉద్యోగ పరీక్షలు ఎలా ఉండాలనే వాటిపై చర్చ మొదలైంది. ఆబ్జెక్టివ్ టైప్ అనేది వంద ప్రశ్నలు ఉంటే ఏ విధంగా టిక్ చేసినా కొన్ని కరెక్ట్ అవుతాయి. ఈ పరీక్షలో పాస్ అయిన వారికి సబ్జెక్ట్ నాలెడ్జ్ ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకం. సామాజిక శాస్త్రాల్లో క్రిటికల్ అండర్‌స్టాండింగ్ అవసరం. దీన్ని అబ్జెక్టివ్ విధానంలో చేయలేం. ఇప్పటి ఉద్యోగ పరీక్షల్లో చాలా వరకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉన్నాయి. ఇప్పుడు మాత్రం సిలబస్‌లో మేజర్ మార్పులు ఏవీ ఉండవు. సిస్టమ్స్‌లో మాత్రం మార్పులు రావచ్చు. సిలబస్‌కు వస్తే, కొన్ని సబ్జెక్టులు తప్పనిసరిగా మార్చాలి. ఎక్కడైతే ఆంధ్ర అని ఉందో అక్కడ తెలంగాణ హిస్టరీ, కల్చర్ లాంటివి రావాలి. సిలబస్‌లో ఇంకా మార్పులు రావాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మాత్రం భారీగా ఎలాంటి మార్పులు ఉండవద్దనే అనుకున్నాం. తెలంగాణ హిస్టరీ లాంటి వాటిని చేర్చాలని మాత్రం భావిస్తున్నాం. హిస్టరీ, ఇండియన్ కానిస్టిట్యూటషన్ లాంటివాటిపై అభ్యర్థులకు అవగాహన ఉండాలని భావిస్తున్నాం. ఇంటర్వ్యూలు అనే అంశం కూడా చర్చించాం. సిలబస్‌లో తెలంగాణ హిస్టరీ, కల్చర్ తప్పనిసరిగా ఉండాలని భావించాం. కొన్ని పేపర్లలో మ్యాథ్స్, టెక్నాలజీ కంటెంట్ అధికంగా ఉందనే విషయాన్ని కూడా చర్చించాం. టెక్నికల్ నాలెడ్జ్ ఉండడం తప్పనిసరి. ఇవన్నీ చర్చించాం. నా దృష్టిలో... హిస్టరీ మార్చాలి, తెలంగాణ కల్చర్ ఉండాలి... తెలంగాణ భాష ఉండాలి...వీటిని పేపర్లలో ఏలా చేర్చవచ్చో ఆలోచించాం. అభ్యర్థులకు తెలంగాణ చరిత్ర తెలిసి ఉండాలి. చరిత్ర నేడు కాంప్లెక్స్ సబ్జెక్ట్‌గా ఉంది. చరిత్ర ఒక్కటే కాదు... ఆ చరిత్ర రచన దృక్పథాలపై అవగాహన ఉండాలి అని భావిస్తున్నాం. సిలబస్ అనేది ఎట్లా ఉండాలి... ఒక రిటెన్ ఎగ్జామ్.. ఒక ఇంటర్వ్యూ అయినంత మాత్రాన ఒక అభ్యర్థిని పూర్తిస్థాయిలో అంచనా వేయలేం. ఆ అభ్యర్థి ఉద్యోగం పొందితే ప్రజలకు సేవలు అందించాలి. అలాంటప్పుడు ఆ వ్యక్తికి మన సమాజం గురించి ఎంత తెలుసు, మన సమస్యల పట్ల సెన్సిటివిటీ (స్పందించే తత్వం) ఉందా అని ఎలా గ్రహించగలుగుతాం? ఈ విషయం కూడా చర్చకు వచ్చింది. స్థానిక సమస్యలను వారు ఎలా అర్థం చేసుకుంటారు, పరిష్కరిస్తారు ... దాన్ని టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా గ్రహించగలుగుతామా? మన విద్యారంగం ఇప్పుడు సంక్షోభంలో ఉంది. కేజీ టు పీజీ విధానంపై కూడా మరింత స్పష్టత రావాల్సి ఉంది. ఎన్నో సమస్యలు ఉన్నాయి. సెన్సిటివిటీ అనేది అడ్మినిస్ట్రేటర్లలో రావాలంటే... కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు ఇంగ్లీష్ మీడియంలో చదివి, ఉన్నతస్థాయి కుటుంబాల నుంచి వచ్చిన వారిలో కులవ్యవస్థపై సరిగా అవగాహనలేదు. దేశంలో కులవ్యవస్థ లేదనే వారు అనుకుంటున్నారు. అలాంటి వారు గ్రామీణ వ్యవస్థలో వారు ఎలా ఇమడగలుగుతారు? వారు సెన్సిటివిటీతో ఉండగలుగుతారా? రేషనలైజేషన్ చేయడం మాత్రమే కాదు..సెన్సిటైజేషన్ చేయడం ఎలా అనేది కూడా ముఖ్యమే. దీనికి మూలాలు విద్యావ్యవస్థలో ఉంటాయి. సిలబస్‌లో, అభ్యర్థుల ఎంపిక విషయంలో తీవ్ర మార్పులు రానప్పటికీ, మన సమాజం గురించి అవగాహన లాంటి అంశాలు మాత్రం చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రజల సమస్యలపై అండర్‌స్టాండింగ్, సెన్సిటివిటీ... ముఖ్యం. అంగన్‌వాడీలో పని చేసే వారికి జీతాలు పెంచారు. సరే... వారిని కూడా ప్రభుత్వ విద్యావ్యవస్థలో భాగం చేయవచ్చు కదా ... పాఠశాల విద్యను హేతుబద్ధీకరణ చేయాలనుకుంటే... టీచర్లకు మాత్రమే కాదు...ప్రీ స్కూల్స్‌లా పని చేస్తున్నవంటి అంగన్‌వాడీ మహిళలకూ జీతభత్యాలు పెంచాలి. వారి సేవలను ఎందుకు గుర్తించడం లేదు? వారిని కూడా ప్రభుత్వవ్యవస్థలో భాగం చేసి సామాజిక భ ద్రత కల్పించాలి. పైపై మెరుగులు, మార్పు చేర్పులు సరిపోవు. దిగువ స్థాయి నుంచి అవి రావాలి. 1960 తరువాత యూనివర్సిటీల్లో ఒక విధమైన సంక్షోభం నెలకొంది. అందుకు కారణం యూనివర్సిటీ ల్లోకి గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన యువతరం వచ్చింది. వారికి అమెరికా రాజ్యాంగం లాంటివి బోధించారు తప్పితే వారి చరిత్ర, సంస్కృతి లాంటి అంశాలను మాత్రం బోధించలేదు. ఇలాంటివే మరెన్నో అంశాలున్నాయి. మూలాల్లోకి వెళ్ళి వాటిని అవగతం చేసుకోవాలి. పరిష్కారమార్గాలు అన్వేషించాలి.

### తెలంగాణ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ రావాలి

**ఎం. చంద్రశేఖర్ గౌడ్, ప్రెసిడెంట్, గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్**

ప్రతీ రాష్ట్రానికి ఒక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండాలని రాజ్యాంగం చెబుతోంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యతలు, విధులు అన్నీ రాజ్యాంగంలో ఉన్నాయి. ఈ రోజు ప్రభుత్వంలో అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన ఉద్యోగాల్లో అనుభవంతో పాటు ప్రతిభ కలిగిన యువ

అక్క ఆరాటమె కాని, బావ బతకడు

త కూడా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి శాఖలో 33 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు నిర్దేశించే విధంగా నిబంధనలు పెట్టుకున్నాం. కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థ అయినప్పటికీ కూడా దాని పనితీరు ప్రభుత్వ వ్యవహార శైలిపై ఆధారపడి ఉంటుంది. ఆ 33 శాతంలో ఉన్న ఖాళీల ఇండెంట్‌ను ప్రభుత్వం కమిషన్‌కు సమర్పించాలి. కమిషన్ ఆ ఇండెంట్‌ను ఆధారం చేసుకొని, నోటిఫికేషన్ ఇవ్వాలి. ఇందుకు నిర్దిష్టంగా ఒక క్యాలెండర్ రూపొందించుకొని దాని ప్రకారం నిర్వహించాలి. ఈ పరీక్షలు అంటే నోటిఫికేషన్లు పంచవర్ష ప్రణాళికలాగా మారాయి. ఐదేళ్ళకోసారి గ్రూప్1 నోటిఫికేషన్ వస్తోంది. గ్రూప్ 1 లక్ష్యంగా చేసుకుంటే నోటిఫికేషన్ ఎప్పుడో పడుతుంది. ఆ పాటికి ఆ బ్యాచ్ విద్యార్థుల్లో టెంపో పోతుంది. ఆ తరువాత నోటిఫికేషన్ వస్తుంది. మా బ్యాచ్‌నే ఉదాహరణగా తీసుకుంటే, 2003లో నోటిఫికేషన్ వస్తే, 2004లో ప్రిలిమ్స్, 2005లో మెయిన్స్, 2006లో ఇంటర్వ్యూలు, అపాయింట్‌మెంట్స్. అంటే దాదాపు ఐదేళ్ళు. ఒక నిరుద్యోగి ఇలా ఐదేళ్ళ కాలాన్ని గడపడం కష్టం. ఏడాదిలో ఆ ప్రక్రియ పూర్తవుతుందనుకుంటే మరెన్నో ఏళ్ళు పడుతుంది. ఒక నిరుద్యోగి ఎగ్జామ్ రాసి సెలెక్షన్ వస్తుందన్న నమ్మకంతో ఐదేళ్ళ కాలాన్ని గడపడం నిరర్ధక అంశం. పరీక్షలు నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్‌లో, నిర్దిష్ట క్యాలెండర్‌లో జరగాల్సిన అవసరం ఉంది. ఇక్కడ గమనించాల్సిన అంశం మరొకటి ఉంది. ఏటా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లకు సంబంధించి ఎన్నో వేకెన్సీలు ఉంటాయి. ఏటా నోటిఫికేషన్ రాకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల అలాంటి వేకెన్సీ పోస్టులను టెంపరరీ ప్రమోషన్స్‌తో భర్తీ చేస్తుంటారు. పాలన కుంటుపడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఆ వెసలుబాటు కల్పించారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వారు వచ్చిన తరువాత ఆ పదవుల్లో ఉన్న వారు రివర్ట్ కావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అదెక్కడా జరగడం లేదు. మేము ఈ పరీక్షలు రాసిన కాలంలో అంటే 1999లో గ్రూప్ 2 పోస్టులకు సంబంధించి సుమారుగా 140 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. మేము ట్రైబ్యునల్‌కు, హైకోర్టుకు వెళ్ళాం. హైకోర్టు అద్భుతమైన, చరిత్రాత్మకమైన తీర్పును ఇచ్చింది. ఉన్న ఖాళీలన్నింటినీ ఈ నోటిఫికేషన్‌కు జోడించాల్సిందిగా ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఖాళీల సంఖ్యను 1100కు పెంచారు. ఆ తరువాత కూడా ఇలానే జరిగింది. మొదట 170 పోస్ట్‌లకే నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఆ తరువాత 350 పైచిలుకు పోస్టులు వచ్చాయి. ప్రభుత్వం, కమిషన్ సమన్వయంతో వ్యవహరిస్తే విద్యార్థుల్లో నిరాశలను దూరం చేయవచ్చు. పరీక్షలు అనేవి ఏటా క్యాలెండర్ ఇయర్ ప్రకారం నిర్వహించాలి. అలా చేస్తే ప్రతిభావంతులు ఈ ఉద్యోగాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఎన్నో రకాల నియామకాల బోర్డుల్లో పీఎస్సీ ఒకటి. టీచర్లకు, పోలీసులకు వేర్వేరు రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయి. భవిష్యత్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మరెన్నో ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నారు. ప్రస్తుతం కమిషన్ గ్రూప్ 1, గ్రూప్ 2, కొన్ని ప్రత్యేక గెజిటెడ్ పోస్ట్‌లు తదితరాలకు నోటిఫికేషన్లు ఇస్తోంది. గ్రూప్ 3 నోటిఫికేషన్ వెలువడి ఎన్నో ఏళ్ళు గడిచింది.

**ఒక నిరుద్యోగి ఎగ్జామ్ రాసి సెలెక్షన్ వస్తుందన్న నమ్మకంతో ఐదేళ్ళ కాలాన్ని గడపడం నిరర్ధక అంశం. పరీక్షలు నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్‌లో, నిర్దిష్ట క్యాలెండర్‌లో జరగాల్సిన అవసరం ఉంది. ఇక్కడ గమనించాల్సిన అంశం మరొకటి ఉంది. ఏటా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లకు సంబంధించి ఎన్నో వేకెన్సీలు ఉంటాయి. ఏటా నోటిఫికేషన్ రాకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల అలాంటి వేకెన్సీ పోస్టులను టెంపరరీ ప్రమోషన్స్‌తో భర్తీ చేస్తుంటారు.**

ఇక్కడ కమిషన్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య న్యాయపరమైన చిక్కులు. 1999కు సంబంధించిన కేసు తీర్పు 2015లో మొన్నమొన్న వచ్చింది. ప్రిలిమ్స్, నోటిఫికేషన్ వచ్చే వరకూ అదెప్పుడొస్తుందో తెలియదు. పరీక్ష జరిగే వరకూ కూడా పోస్ట్‌పోన్ అంటూ వదంతులు. ఆ తరువాత రద్దు అవుతందంటూ రూమర్లు... ఆ తరువాత మెయిన్స్... మళ్ళీ పోస్ట్‌పోన్ వదంతులు. పరీక్ష జరిగిన తరువాత.... క్యాన్సల్ అవుతుందట.. అని వదంతులు... ఇంటర్వ్యూల తరువాత కూడా మరెన్నో అపోహలు... విద్యార్థులు ఇవన్నీ నమ్మకుండా చదవాలి. రాయాలి. ఇక సంస్కరణల విషయానికి వస్తే... గ్రూప్ 1కు సంబంధించి 2011లో సత్యనారాయణ కమిటీ ఏర్పాటు చేశారు. ఇంటర్వ్యూల విధానం ఉండాలా .. వద్దా.. అని. ఆయన సీనియర్ ఐఏఎస్. ఆయన ఏమన్నారంటే స్టేట్ సర్వీసెస్ మినహా మిగిలిన వాటిలో ఇంటర్వ్యూలు వద్దు అని అన్నారు. దాన్ని మన వాళ్ళు చాలా అతి తెలివిగా ఇంటర్‌ప్రిట్ చేశారు. సాధారణంగా గ్రూప్ 1కంటే గ్రూప్ 2 పోస్టుల సంఖ్య అధికంగా ఉంటుంది. కమిటీ సిఫారసులు అమలు చేస్తే తమ దుకాణం నడవదని భావించి అప్పటి పాలక మండలి సభ్యులు చాలా తెలివిగా 2013లో గ్రూప్ 2 పోస్టులను గ్రూప్ 1 పరిధిలో చేర్చి ఇంటర్వ్యూలు చేసుకోవచ్చని భావించారు. అందుకు వారు చెప్పిన కారణం ఏమిటంటే, రెండింటికీ విద్యార్హత డిగ్రీ కాబట్టి, గ్రూప్ 2 పోస్ట్‌లను కూడా గ్రూప్ 1లోకి చేరుద్దామని కమిషన్ సభ్యులు సిఫారసు చేశారు. ప్రభుత్వం కూడా దాన్ని ఆమోదించింది. దాంతో చాలా సమస్యలు వచ్చాయి. ఇప్పటికే అంతా ఒకటే పరీక్ష రాసి ఎంపికైనా.... ఇతరత్రా కారణాలతో తక్కువ స్థాయి పోస్టులు పొంది మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఉద్యమం ఫలితంగా అప్పటి ప్రభుత్వం జడిసి, ఆ తరువాత జీవోఎంఎస్ 556 ఇచ్చింది. తాత్కాలికంగా ఆ నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈలోగా తెలంగాణ ఏర్పడింది. ఇప్పుడు మళ్ళీ రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా మళ్ళీ చిక్కు లు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన అంశం ఒకటుంది. నిజమైన నిరుద్యోగికి అన్యాయం జరుగుతోంది. గ్రూప్ 2కు

అక్కాచెల్లెళ్లకు అన్నం పెట్టి లెక్క వ్రాసినట్లు

ఎంపికైన వారు గ్రూప్ 1 పరీక్షలు రాస్తుంటారు. గ్రూప్ 1 పేరిట ఎ, బి గ్రూప్‌ల పేరిట గ్రూప్ బిలో గ్రూప్ 2 పోస్టులను కలిపివేస్తే సమంజసమా? దీని కారణంగా నాన్ జాయినింగ్ వేకెన్సీ పోస్టులు మిగిలి పోతుంటాయి. ఈ విషయాన్ని నాయకుల దృష్టికి తీసుకువెళ్ళాం. విద్యార్థుల ఆందోళన... వివిధ కారణాలతో ప్రస్తుత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో గ్రూప్ 1 విషయానికి వస్తే, ఆర్‌డీఓ, సీపీటీవో, ఆర్టీఓ, మునిసిపల్ కమిషనర్ తప్ప మిగితా పోస్టులకు చార్మింగ్ తగ్గిపోయింది. ప్రస్తుత విధానంలో డిప్యూటీ కలెక్టర్లకు మాత్రమే ఐఏఎస్ అయ్యే అవకాశం లభిస్తోంది. దీంతో టాలెంట్ ఉన్నప్పటికీ, మిగితా పోస్టులకు సెలెక్ట్ అయిన వారంతా కూడా ఆడిట్ ఆఫీసర్‌గానో, ఇతరత్రాగానో కొనసాగాల్సి వస్తోంది. డిపార్ట్‌మెంట్ నుంచి బయటకు పోయే పరిస్థితి లేదు. వారికెవరికీ ఐఏఎస్ అయ్యే అవకాశం లభించడం లేదు. కేరళలో ఇటీవలే కేరళ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ ప్రవేశపెట్టారు. వివిధ విభాగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో ఉన్న గ్రూప్ 1 తరహా పోస్టులన్నింటినీ ఇందులో కలిపేశారు. వారికి ఐఏఎస్ అయ్యే అవకాశం కూడా కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం దీన్ని పరిశీలించడం అభినందనీయం. దీంతో ప్రతిభావంతులైన నిరుద్యోగులు కూడా మరింతగా ప్రభుత్వ ఉద్యోగాల వైపు వచ్చే అవకాశం ఉంది. హరగోపాల్ కమిటీ కూడా ఇదే విధమైన సూచన చేయడం అభినందనీయం. ఈ సంస్కరణలను తేవాలి. ఇవి నిరుద్యోగులకు, ప్రభుత్వానికి కూడా ఉపయోగపడే విధంగా ఉండాలి. టీఏఎస్ అనేది ఐఏఎస్‌కు సమాంతరంగా ఉంటుంది. మనకు ఎంతోమంది ఐఏఎస్‌ల కొరత ఉంది. వారిని రప్పించుకోవడం అంత తేలిక కాదు కాబట్టి, ఐఏఎస్‌లు అందుబాటులో లేని స్థానాల్లో టీఏఎస్‌లు పని చేస్తారు. అంటే గ్రూప్ 1 స్థానంలో టీఏఎస్ ఉండబోతోంది. ఇక ఇప్పుడు నిరుద్యోగులు ఏం కోరుకోవాలంటే. వేకెన్సీ పోస్టులకు ఎప్పటికప్పుడు నోటిఫి కేషన్లు ఇవ్వాలని, ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్ బదులుగా కౌన్సెలింగ్ విధానం ప్రవేశపెట్టాలని. గ్రూప్ 1లో కూడా సంస్కరణలు రావాలి. ప్రస్తుతం నాలుగు రకాలు పేస్కేల్స్ ఉన్నాయి. టీపీఎస్ వస్తే ఇవన్నీ తొలగిపోతాయి. గతంలో సర్వీస్ కమిషన్‌పై అవినీతి, ఆశ్రిత పక్షపాతం ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు అలాంటివి రాకుండా చూసుకోవాలి. ఇప్పుడు కమల్‌నాథన్ కమిటీ నివేదిక అడ్డంకిగా మారిందని అంటున్నారు. అందులో కొంత వాస్తవం ఉన్నప్పటికీ, దాన్ని అధిగమించే మార్గాలు కూడా ఉన్నాయి. గ్రూప్ 2 పోస్టులకు, కమల్ నాథన్ కమిటీ నివేదికకూ సంబంధం లేదు. చిన్న చిన్న అవరోధాలను తొల గించుకోవచ్చు. నిరుద్యోగులకు నేను సూచించేదేమంటే... ఏదో ఒక ఉద్యోగంలో చేరి గ్రూప్1కు ప్రిపేర్ కావాలి. లేకుంటే ఆర్థిక ఒత్తిళ్ళను తట్టుకోలేం. గ్రూప్1కు ప్రిపేర్ అవుతున్న వారికి మార్గనిర్దేశనం చేసేందుకు మా అసోసియేషన్ తరపున ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

**మనకు ఎంతోమంది ఐఏఎస్‌ల కొరత ఉంది. వారిని రప్పించుకోవడం అంత తేలిక కాదు కాబట్టి, ఐఏఎస్‌లు అందుబాటులో లేని స్థానాల్లో టీఏఎస్‌లు పని చేస్తారు. అంటే గ్రూప్ 1 స్థానంలో టీఏఎస్ ఉండబోతోంది. ఇక ఇప్పుడు నిరుద్యోగులు ఏం కోరకోవాలంటే. వేకెన్సీ పోస్టలకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు ఇవ్వాలని, ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్ బదులుగా కౌన్సిలింగ్ విధానం ప్రవేశపెట్టాలని.**

**సంస్కరణలు రావాలి**

**(సయ్యద్ సలీముద్దీన్, స్టాటిస్టికల్ ఆఫీసర్)**

**ఆర్గనైజింగ్ సెక్రటరీ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్**

గతంలో నాలుగు రకాల ఉద్యోగ నియామకాల విధానం ఉండింది. జిల్లా, జోనల్, మల్టీజోనల్, రాష్ట్ర స్థాయి పోస్టులు ఉండేవి. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు బిల్లులోని అంశాల పట్ల పెద్దగా పట్టించుకోలేదు. దాంతో ఇప్పుడు ఉద్యోగుల విభజనలో పలు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోస్టులు మాత్రమే ఉన్నాయి. 1970 ప్రాంతంలో నాలుగేళ్ళ స్థానికతతో ఇక్కడి ఉద్యోగాలు అనేకం ప్రాంతేతరులకు వచ్చాయి.

గతంలో పాలక వర్గాలు ప్రాంతేతరులతో కమిషన్‌ను నింపేశాయి. దాంతో మన ప్రాంతం వారు గ్రూప్ 1 పోస్టులను చాలా తక్కువగా పొందారు. ఇప్పుడు మన రాష్ట్రం ఏర్పడింది. కాబట్టి కొన్ని సంస్కరణలు చేసుకోవాల్సిన అవసరం ఉంది. హరగోపాల్ కమిటీ కొన్ని అంశాలను పరిశీలించింది.

నా సూచనలు... కొన్ని విభాగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్లకు రకరకాలుగా కోటాలున్నాయి. ఈ అంశాన్ని పరిశీలించి సహేతుకంగా నిర్ణయించాలి. పోస్టుల వర్గీకరణ రెండు రకాలుగా ఉండాలి. అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4లలో ఇవి ఉండాలి.

కమిషన్‌కు యాన్యువల్ క్యాలెండర్ ఉండాలి. తేదీలు నిర్ణయించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. యూపీఎస్సీ తదితరాలను పరిగణనలోకి తీసుకోవాలి. గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉండకూడదు. ఇంటర్వ్యూ బోర్డ్‌లో సభ్యులతో పాటుగా ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ప్రతినిధులు ఉండాలి. సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కూడా ఉండాలి. ఇంటర్వ్యూలను వీడియో కూడా తీయించాలి. ఈ విధమైన సంస్కరణలు ప్రవేశపెడిడే లక్షలాది నిరుద్యోగుల కలలు నిజమవుతాయి. వారికి ఉద్యోగాలు దక్కే అవకాశాలు మెరుగవుతాయి.

**- దక్కన్ న్యూస్** ద

అక్కమ్మ ప్రార్థనకి అధిశ్రావణం

# తెలంగాణ చరిత్ర పేగుబంధానికి అక్షరరూపం

ప్రకృతితో జీవజాలానికి, తల్లితో బిడ్డకు గల అనుబంధం లాంటిదే మనకు, మన వారసత్వానికి గల సంబంధం. ఈ పేగు బంధం... కృత్రిమంగా ఏర్పరచలేని అనుబంధం. లక్షల కోట్ల రూపాయలు ఇచ్చినా, ప్రపంచంలోని సమస్త సంపదను ధారపోసినా ఈ విధమైన అనుబంధాన్ని కృత్రిమంగా ఏర్పరచుకోలేము. మనకు, మన పూర్వీకులకు మధ్య ఉన్న అనుబంధంలో కొన్ని గొలుసులు తెగిపోయాయి. ఆ అనుబంధాన్ని సంపూర్ణం చేసే క్రమంలో, తెగిన గొలుసులను అతికించే మహత్కార్యమే కొత్త చారిత్రక స్థలాల పుస్తకం.

మన సాంస్కృతిక, చారిత్రక, విద్యాత్మక, సౌందర్యాత్మక, స్ఫూర్తి దాయక, ఆర్థికపరమైన వారసత్వాలకు కీలకమైన లింకులు చారిత్రక ప్రాధాన్య స్థలాలు. వాటిని కనుగొనడం ద్వారా, మరుగునపడిన వాటిని వెలికితీయడం ద్వారా మన వారసత్వాన్ని, దాని మూలాలను కనుగొనడం, ప్రాచుర్యంలోకి తీసుకురావడం యావత్ తెలంగాణ జాతి గర్వించదగ్గ మహత్కార్యాల్లో ఒకటి.

మన చరిత్ర... మనకు మాత్రమే ప్రత్యేకమైంది. అలాంటిది మరెవరికీ ఉండదు. ఎంత ప్రయత్నించినా మరెవరూ అందులో భాగస్వాములు కాలేరు. అలాంటి చరిత్రను తెలుసుకొని, పదిలం చేసుకొని, భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. అందులో భాగంగానే ఈ పుస్తకాన్ని వెలువరిస్తున్నాం.

మన వారసత్వాన్ని భావితరాలకు అందించడం వారికి మనమిచ్చే ఒక అమూల్య కానుక. మరెవరూ అలాంటి అద్భుత కానుకను రేపటి తరాలకు అందించలేరు. ఇది మన అందరి ఆస్తి. ఆ ఆస్తిని భద్రపర్చుకోవడం, దాన్ని భావితరాలకు అందించడం మన బాధ్యత. ఈ విధమైన వారసత్వాన్ని అందించి నేడు మనం ఇలాంటి మహోన్నత చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను కలిగి ఉండేందుకు కారణమైన పూర్వీకులకు మనం కృతజ్ఞతలు తెలియజేసుకునే విధానం ఆ సంపదను పరిరక్షించుకోవడమే. మనం ఎవరిమో తెలుసుకునేందుకు, మన మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకునేందుకు ఉపకరించేది ఈ విధమైన వారసత్వ సంపదనే.

మన ఇంట్లో ఒక పాత తరం ఉంటే మనకు ఎంతో ధీమాగా ఉంటుంది. క్లిష్టమైన సమస్యలకు వారు మనకు మార్గదర్శనం చేస్తారు. మనకు మరెన్నో అంశాలను బోధిస్తారు. జాతికి సంబంధించి వారసత్వ సంపద ఇదే విధమైన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. అడుగడుగునా అది మనకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. పాఠాలను, గుణపాఠాలనూ నేర్పుతుంది. సరైన బాటలో ఎలా పయనించాలో మార్గనిర్దేశనం చేస్తుంది. చిమ్మచీకట్లో చిరుదీపం లాంటిది మన వారసత్వ సంపద. ఆ దీపం కొండెక్కకుండా, కొండల్లో దాగి ఉన్న మన చరిత్రను ఆ దీపం వెలుగులో మనం చూడాల్సి ఉంది. ఆ కర్తవ్యంలో ఒక అడుగు ఈ పుస్తక ప్రచురణ. సహజవనరులను అపరిమిత స్థాయిలో వెలికితీయడం అన్ని విధాలుగా మనకు చేటు తెస్తోంది. మరీ ముఖ్యంగా చారిత్రక ప్రాధాన్యం ఉన్న స్థలాల విషయానికి వస్తే, కొండల, గుట్టల విధ్వంసాన్ని, అడవుల నరికివేతను మనం అడ్డుకోవాలి. ఆయా చారిత్రక ప్రాధాన్య ప్రాంతాలను పరిరక్షించుకోవాలి. తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు ఉద్యమించిన రీతిలోనే ఈ ప్రాంతాల పరిరక్షణకు ఉద్యమించాలి. ఆ దిశలో మన కార్యాచరణను ఉధృతం చేసేందుకు ఒక కరదీపికగా ఈ పుస్తకం ఉపకరిస్తుంది.

> **మన ఇంట్లో ఒక పాత తరం ఉంటే మనకు ఎంతో ధీమాగా ఉంటుంది. క్లిష్టమైన సమస్యలకు వారు మనకు మార్గదర్శనం చేస్తారు. మనకు మరెన్నో అంశాలను బోధిస్తారు. జాతికి సంబంధించి వారసత్వ సంపద ఇదే విధమైన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. అడుగడుగునా అది మనకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. పాఠాలను, గుణపాఠాలనూ నేర్పుతుంది. సరైన బాటలో ఎలా పయనించాలో మార్గనిర్దేశనం చేస్తుంది.**


నాటి కాలంలో ఒక్కో వ్యక్తి అనుభూతులకు, అనుభవాలకు, జ్ఞాపకాలకు, విజ్ఞానానికి ఇచ్చిన ఉమ్మడి రూపమే వివిధ రూపాల్లోని మన చారిత్రక వారసత్వ సంపద. అక్షరాలుగా, చిత్రలేఖనాలుగా, శిల్పాలుగా, ఉపకరణాలుగా ఈ సంపద నేడు మనకు లభ్యమవుతోంది. మన చారిత్రక ప్రాధాన్య వారసత్వ సంపద మనకు ఉన్నది దాన్ని నాశనం చేసుకునేందుకు కాదు... దాన్ని మనం ఆనందించేందుకు ... ఇతరులతో పంచుకునేందుకు... భావి తరాలకు అందించేందుకు. తెలంగాణ సమాజం ఐక్యంగా ఉండేందుకు ఈ చారిత్రక వారసత్వం తోడ్పడుతుంది. యావత్ ప్రపంచంలో మానవ వికాసం చోటు చేసుకున్న అతి కొద్ది ప్రాంతాల్లో దక్కన్ పీఠభూమిలో భాగమైన మన తెలంగాణ ఒకటి. కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఇక్కడ మానవ జాతి నాగరికత అభివృద్ధి చెందడం మొదలైంది. అందుకు సాక్ష్యం మన వద్ద ఉన్న చారిత్రక ప్రాధాన్య ప్రాంతాలే.

తెలంగాణలోని పది జిల్లాలు కూడా ఒకే గొలుసులోని రంగు రంగుల పూసల్లాంటివి. వీటన్నింటినీ అనుసంధానిస్తూ తెలంగాణ అనే దారం ఉంది. ఆ దారాన్ని పదిలం చేసుకుంటూ పది జిల్లాల అనుబంధాన్ని పటిష్ఠం చేసుకుంటూ మన చారిత్రక వారసత్వాన్ని పదిలం చేసుకుంటూ మునుముందుకు సాగుదాం.

అక్కరికి వచ్చినవాడే అయినవాడు

**ఒక జాతిని తుదముట్టించేందుకు ఆధునిక కాలంలో శత్రువులు ఎంచుకునే మార్గం ఆ జాతి చరిత్రను, సంస్కృతిని నాశనం చేయడం. తెలంగాణ జాతిపై కూడా అలాంటి ప్రయత్నాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాలు ఇక ముందు జరగకుండా ఉండాలంటే, అలాంటి దాడులను తిప్పి కొట్టాలంటే మన చరిత్రను మనం కాపాడుకోవాలి. ముందు తరాలకు అందించాలి.**

నేటి కాలంలో వ్యక్తి తన స్వీయ ఉనికి కోసం సామూహిక ఉనికిని, సామాజిక శక్తులను, చారిత్రక వారసత్వాన్ని తోసిపుచ్చుతున్నాడు. ఇది క్షమించలేని నేరం. తెలంగాణలోని ప్రతి వ్యక్తి కూడా ఇక్కడి సుసంపన్న చారిత్రక వారసత్వానికి గర్వించాలి. దాన్ని తరతరాలకూ అందించాలి. అలా చేయడంలో తెలంగాణ యావత్ ప్రజానీకానికీ ఈ పుస్తకం ఒక దివిటీ కావాలి. కరీంనగర్ జిల్లాలోని పాండవలొంక జలపాతం సమీపంలోని గుహల్లోని చిత్రలేఖనాలు, మహబూబ్‌నగర్ జిల్లా మన్నెంకొండ సమీపంలోని పోతన్‌పల్లి గుహల్లోని చిత్రాలు, దొంగల గట్టులో మధ్య, కొత్త రాతియుగపు ఉపకరణాల సేకరణ, నల్గొండ జిల్లాలో ఆదిమ మానవుల చిత్రలేఖనాలు ...తెలంగాణ జిల్లాల్లో ద్యావనపల్లి సత్యనారాయణ ఎంతో శ్రమకోర్చి వెలుగులోకి తీసుకు వచ్చిన చరిత్రను ఇప్పుడు పుస్తకరూపంలో అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. తప్పిపోయిన చిన్నారి తన తల్లిని కలుసుకుంటే కలిగే ఆనందం ఇది. ఇంతకు మించిన ఆనందం మరొకటి ఉండదు. ఇప్పటికి ఇది చిన్న ప్రయత్నమే అయినప్పటికీ తెలంగాణ సంపూర్ణ చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చే రేపటి ప్రయత్నానికి ఇది ఒక పటిష్ఠపునాదిని వేస్తుందని విశ్వసిస్తున్నాం. ఒక జాతిని తుదముట్టించేందుకు ఆధునిక కాలంలో శత్రువులు ఎంచుకునే మార్గం ఆ జాతి చరిత్రను, సంస్కృతిని నాశనం చేయడం. తెలంగాణ జాతిపై కూడా అలాంటి ప్రయత్నాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాలు ఇక ముందు జరగకుండా ఉండాలంటే, అలాంటి దాడులను తిప్పి కొట్టాలంటే మన చరిత్రను మనం కాపాడుకోవాలి. ముందు తరాలకు అందించాలి. ఆ లక్ష్య సాధనలో మనం విజయం సాధించేందుకు ఒక అస్త్రంగా ఈ పుస్తకం ఉపయోగపడుతుందని విశ్వసిస్తూ, ఆశిస్తూ ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో మీ సహకారాన్ని కోరుతున్నాం.




ఆరు దశాబ్దాల పరాయి పాలనలో మన చారిత్రక వారసత్వం మనకు కాకుండా పోయింది. అంతకు ముందు పాలించిన కుతుబ్‌షాహీ, అసఫ్‌జాహీ వంశీయులు దక్కన్ సంస్కృతిలో భాగమై పోయినప్పటికీ, మన చరిత్రను వెలుగులోకి తీసుకురావడంలో, చారిత్రక ఆధారాలను పరిరక్షించడంలో చేసిన కృషి స్వల్పమే అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్ళూ మనకు దక్కకుండా పోయిన చరిత్రను ఇప్పుడు వెలుగులోకి తేవడం ఎంతో కష్టం. అలాంటి కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని ఎంతో శ్రమించి అమూల్య అంశాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎన్నో ఏళ్ళ క్రితం నుంచి ఎంతోమంది ఎన్నో విధాలుగా కృషి చేశారు. అలాంటి వారిలో ద్యావనపల్లి సత్యనారాయణ ఒకరు. ఈ పుస్తక రచనకుగాను ఆయనకు నా అభినందనలు. మన చరిత్రను, సంస్కృతిని రేపటి తరం పౌరులైన నేటి విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. అందుకుగాను ఈ పుస్తకంతో పాటుగా ఈ తరహా పుస్తకాలను విద్యార్థులకు పాఠ్యపుస్తకాలుగా, ఉప వాచకాలుగా పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. అలా చేసిన నాడు చరిత్ర, సంస్కృతిపై అవగాహన కలిగిన బలమైన రేపటితరాన్ని రూపొందించుకోగలుగుతాం. ఆ దిశలో ప్రభుత్వం కూడా తగు ప్రయత్నాలు చేయాలని కోరుకుంటున్నాం. తెలంగాణ చరిత్రను నమోదు చేయడంలో గతంలో ఎంతో నిర్లక్ష్యం జరిగింది. ఎన్నో వక్రీకరణలు చోటు చేసుకున్నాయి. స్వరాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో ఇప్పుడు మన చరిత్రను మనమే రాసుకోవాలి. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్‌ను విడగొట్టి తెలంగాణ స్టేట్ హిస్టరీ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేయాలి. చరిత్రకారులంతా తెలంగాణ చరిత్ర ను వెలుగులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ చరిత్ర రచన అధికారికంగా, సాధికారికంగా జరిగేలా చూడాలి. పాలక వర్గాల జీవితాలనే గాకుండా పాలిత వర్గాల జీవితాలకు కూడా అద్దం పట్టేలా ఆ రచన ఉండేలా జాగ్రత్త పడాలి.

ఇక రచయిత ద్యావనపల్లి సత్యనారాయణ విషయానికి వస్తే, ఆయన ఇప్పటి వరకు రాసిన పుస్తకాల్లో అత్యంత విలువైన పుస్తకం ఇది. ఎందుకంటే ఇందులోని మొదటి 11 వ్యాసాల్లో ఆయన కనుగొన్న 15 కొత్త చారిత్రక విశేషాలున్నాయి. 13వ వ్యాసంలో మరో ఆవిష్కరణ ఉంది. ఈ పదహారు చారిత్రక ఆవిష్కరణలు కూడా తెలంగాణ చరిత్రను తెలుసుకునే క్రమంలో ఆయన పేరును గుర్తు చేసుకునేలా చేస్తాయి అంటే అతిశయోక్తి కాదు. ఈ అంశాలు భవిష్యత్తులో తెలంగాణ చరిత్ర పాఠ్యాంశాలవుతాయని కూడా మేము విశ్వసిస్తున్నాం.

టి.ఆర్.సి ఇప్పటి వరకు ప్రచురించిన అన్ని ప్రచురణల మాదిరిగానే ఈ పుస్తకాన్ని కూడా తెలంగాణ ప్రజానీకం విశేషంగా ఆదరించగలదని ఆశిస్తున్నాం.

**(ద్యావనపల్లి సత్యనారాయణ రచన 'తెలంగాణలో కొత్త చారిత్రక స్థలాలు' పుస్తకానికి టి.ఆర్.సి. చైర్మన్ యం.వేదకుమార్ ముందుమాట)**

**- దక్కన్ న్యూస్**

అక్కర తీరితే, అక్క మొగుడు కుక్క

# అక్షరం పునాదిగా తెలంగాణ నిర్మించుకుందాం!

## స్వరాష్ట్ర పునర్ నిర్మాణంలో పుస్తకాల పాత్రపై టీఆర్‌సీ చర్చ




చర్చలో మాట్లాడుతున్న గౌరీశంకర్, పక్కన వేదకుమార్

**చదువంతా పరీక్షల చుట్టే తిరుగుతోంది. పదిమందికి వచ్చే ర్యాంకులను చూపిస్తూ. వేలాది మందిని మోసం చేస్తున్నాయి. విద్యాసంస్థలను ఫ్యాక్టరీలుగా మారుస్తున్నారు. విషయం అర్థం చేయించకుండా బట్టీ పట్టిస్తున్నారు. బియ్యం ఎక్కడి నుంచి వస్తాయో తెలియదు. పల్లీలు ఎక్కడ కాస్తాయో తెలియదు. బురద అంటే తెలియదు. చెట్టు ఎక్కడం రాదు. వాన తెలియదు. పల్లె తెలియదు. మట్టి వాసన తెలియదు. ఈ పరిస్థితి మారాలి.**

**తె**లంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకొని ఒక ఏడాది గడిచిపోయింది. ఆరు నెలల పాటు ఇంట్లో ఉండక, ఆ తరువాత తిరిగి వస్తే, ఇల్లు శుభ్రం చేసుకునేందుకే కనీసం వారం రోజులు పడుతుంది. అలానే, అరవై ఏళ్ళ పోరాటంతో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఎక్కడివక్కడ సర్దుకోవడంలోనే ఈ ఏడాది కాలం గడిచిపోయింది. ఇక మనకు నచ్చినట్లుగా మన ఇంటిని తీర్చిదిద్దుకునే పని మొదలెట్టాల్సి ఉంది. ఇలా తీర్చిదిద్దుకోవడంలో పుస్తకం పాత్ర కీలకం. గతంలో తెలంగాణ ఉద్యమం సమయంలోనూ పుస్తకం వహించిన పాత్ర ఎంతో కీలకం. తెలంగాణ పాటకు, ఆటకు, పోరాటానికి అక్షర రూపం ఇచ్చి తెలంగాణ భావజాలాన్ని ప్రపంచవ్యాప్తం చేయడంలో అక్షరం పోషించిన పాత్ర అనిర్వచనీయం. కవులు కవిత్వంతో, ఉద్యమకారులు తమ రచనలతో అక్షరాలను ఆయుధాలుగా తీర్చిదిద్దారు. ఆ ఆయుధాలను ప్రజలకు అందించారు. నేడు తెలంగాణ పునర్ నిర్మాణంలోనూ ఇలాంటి మహత్తర పాత్రను అక్షరం పోషించాల్సి ఉంది. అందుకు కవులు, కళాకారులు, సామాజిక ఉద్యమకారులు తమ వంతు పాత్రను నిర్వర్తించాలి.

సమాజ వికాసానికి అవకాశం కల్పించేది అక్షరం. ప్రజల్ని చైతన్యవంతం చేసేది అక్షరం. తెలంగాణ ఉద్యమానికి ప్రజల్ని జాగృతం చేసింది అక్షరమే. చదువు పేరిట అక్షరాల్లోని సామాజిక చైతన్యాన్ని దూరం చేసుకున్నాం. బ్రిటిష్ వారు తమ కోసం రూపొందించిన విద్యా విధానమే నేటికీ కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కూడా విద్యారంగాన్ని గాలికి వదిలేశాం. ఇలా జరిగితే యువతను ఎలా తీర్చిదిద్దగలుగుతామో ఆలోచించుకోవాలి. అధికారపక్షం, విపక్షం పరస్పరం దుమ్మెత్తిపోసుకోవడమే తప్ప ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ బాధ్యత ఇప్పుడు సమాజమే స్వీకరించాలి. విద్యావిధానంలో మార్పు రానంత వరకూ అక్షరంతో ఎలాంటి ఉపయోగం ఉండదు. డాక్టర్, ఇంజినీర్ చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యంగా మారింది. రెక్కాడితే డొక్కాడని వారు కూడా పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లల ఆసక్తులను పట్టించుకోవడం లేదు. సమాజం అంటే డాక్టర్లు...ఇంజినీర్లు మాత్రమే కాదు...వివిధ రంగాల్లో మనకు మార్గదర్శకులు కావాలి. మరి వారంతా ఎక్కడి నుంచి వస్తారు? ఈ విద్యావిధానంలో మార్పు రావాలి. బిజినెస్ హౌస్‌లు, కార్పొరేట్ సంస్థలు ఇప్పుడు విద్యా రంగాన్ని నియంత్రిస్తున్నాయి. పౌల్ట్రీఫామ్‌లుగా విద్యాసంస్థల్ని నిర్వహిస్తున్నాయి. పిల్లల ఆలోచనలను పెంచడం లేదు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడం లేదు. సమాజం, పర్యావరణం లాంటి అంశాలను పట్టించుకోవడం లేదు. మెమరీతో ముడిపడిన విద్యావ్యవస్థ కొనసాగుతూ ఉంది. అక్షర క్రమంలోనే కాదు....తప్పుడు అడుగులు వేయడం లోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంటోంది. వివిధ రంగాల్లో ఆధిపత్య వర్గాల ఆధిపత్యం కొనసాగుతోంది. విద్యారంగంలోనూ అదే జరిగింది. మన తెలంగాణలో దీన్ని మనం సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థి బాల్యాన్ని, దాని మధురానుభూతులను కోల్పోకూడదు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా బాల్యం తిరిగిరాదు. దాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసిన నాడే వారు అసలైన మనుషులుగా ఎదుగుతారు. తల్లి కడుపులో ఉన్నప్పుడే అడ్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మమ్మీ, డాడీ చదువు చెప్పించాల్సి వస్తోంది. గుర్రానికి గంతలు కట్టి నడిపినట్లు పిల్లలను చిన్నప్పటి నుంచే ఎంట్రన్స్‌ల బాటలో నడిపిస్తున్నారు. రోజూ పరీక్ష... వారాంతంలో పరీక్ష. నెల చివర్లో పరీక్ష... చదువంతా పరీక్షల చుట్టే తిరుగుతోంది. పదిమందికి వచ్చే ర్యాంకులను

అక్కలు లేచేవరకు నక్కలు కూస్తాయి

చూపిస్తూ. వేలాది మందిని మోసం చేస్తున్నాయి. విద్యాసంస్థలను ఫ్యాక్టరీలుగా మారుస్తున్నారు. విషయం అర్థం చేయించకుండా బట్టీ పట్టిస్తున్నారు. బియ్యం ఎక్కడి నుంచి వస్తాయో తెలియదు. పల్లీలు ఎక్కడ కాస్తాయో తెలియదు. బురద అంటే తెలియదు. చెట్టు ఎక్కడం రాదు. వాన తెలియదు. పల్లె తెలియదు. మట్టి వాసన తెలియదు. ఈ పరిస్థితి మారాలి.

పుస్తకం అంటే పాఠ్యపుస్తకం కావచ్చు. కథల పుస్తకం కావచ్చు. కవిత్వం కావచ్చు. మన సమాజానికి ఎలాంటి పుస్తకాలు కావాలి, ఎవరిని చేరాలి, ఎలా చేరాలి, చేరిన తరువాత వారు ఎలా వాడుకోవాలి ... లాంటి అంశాలన్నింటినీ ఈ సందర్భంగా పరిశీలించాలి. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచడం ద్వారా వారి శక్తియుక్తులను వెలుగులోకి తేవాలి. బట్టీ చదువులను వదిలించుకుందాం. ఇన్ని దశాబ్దాలుగా ఈ రంగంలో కొనసాగుతున్న నిశ్శబ్దాన్ని బద్దలు గొడుదాం. విద్యారంగం ఎలా ఉండాలో ఆలోచిద్దాం. ఎవరి బాధ్యత ఎంతనో ప్రశ్నించుకుందాం. ఈ వ్యవస్థను సరిచేసుకొని యావత్ దేశంలోనూ తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టుకుందాం. మనిషిని మనిషి గౌరవించుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుకుందాం. బట్టీ పట్టి పరీక్షలు పాస్ అయిన వారు సమాజాన్ని మార్చలేరు. సమాజాన్ని మార్చే శక్తి గలవారిని అందించేందుకు మనం కృషి చేద్దాం. తెలంగాణ సాయుధ పోరాటం, ఆంధ్ర మహాసభలు, గోలకొండ పత్రిక... ఇలా ఎన్నెన్నో మైలురాళ్ళు. అంతిమంగా స్వరాష్ట్రం... దీన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.

### ప్రభుత్వానిదే కాదు... మనందరి బాధ్యత!

తెలంగాణ పునర్ నిర్మాణం ఏ ఒక్కరి బాధ్యతనో కాదు. ప్రభుత్వం ఒక్కటి మాత్రమే ఈ పని చేయలేదు. యావత్ తెలంగాణ సమాజం తమ భావజాలాలకు, ఇజాలకు, అభీష్టాలకు అతీతంగా కేవలం తెలంగాణ ప్రజల అజెండానే తమ అజెండాగా చేసుకుంటూ కనీసం కొన్నేళ్ళ పాటు ఈ కృషిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగింది. తెలంగాణ పునర్నిర్మాణంలోనూ జరగాల్సింది ఇదే. ఇందులో కొన్ని వ్యవహారాలు ప్రభుత్వం మాత్రమే చేయగలదు. అది చేయలేని మరెన్నో పనులను తెలంగాణ సమాజం చేయగలదు. ప్రభుత్వం మీద మాత్రమే ఆధారపడితే లేదా ప్రభుత్వం మాత్రమే అన్ని పనులూ చేయాలనుకుంటే తెలంగాణ పునర్ నిర్మాణం సాధ్యపడదు. ప్రభుత్వం తాను చేయగలిగిన పనులు తాను చేస్తుంటే మరో వైపున తెలంగాణ సమాజం తాను చేయగలిగిన పనులు తాను చేయాలి. ఈ విధంగా ప్రభుత్వం, సమాజం రెండూ కాడెద్దల మాదిరిగా తెలంగాణ పునర్నిర్మాణ దిశలో పయనించాలి. ఈ పయనంలో తెలంగాణ సమాజమే ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయాలి. ఆ దిశలో పౌరసంఘాలు, సామాజిక సంఘాలు, కవులు, కళాకారులు, ఇతర జాక్‌లు ప్రజలు కోరుకునే మార్పులను అవి స్వయంగా తీసుకువస్తూ, తమ పరిధిలో లేనివాటిని ప్రభుత్వం ద్వారా చేయించేలా ప్రయత్నించాలి. తెలంగాణ పోరాట సమయంలో సొంత జెండాలను, అజెండాలను పక్కనబెట్టినట్లుగానే తెలంగాణ పునర్ నిర్మాణంలోనూ కనీసం ఓ పదేళ్ళపాటు ఈ విధమైన ప్రయత్నాలు జరగాలి. సీమాంధ్ర ఆధిపత్య వర్గాల ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకూ ఇది కొనసాగాలి. తెలంగాణ భావజాలం మరింత బలోపేతమై రాజకీయరంగంతో సహా అన్ని రంగాల్లోనూ వేళ్ళూనుకున్నప్పుడు ఇక సమాజంలోని భిన్న వర్గాలు తిరిగి తమ సొంత జెండాలతో, సొంత ఎజెండాలతో తమ తమ మార్గాల్లో పయనించవచ్చు. అప్పటి వరకు మాత్రం తెలంగాణ భావజాలం రాష్ట్రంలో వేళ్ళూనుకునేందుకు తోడ్పడాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని శాసించే శక్తి సమాజానికి ఉంది. అలా ప్రశ్నిస్తూ మన ఆకాంక్షలు నెరవేర్చుకుందాం. తెలంగాణ సాధన కంటే పునర్ నిర్మాణ బాధ్యత మరింత పెద్దది. దాన్ని సక్రమంగా నెరవేర్చుకోవాలి. అమరులకు నివాళి అంటే ప్రజలు కోరుకున్న తెలంగాణ సాధించడమే. అందుకు పునాది అక్షరంతోనే సాధ్యం.

> **ప్రభుత్వం మీద మాత్రమే ఆధారపడితే లేదా ప్రభుత్వం మాత్రమే అన్ని పనులూ చేయాలనుకుంటే తెలంగాణ పునర్ నిర్మాణం సాధ్యపడదు. ప్రభుత్వం తాను చేయగలిగిన పనులు తాను చేస్తుంటే మరో వైపున తెలంగాణ సమాజం తాను చేయగలిగిన పను లు తాను చేయాలి. ఈ విధంగా ప్రభుత్వం, సమాజం రెండూ కాడెద్ల మాదిరిగా తెలంగాణ పునర్నిర్మాణ దిశలో పయనించాలి.**

### తెలంగాణ భావజాలం మనందరి సొత్తు!

ఈ సందర్భంగా గమనించాల్సిన అంశం ఒకటుంది. తెలంగాణ భావజాలం ఏ ఒక్కరి సొత్తు కాదు. తెలంగాణ భావజాలం యావత్ తెలంగాణ ప్రజానీకం సొత్తు. ఈ నేలపై నుంచి పుట్టిన ప్రతీ ఒక్క పార్టీ, ప్రతీ ఒక్క ప్రజాసంఘం, ప్రతీ ఒక్క సామాజిక సంఘం తెలంగాణ భావజాలాన్ని ఉపయోగించుకునే వీలుంది. దాన్ని అలా ముందుకు తీసుకుపోయే హక్కు కూడా వాటికి ఉంది. ఇలా తీసుకువెళ్ళే క్రమంలో వాటికి తోడుండేది అక్షరమే. ఆ అక్షరాలను తెలంగాణ నుడి కారంతో, మమకారంతో మేళవించడమే మనమిప్పుడు చేయాల్సిన పని.

### కంటికి కన్పించేదే పునర్ నిర్మాణం కాదు!

తెలంగాణ పునర్ నిర్మాణం అంటే వివిధ రంగాల్లో కంటికి కనిపించే అభివృద్ధి మాత్రమే కాదు. అంతకు మించిన స్థాయిలో కంటికి కన్పించకుండా ఉండే భావజాల వ్యాప్తి కూడా. తెలంగాణ జరిగే ప్రతి పనిలోనూ ఇది అణువణువునా కానరావాలి. పుస్తకాల విషయానికి వస్తే పాఠ్యపుస్తకాలు, పాఠ్యేతర పుస్తకాల విషయంలోనూ తెలంగాణ ఆత్మ దర్శనమివ్వాలి. పుస్తకం తెరిస్తే తెలంగాణ ఆత్మ సంభాషిస్తున్నట్లుగా ఉండాలి. అక్షరాలను తెలంగాణ భావజాలం ఆవహించాలి. ఇలా

అగడ్తలో పిల్లికి అదే వైకుంఠమ్

చెప్పడం అంటే మితిమీరిన జాతీయవాదం ప్రచారం తరహా కాదు. ఇప్పటి వరకూ పరాయీకరణ చెందిన వివిధ అంశాలను తెలంగాణ మయం చేయడం మాత్రమే.

**పరాయీకరణను వదిలించుకుందాం**

అరవైఏళ్ల పరాయి పాలనలో మన భాష పరాయీకరణ చెందింది. మన రాజకీయం పరాయీకరణ చెందింది. మన సంస్కృతి పరాయీకరణ చెందింది. రాజకీయంతో సహా వివిధ రంగాల్లో ఈ పరాయీకరణ ఇప్పటికీ తన ప్రాబల్యాన్ని చాటుకునేందుకు కృషి చేస్తూనే ఉంది. ఆ ఆధిపత్యాన్ని ఎదిరించాలంటే బహుముఖ దాడి తప్పదు. అది అక్షరాలతోనే సాధ్యం. ఆ అక్షరాలు అందించే ఆయుధాలతోనే సాధ్యం. అక్షరాలతో సాయుధమయ్యే తెలంగాణ ప్రజానీకం తనను తాను కాపాడుకోగలదు. తన కోసం తాను పోరాటం చేయగలదు. పాఠ్యపుస్తకాల విషయానికి వస్తే కేజీ నుంచి పీజీ దాకా ఈ అరవై ఏళ్ల పరాయి పాలనలో కొనసాగిందంతా రెండున్నర జిల్లాల భాషనే. దాన్ని పది జిల్లాల తెలంగాణ భాషగా మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉంది. పరాయి పాలకులు మన చరిత్రను వెలుగులోకి రానీయకుండా చేశారు. దాన్ని ఇప్పుడు మనం వెలుగులోకి తెచ్చుకోవాలి. మనం మాట్లాడుకునే భాషను యాసగా మాత్రమే పరిమితం చేశారు. దాన్ని ఇప్పుడు ఒక సంపూర్ణ సర్వసతంత్ర భాషగా తీర్చిదిద్దుకోవాలి.

**మూడు తరాల కథ**

ఏడు తరాల కథ అందరికీ తెలిసిందే. మూడు తరాల కథ ఏంటో చూద్దాం. ఒక కుటుంబంలో మూడు తరాల చరిత్రను పరిశీలిస్తే ఆనాడు తాత... తెలంగాణ భాష మాట్లాడేవాడు. ఇతరులు తెలంగాణ భాషలో మాట్లాడితే అర్థం చేసుకోగలిగాడు. తండ్రి కాలానికి వస్తే... తండ్రి తాను స్వయంగా తెలంగాణ భాష మాట్లాడలేనప్పటికీ, ఇతరులు మాట్లాడితే అర్థం చేసుకోగలి గాడు. మనవడి కాలానికి వస్తే, మనువడు తెలంగాణ భాష మాట్లాడ లేదు... అర్థం చేసుకోలేదు. ఇదీ తెలంగాణలో మూడు తరాల చరిత్ర. ఇలాంటి కుటుంబాలు తెలంగాణలో లక్షల సంఖ్యలో ఉన్నాయి. పురిటిగడ్డతో పేగు బంధం తెగిపోతోంది. అలా తెగిపోతే చోటు చేసుకునే సాంస్కృతిక విపరిణామాలు తీవ్రస్థాయిలో ఉంటాయి. సొంత తల్లిపై మమకారం లేని వారు అన్నింటా విలువలకు తిలోదకాలు ఇస్తుంటారు. అలాంటి పరిస్థితి తలెత్తకూడదనుకుంటే, మన బిడ్డలను ఈ నేలతల్లి బిడ్డలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అందుకు పాఠ్యపుస్తకాలు వేదికలు కావాలి. భాష, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం, గణితం...ఇలా బోధించే అంశం ఏదైనా సరే...అందులో తెలంగాణతనం ఉట్టిపడాలి. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరిగే పాఠశాలల్లోనూ తెలుగు భాష పుస్తకాల్లో తెలంగాణ భావజాలం వ్యక్తమయ్యేలా చూడాలి. వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఆంగ్ల భాష మాధ్యమంలోనే తెలంగాణ చరిత్ర, సంస్కృతి లాంటి వాటి గురించి వివరించాలి. ఇదంతా కూడా తెలంగాణ ఆత్మ తనను తాను పునర్ ఆవిష్కరించుకోవడమే. ఇది జరిగిన నాడే తెలంగాణ పునర్ నిర్మాణం

**ఒక కుటుంబంలో మూడు తరాల చరిత్రను పరిశీలిస్తే ఆనాడు తాత... తెలంగాణ భాష మాట్లాడేవాడు. ఇతరులు తెలంగాణ భాషలో మాట్లాడితే అర్థం చేసుకోగలిగాడు. తండ్రి కాలానికి వస్తే... తండ్రి తాను స్వయంగా తెలంగాణ భాష మాట్లాడలేనప్పటికీ, ఇతరులు మాట్లాడితే అర్థం చేసుకోగలిగాడు. మనవడి కాలానికి వస్తే, మనువడు తెలంగాణ భాష మాట్లాడ లేదు... అర్థం చేసుకోలేదు. ఇదీ తెలంగాణలో మూడు తరాల చరిత్ర.**

సాధ్యమవుతుంది.

**పునర్ నిర్మాణం అంటే...**

ఒక ప్రభుత్వ పాఠశాలలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయడం మాత్రమే తెలంగాణ పునర్ నిర్మాణం కాదు. తెలంగాణ భాష, సంస్కృతి, చరిత్రకు సంబంధించిన పుస్తకాలను అందులో ఉంచుతూ వాటిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకెళ్లాలి. అదీ అసలైన తెలంగాణ పునర్ నిర్మాణం. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం మాత్రమే చేయలేదు. ప్రభుత్వం ఒక లైబ్రరీ గదిని కట్టించవచ్చు. మహా అంటే వందల సంఖ్యలో పుస్తకాలు సమకూర్చవచ్చు. మిగిలిన పని అంటే... ఇతరత్రా కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, పుస్తకాలను అధికంగా చేర్చడం, పిల్లలు అవి చదివేలా చేయడం లాంటి వన్నీ మనం చేయాల్సిన పనులు. ఆ పనులు మనం చేద్దాం. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ప్రతీ రంగంలోనూ ఇలాంటివెన్నో ఉంటాయి.

**పుస్తకం ఎందుకు చదవాలి?**

పుస్తకం ప్రపంచానికి కిటికీలాంటిది. ఆ కిటికీ నుంచి ప్రపంచాన్ని చూడవచ్చు. ప్రపంచాన్ని తెలుసుకోవచ్చు. మానవ సంబంధాలను అది పటిష్ఠం చేస్తుంది. మనిషిగా తీర్చిదిద్దుతుంది. పరిణిత వ్యక్తిత్వాన్ని అందిస్తుంది. పుస్తకం అనేది మనిషి జ్ఞానాన్ని, ఊహాశక్తిని, ఆలోచన లను పెంచుతుంది. ఎలాంటి జ్ఞానాన్ని పెంచుకోవాలో, ఎలాంటి ఊహల్లోకి వెళ్లాలో, ఎలాంటి ఆలోచనలు చేయాలో అనే విషయంలో మాత్రం పిల్లలకు మన మార్గదర్శకత్వం అవసరమవుతుంది.

**ఎలాంటి పుస్తకాలు చదవాలి?**

చిన్నతనంలో నాకు తెలిసిన వారెందరో డిటెక్టివ్ పుస్తకాలు చదివేవారు. నిజం చెప్పాలంటే అలాంటి వారెందరో నేడు సమాజంలో వివిధ రంగాల్లో నాయకత్వ స్థానాల్లో ఉన్నారు. అప్పట్లో డిటెక్టివ్ పుస్తకాలు వారిలో పఠనాభిలాషను పెంచాయి. ఆ తరువాత వారు తాము ఎలాంటి పుస్తకాలు చదవాలో తెలుసుకోగలిగారు. అలాంటి పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పుస్తకం చదవడం ఓ వ్యసనం లాంటిది. అలాంటి వ్యసనం ఉన్న వారికి మంచి పుస్తకాలను అందించగలిగితే వారు మార్గదర్శకులుగా మారుతారు. ఆ దిశలో మనం కృషి చేయాల్సి ఉంది. పుస్తకాలు జీవితాన్ని మార్చివేస్తాయి అనేది

అగ్గువ అయితే అంగడికి వస్తుంది.

చాలావరకు వాస్తవం. ఇవాళ ఉపాధికోసం మాత్రమే పుస్తక పఠనం జరుగుతోంది. మానవ సంబంధాలు, సంస్కృతి లాంటి అనేక అంశాలపై పుస్తకాలు చదవడం లేదు. కవిత్వం చదివే వారి సంఖ్య తగ్గింది. ఎంతో చిన్నగా ప్రారంభించిన తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఇప్పుడు తెలంగాణ ఉద్యమ చరిత్రకు ఓ చిరునామాగా మారింది. ఈ అంశంపై పరిశోధన చేస్తున్న వారు, ఆసక్తి ఉన్న ఎందరో టీఆర్‌సికి వస్తున్నారు.

**పుస్తకపఠనంపై ఆసక్తి పెంచాలి**

పుస్తకాలు చదివే ఆకాంక్షను కల్పించాల్సిన అధ్యాపకులకే చదివే అలవాటు తగ్గిపోతున్న ఈ రోజుల్లో పుస్తకాలు చదివే అలవాటు ఇక ఏ విధంగా వస్తుంది? విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనే జిజ్ఞాస తగ్గిపోతోంది. పుస్తక పఠనంపై అవగాహన విద్యార్థులకు లేకపోవటానికి అధ్యాపకులే కారణం. చదివె జిజ్ఞాస ఎలా రగిలించాలి అనేది మనందరం ఆలోచించాలి. పాఠ్యపుస్తకాల్లోనూ ఇందుకు బాట వేయాలి. ఉదాహరణకు ఒక పాఠం కింద దానికి సంబంధించి ఇతరత్రా చదవతగ్గ పుస్తకాలు అని కొన్ని పుస్తకాల జాబితా ఇచ్చి, అలాంటి పుస్తకాలు పాఠశాలల లైబ్రరీల్లో ఉంచితే ఆసక్తి ఉన్న కొందరు విద్యార్థులైనా వాటిని చదువుతారు. రేపటి తెలంగాణ సమాజానికి వారే మార్గ దర్శకులవుతారు. పిల్లలు ఎన్ని పుస్తకాలు చదివారు అనేది పరీక్షించాలి. పరీక్షల్లో వాటిపైన ప్రశ్నలు వేయాలి. అప్పుడే పిల్లలు పుస్తకాలు చదవగలరు. స్కూల్‌లో పుస్తకం చదవలేని పరిస్థితుల్లో ఉన్నారు. దీనికి కారణం ప్రాక్టీస్ లేకపోవడం. పుస్తకాలు అంటే రాయడం, అమ్మడం కాదు. వారు చదివేలా చేయటం. ఇది అందరి బాధ్యత. లైబ్రరీలు ఉపయోగించుకోవటం లేదు. ఇలాంటి పరిస్థితి మారేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలి. ఈ సంస్థలని ఆ దిశలో నడిపించాలి.

**పుస్తక ప్రదర్శనలను ప్రోత్సహిద్దాం!**

హైదరాబాద్, ఇతర తెలంగాణ జిల్లాలతో పాటుగా జాతీయ, అంతర్జాతీయ మేళాల్లో మన తెలంగాణ పుస్తకాలు చాలా తక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారణం అరవై ఏళ్ళ పరాయి పాలన. ఇప్పుడు మన స్వరాష్ట్రం వచ్చింది కాబట్టి మనకు సంబంధించిన ప్రతి అంశంలోనూ విరివిగా రచనలు వచ్చేలా చూడాలి. తెలంగాణ విశ్వవిద్యాలయాలు, తెలంగాణ భాష, సాంస్కృతిక సంస్థలు ఇందుకు చొరవ తీసుకోవాలి. కవిత్వం, సామాజిక అంశాలు, చరిత్ర, సంస్కృతి ... ఎంచుకునే అంశం ఏదైనా సరే.. అది తెలంగాణ ఉట్టిపడేలా ఉండాలి. నేషనల్ బుక్ ట్రస్ట్ తరఫున పుస్తక ప్రదర్శనలను మన గ్రామంలో లేదా స్కూల్‌లో ఏర్పాటు చేసేందుకు వీలుంది. ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలి. స్వచ్ఛంద సంస్థలు, పబ్లిషర్స్ ముందుకు వస్తే అలా ఏర్పాటు చేసే బుక్ ఫెయిర్‌కి ఆర్థిక సహాయాన్ని చేసేందుకు కూడా ఎన్‌బీటీ లాంటి సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. పుస్తకం సామాన్యుని దగ్గరకు చేరేలా ఉండాలి. ఎంచుకునే అంశం, చెప్పే విధానం, దాని ధర.. అలా గనుక ఉంటే దాన్ని తప్పకుండా ఆదరిస్తారు. నేను కూడా హైదరాబాద్‌తో సహా దేశవిదేశాల్లో ఎన్నో బుక్ ఫెయిర్‌లలో

**తెలంగాణ విశ్వవిద్యాలయాలు, తెలంగాణ భాష, సాంస్కృతిక సంస్థలు ఇందుకు చొరవ తీసుకోవాలి. కవిత్వం, సామాజిక అంశాలు, చరిత్ర, సంస్కృతి.. ఎంచుకునే అంశం ఏదైనా సరే.. అది తెలంగాణ ఉట్టిపడేలా ఉండాలి. నేషనల్ బుక్ ట్రస్ట్ తరఫున పుస్తక ప్రదర్శనలను మన గ్రామంలో లేదా స్కూల్‌లో ఏర్పాటు చేసేందుకు వీలుంది. ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలి.**

పుస్తకాలు చూసి కొన్నవాడినే.

బుక్‌ఫెయిర్ అనేది అందరికీ ఒక గొప్ప అవకాశం. పఠనాసక్తి తగ్గిపోతున్న ఈ రోజుల్లో పుస్తకం మన చేతిలో ఉందంటే ఒక శక్తి మనకు తోడుగా ఉన్నట్లుగా ఉంటుంది. ఒక రచయిత తన జీవిత కాలం అంతా కష్టపడి ఎంతో శాస్త్రీయ, సామాజిక విజ్ఞానాన్ని సాధించి దాన్ని ఒక గ్రంథ రూపంలో మనకు అందిస్తున్నప్పుడు అందులోని అంశాల్ని కొన్ని గంటల్లోనే మనం సంపాదించగలం. అంతటి అద్భుత అవకాశాన్ని పుస్తకం మనకు అందిస్తోంది. మనం ఏ రంగానికి చెందిన వారం అయినా కావచ్చు... అందరికి ఒకచోటకి వెళ్ళి పుస్తకాలు కొనే అవకాశం రాదు. అలాంటి అవకాశాన్ని పుస్తక ప్రదర్శనలు అందిస్తాయి. అందుకే పుస్తక ప్రదర్శనల నిర్వహణను ప్రోత్సహించాలి. వాటిని సందర్శించి పుస్తకాలు కొనడాన్ని ప్రజలకు మరీ ముఖ్యంగా విద్యార్థులకు అలవాటు చేయాలి.

**మనపుస్తకాలకు పట్టం కట్టాలి**

పుస్తకం తెలంగాణ సంస్కృతిని పునరుజ్జీవింపజేసింది. తెలంగాణ సమాజ సంస్కృతి గమనాన్ని నిర్దేశించింది. ఇక పుస్తకాల ప్రచురణ విషయానికి వస్తే ఇందులోనూ ఎన్నో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వపరంగా ముద్రితమయ్యే పుస్తకాల కాంట్రాక్టులను స్థానిక తెలంగాణ సంస్థలకే అందించాలి. తెలంగాణ మూలాలు, తెలంగాణవాసుల ఆధిక్యం ఉన్న సంస్థలకే వాటిని ఇవ్వాలి. ప్రచురణల విషయంలో గమనించాల్సిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. రచయితలే పుస్తకాలను పబ్లిష్ చేసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. రచయిత రాయడం పైనే దృష్టి పెట్టేలా ఉండాలి తప్పితే ప్రింటింగ్, పంపిణీ లాంటి అంశాలను కూడా పట్టించుకోవాల్సిన పరిస్థితి ఉండకూడదు. అది రచయిత సృజనాత్మకతను దెబ్బ తీస్తుంది. వారి శక్తి సామర్థ్యాలకు పరిధులు ఏర్పరుస్తుంది. పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసే సంప్రదాయానికి క్రమంగా స్వస్తి పలకాలి. ప్రజలు సైతం పుస్తకాలు కొనడాన్ని తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలి. ఇంట్లోకి కిరాణ కొంటున్నట్లుగా, వేసుకోవడానికి దుస్తులు కొంటున్నట్లుగా ఎంతలో వీలైతే అంతలో పుస్తకాలు కొనేందుకు సిద్ధపడాలి. ఇది తెలంగాణ వాదాన్ని పటిష్ఠం చేసేందుకు ఎంతగానో తోడ్పడుతుంది. పరాయి పాలనలో మన భాష,

అగ్గి మీద గుగ్గిలం చల్లినట్లు

సంస్కృతి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి ఆందోళన నుంచే తెలంగాణ ఏర్పడింది. స్వరాష్ట్ర సాధన నేపథ్యంలో మన భాష, సంస్కృతి అభివృద్ధి చేసుకోవటానికి పుస్తక పఠనం చేయాలి. అందరం ఆ దిశలో కలిసి ముందుకు సాగాలి.

**మన భాషలో రచనలు రావాలి**

ప్రజలు ఎలాంటి పుస్తకాలు ఎక్కువగా కొంటున్నారు అనే సర్వే చేయాల్సిన అవసరం ఉంది. పిల్లల పుస్తకాల్లో ఎక్కువగా ఇంగ్లీష్ పుస్తకాలే అమ్ముడుపోతున్నాయి. మన రాష్ట్రంలో ఎందుకు మన భాషలో పుస్తకాలు ప్రచురించటంలేదు.. చదవటం లేదు.. కొనటం లేదు...అనే విషయాన్ని ఆలోచించాలి. తెలంగాణలో వందల ఏళ్ళుగా ఉర్దూ ద్వారా తెలంగాణ భాషను చంపారు అంటున్నారు. కానీ అది నిజం కాదు. కుతుబ్‌షాహీల కాలం నుంచి అసఫ్‌జాహీ చివరి నిజాంకు ముందు కాలందాకా తెలంగాణ భాష వెలుగొందింది. ఉర్దూ సోపతితో అది మరింత బలోపేతం కూడా అయింది. చివరి నిజాం కాలంలో ఉర్దూకు అధిక ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ ఆ అంశాన్ని పాలకవర్గాల స్వభావంగానే చూడాలి. ఇప్పుడు మన స్వరాష్ట్రం ఏర్పడింది. మన భాషను మనం ప్రోత్సహించుకుందాం. పిల్లలు తెలంగాణ భాషలో చదవాలంటే ముందుగా తెలంగాణ భాషలో ఎక్కువ పుస్తకాలను రచించాలి. అది కూడా ఇప్పుడు చదువుతున్న తరం వాళ్లు రచించాలి. ఉద్యమ కాలంలో చాలామంచి సాహిత్యం మన తెలంగాణలో వచ్చింది. ఇప్పుడు మనం స్వరాష్ట్రం సాధించాం. ఇక స్వరాష్ట్ర పునర్ నిర్మాణంపై దృష్టి పెట్టాలి. పునర్ నిర్మాణ అంశాలపైన కూడా కవిత్వం, ఇతరత్రా రచనలు రావాల్సిన అవసరం ఉంది. నేడు మన భాషనే మనకు కాకుండా పోతున్న పరిస్థితి ఉంది. భాషనే నేర్పకుంటా ఉంటున్నాం. అలాంటప్పుడు చదవడం, రచనలు చేయడం ఎలా సాధ్యం? ఇవన్నీ సీరియస్‌గా ఆలోచించాలి.

**ఎలాంటి రచనలను ప్రోత్సహిద్దాం?**

నేడు పాపులర్ సాహిత్యం బాగా ప్రజాదరణ పొందుతోందని పుస్తక విక్రేతలు అంటున్నారు. పాపులర్ సాహిత్యానికి నిర్వచనం రెండు మూడేళ్ళకోసారి మారిపోతూ ఉంటోంది. ఒకప్పుడు నవలలు బాగా జనాదరణ పొందాయి. ఆ తరువాత కెరీర్ గైడెన్స్ పుస్తకాలు బాగా విక్రయమయ్యాయి. అనంతర కాలంలో ప్రముఖుల జీవిత చరిత్రలు పాపులర్ సాహిత్యంగా వచ్చాయి. మరి మన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటకం లాంటి అంశాలను కూడా అలా 'పాపులర్' చేయ వచ్చేమో ఆలోచించాలి. తెలంగాణ మట్టిమనుషులను, తెలంగాణ వీరులను వెలుగులోకి తేవాలి. తెలంగాణ ప్రముఖుల జీవిత చరిత్రలపై పుస్తకాలు రావాలి. తెలంగాణ ఉద్యమం కోసం కవులు ఏ విధంగా ఏకైక లక్ష్యంతో తమ రచనలు చేశారో, తెలంగాణ పునర్ నిర్మాణం కోసం ఇప్పుడు మళ్ళీ అలా ఒకటి కావాల్సిన అవసరం ఉంది. వేర్వేరు పాయలన్నీ ఒక్కటైనట్లుగా కవులు, రచయితలు ఒక్కటై తెలంగాణ పునర్ నిర్మాణ ఆవశ్యకతను, విధి విధానాలను ఎలుగెత్తి చాటాలి. కనీస ఐక్య కార్యాచరణను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి. సమాజం దశ, దిశను మార్చేది పుస్తకమే.



**అణగారిన వర్గాలకు చెందిన కవులు, రచయితలు పెన్నులను వడిసెలుగా చేసుకొని అక్షరాలను రాళ్ళుగా విసురుతుంటే ఆ దెబ్బకు వలసపాలకులు దూరంగా వెళ్ళిపోయారు. ఈ నేలతల్లి బిడ్డల రచనల్లో మట్టి వాసన పరిమళించింది. మట్టి మనుషులు చేసిన రచనలు మట్టిలో దాగిన మూలాల్లోకి మనల్ని తీసుకెళ్ళాయి. ఆ వర్గాల నుంచి కొత్త రచయితలు వచ్చారు.**

**ఎవరి కోసం మన రచనలు?**

ఒకనాడు స్వాతంత్ర్య ఉద్యమం ప్రజల్లో అక్షరాస్యతను, సామాజిక అవగాహనను పెంచింది. ప్రత్యేక తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం కూడా అదేపని చేసింది. ఎన్నెన్నో జాక్‌లు...మరెన్నో ప్రజాసంఘాలు...ఇవన్నీ ప్రజల్లో కల్పించిన చైతన్యం అంతా ఇంతా కాదు. అణగారిన వర్గాలకు చెందిన కవులు, రచయితలు పెన్నులను వడిసెలుగా చేసుకొని అక్షరాలను రాళ్ళుగా విసురుతుంటే ఆ దెబ్బకు వలసపాలకులు దూరంగా వెళ్ళిపోయారు. ఈ నేలతల్లి బిడ్డల రచనల్లో మట్టి వాసన పరిమళించింది. మట్టి మనుషులు చేసిన రచనలు మట్టిలో దాగిన మూలాల్లోకి మనల్ని తీసుకెళ్ళాయి. ఆ వర్గాల నుంచి కొత్త రచయితలు వచ్చారు. ఆ వర్గాల నుంచే కొత్త పాఠకులూ పుట్టు కొచ్చారు. ఆ పాఠకుల అవసరాలనూ దృష్టిలో ఉంచుకోవాలి. తెలంగాణ పునర్ నిర్మాణం లక్ష్యంగా ఒక మహోజ్వల రచన,పఠన ఉద్యమాన్ని నిర్మించాలి.

**ఎలా చేరుకుందాం?**

సమాజంలోని కింది వర్గాల కోసం పుస్తకాలు రాయాలి. అవి వారికి చేరేలా చూడాలి. పుస్తకాలు సమాజంలోకి ఎలా వెళ్ళాలో తెలుసు

అగ్గువ అయితే అందరూ కొంటారు.

కునేందుకు మనకు ఆదర్శం వట్టికోట ఆళ్వారు స్వామి. తినడానికి తిండి సరిగా లేకున్నా పల్లెపల్లెకు చేరి పుస్తకాలను అందించిన ఆయన మనకు ఆదర్శం కావాలి. ఆనాటి దుర్భర పరిస్థితులు ఇప్పుడు లేవు. బుక్ ఫెయిర్‌లు ఉన్నాయి. పుస్తకాల దుకాణాలున్నాయి. అన్నింటికీ మించి ఇంటర్నెట్ కూడా మనకు అండగా ఉంటుంది. ఆన్‌లైన్ షాపింగ్ సదుపాయాన్నీ ఇందుకు ఉపయోగించుకోవచ్చు. పుస్తకాన్ని పాఠకుల దగ్గరికి ఎలా తీసుకుపోగలం అనేది ఆలోచించే సమయం వచ్చింది. అదే సమయంలో ఎలాంటి పుస్తకాలను అందించగలం అనే అంశాన్ని కూడా ఆలోచించాలి. చిన్ననాటి నుంచే ఎలాంటి పుస్తకాలు చదవాలి అనే అంశంపై విద్యార్థులకు తగు శిక్షణ ఇవ్వాలి. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు ఇంట్లో తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు కూడా ఈ బాధ్యత చేపట్టాలి. ఏమాత్రం ఖాళీ సమయం లభ్యమైనా పుస్తకాలు చదివేలా పిల్లలను తీర్చిదిద్దాలి.


**ఎలాంటి కృషి జరగాలి?**

ఒక్కో తరం గడుస్తున్న కొద్దీ పుస్తకం చదివే ఆకాంక్ష తగ్గిపోతున్నది. పుస్తకాలు చదివే అలవాటుకు బాల్యంలోనే బీజం వేయాలి. పాఠశాలస్థాయిలోని టీచర్లు పుస్తకంపై అవగాహనకు కృషి చేయాలి. లేకుంటే మనం ఎన్ని రకాలుగా కృషి చేసిన ఫలితం రాదు. ప్రభుత్వ పరంగా కూడా కృషి జరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వచ్చిన వాళ్లందరు పుస్తకాలు చదివిన వాళ్ళే. ఉద్యమానికి ఇంతటి పటుత్వం రావటానికి కారణం పుస్తకమే. ఇదే స్ఫూర్తిని తెలంగాణ పునర్ నిర్మాణంలోనూ వినియోగించుకోవాలి. ప్రభుత్వం చెబుతున్నట్లుగా భావి తెలంగాణ బంగారు తెలంగాణ కావాలంటే, విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలి. పుస్తకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కృషి చేయాలి. విద్యార్థికి కేవలం టెక్స్ట్‌బుక్స్ కాకుండా అనేక పుస్తకాలు చదివే అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా వరకు ఉంది. తెలంగాణ తెచ్చుకున్నాం, ఇక వచ్చిన తెలంగాణ ఎలా ముందుకు తీసుకుపోవాలో ముందుతరం వాళ్ళకు ఈ పుస్తక పఠనం ద్వారానే తెలియజేయగలం. దీనిని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.

**- దక్కన్ న్యూస్**

**(తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ యం.వేదకుమార్ 'చర్చ' కార్యక్రమంలో చేసిన ప్రసంగం సారాంశం)**

# సునీల్ జనా వీర తెలంగాణ



తెలంగాణ సమాజం ఎన్నటికీ మరచిపోలేని మహనీయుడు సునీల్ జనా. తెలంగాణ సాయుధ పోరాటాన్ని తన కెమెరాతో చిత్రిక పట్టిన చరిత్రకారుడు ఆయన. స్వరాష్ట్రంలో ఆయన ఛాయాచిత్రాల ప్రదర్శన ఏర్పాటు ఒక ఉత్తేజాన్నిస్తుంది. ఈ మహనీయుడు తొలుత కోల్‌కతాలోనే స్థిరపడ్డప్పటికీ 64 ఏళ్ల వయసులో భార్యతో ఇంగ్లాండ్ వెళ్లిపోయారు. తన 96వ ఏట 21 జూన్ 2012లో ఆయన కన్ను మూశారు. భారతదేశం గర్వించదగ్గ ఛాయాచిత్రకారుల్లో సునీల్ జనా అద్వితీయులు. నలభయ్యవ దశకంలో ఈ దేశం సంతరించుకున్న అనేక మార్పుల్ని ఆయన బాధ్యతాయుతంగా చిత్రీకరించారు. 17 ఏప్రిల్ 1918న అస్సాంలోని దిబ్రూ నగర్లో జన్మించిన సునీల్ జనా కోల్‌కతాలో ఇంగ్లీష్ సాహిత్యం చదివారు. ఫొటోగ్రఫీని మాత్రం సొంతంగానే అభ్యసించారు. వామపక్ష రాజకీయాలతో ప్రభావితమైన ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉంటూ ఒక గొప్ప సాంస్కృతిక యోధుడి పాత్రను వహించడం మన అదృష్టం. అంతెందుకు? మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఎంతో సన్నిహితంగా చిత్రీకరించింది ఈ మహనుభావుడే. స్వాతంత్ర్యానికి ముందర తలెత్తిన మతకల్లోలాలనూ తన కెమెరాలో బంధించారు. అంతకుముందు బెంగాల్లో తలెత్తిన కరువు కాటకాలను, వలసలను అత్యంత బాధ్యతాయుతంగా పదిల పరిచారు. ఒక్కమాటలో మన దేశ చరిత్ర, కళ, సాంస్కృతిక రంగాల్లో లోతైన అధ్యయనానికి ఉపకరించే సునీల్ జనా ఛాయాచిత్రాలు భవిష్యత్ తరాలకు గొప్ప కానుక. మన దేశం స్వాతంత్ర్యానంతరం సంతరించుకున్న మార్పుల్ని కూడా జనా ఛాయాచిత్రణం చేశారు. అభివద్ధికి సూచికలుగా మారిన అనేక పరిశ్రమల ఫొటోలనూ తీశారు. మరో వంక అభివద్ధి ఫలాలు ఎరగని గిరిజనులను, వారి సహజసిద్ధమైన అమాయకత్వాన్ని ఎంతో హృద్యంగా కెమెరాలో బంధించారు. అలాగే, మన నృత్యకారులను, సంగీత విద్వాంసులనూ చిత్రీకరిం చారు. మన దేశంలోని దేవాలయాలు, శిల్ప సంపదపై కూడా ఆయన ఛాయాచిత్రణ చేశారు.

ద

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

**తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'చర్చ' కార్యక్రమాల వీడియోలను యూట్యూబ్‌లో అప్ లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియోలను అప్ లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం. దక్కన్ టీవీలో ప్రసారమవుతున్న 'చర్చ' కార్యక్రమాలను కూడా యూట్యూబ్ దక్కన్ టీవీ చానల్‌లో చూడవచ్చు.**

అగ్నికి వాయువు తోడైనట్లు

# మహంకాళి ఉత్సవాలకు ఆద్యుడు ఎవరు..?

**తెలంగాణలోని పది జిల్లాల నుంచి తమ బంధువులను హైదరాబాద్‌కు ఆహ్వానించుకొని ప్రతి ఇంటా ఆనందంగా జరుపు కునే పండుగ లష్కర్‌బోనాలు. అనేక మంది భక్తులు మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారు. మొక్కులు తీర్చుకుంటారు. కోరికలు కోరుకుంటారు.. పోతురాజుల విన్యాసాలతో, శివుని వేషధారణలతో అంగరంగ వైభవంగా బోనాలను జరుపుకుంటారు. అమ్మవారిని దర్శించుకొని, బోనాలు సమర్పించుకుంటారు.**

**ల**ష్కర్ బోనాలు అంటే ఉమ్మడిరాష్ట్రంగా ఉన్నప్పుడు పెద్దగా గుర్తింపు లేదు. రాష్ట్ర విభజన తర్వాత బోనాలపై ప్రత్యేక శ్రద్ధతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో.. లష్కర్ బోనాలు మొదలైన రోజు నుంచి చివరి రోజు వరకు భాగ్యనగరంలో సందడి నెల కొంది.. అంతేకాకుండా తెలంగాణలోని పది జిల్లాల నుంచి తమ బంధువులను హైదరాబాద్‌కు ఆహ్వానించుకొని ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకునే పండుగ లష్కర్‌బోనాలు. అనేక మంది భక్తులు మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారు. మొక్కులు తీర్చుకుంటారు. కోరికలు కోరుకుంటారు.. పోతురాజుల విన్యాసాలతో, శివుని వేషధారణలతో అంగరంగవైభవంగా ఈ లష్కర్ బోనాలను జరుపుకుంటారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, బోనాలు సమర్పించుకుంటారు. అసలు ఈ లష్కర్ బోనాలకు ఈ పేరు ఎలా వచ్చింది..? మన హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలలో మహంకాళి జాతర ఎట్లా భాగమైంది..? తెలంగాణ ప్రజలకు ఆ భాగ్యం కల్పించిన మహనీయుడు ఎవరు..?

ఆ మహనీయుడు సురిటి అప్పయ్య ముదిరాజ్. నేడు మహా తల్లిని దర్శించుకొంటున్న వారు సురటి అప్పయ్య ముదిరాజ్ గురించి కూడా తెలుసుకోవాలి. లష్కర్‌లో ఉన్న ఒకానొక సామాన్య కుటుంబంలో జన్మించిన సురిటి అప్పయ్య ముదిరాజ్ కొంచెం అక్షరజ్ఞానంతో బ్రిటిష్ ఆర్మీలో చేరాడు. 1803లో బర్మా, బ్రిటిష్‌ల మధ్య యుద్ధం జరిగింది. ఆ సమయంలో బ్రిటీష్ సైన్యంలోని కొందరిని సికింద్రాబాద్ నుంచి మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ పట్నానికి తరలించారు. వారిలో సిపాయి అప్పయ్య కూడా ఉన్నారు. అప్పట్లో ఉజ్జయినీలో కలరా వ్యాధి సోకి అనేక మంది చనిపోతున్నారు. భయకంపితులైన జనాలలో మిలిటరీ బ్యారక్‌లో వున్న అధికారులు, సిపాయిలు కూడా ఉన్నారు. భక్తి విశ్వాసం మెండుగా వున్న సిపాయి అప్పయ్య ముదిరాజ్ ఉజ్జయినీ మహంకాళి మాతను 'తల్లీ ! ఈ మారణ కాండ నుంచి మానవులను రక్షించు!... నీకు ఘనంగా మొక్కులు చెల్లించుకుంటా'... అంటూ వేడుకున్నాడు. ఆ విధంగా ముదిరాజు తన కోసం కాదు, పూర్తి సమాజ రక్షణకు అమ్మను ప్రార్థించాడు. ఆ కోరిక నెరవేరడంతో అప్పయ్య అమ్మగారిని దర్శించుకొని ఘనంగా పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నాడని చెబుతారు. ఈ మహాతల్లికి లష్కర్‌లో గుడి నిర్మించాలని ఆయన అక్కడే ఆ ఉజ్జయినీ మాత మందిరంలోనే సంకల్పం చేసుకున్నాడు.

అమ్మవారి ప్రతిమను అప్పయ్య తానే స్వయంగా కలప కళాకారుడై చెక్కి తన అసామాన్యమైన భక్తిశ్రద్ధలను చాటుకున్నాడు. 1815వ సంవత్సరంలో ఇప్పుడు భక్తులు ఆరాధిస్తున్న పుణ్య స్థలంలో తాను చెక్కిన కలప దేవతను ప్రతిష్ఠించిందు సురిటి అప్పయ్య ముదిరాజ్. నాటి నుంచి నిత్య పూజలతో విరాజిల్లుతూ 'లష్కర్ బోనాల' పేర జన హృదయంలో నిలిచింది సికింద్రాబాద్‌లో కొలువైన ఉజ్జయిని మహంకాళి మాత. అమ్మవారి నిత్యారాధన సంవత్సరంలో ఒకసారే అషాఢ మాసంలో జరుగుతుంది. ఆ ఉత్సవమే బోనాల జాతర. 1815 నుంచి 1864 వరకు అమ్మవారు అదే కలప విగ్రహానికే నిత్య పూజలందుకున్నారు. ఉత్సవాలు, ఊరేగింపులు, జాతరలు అన్ని వైభవంగా జరిగినాయి. 1864లో కలప విగ్రహం స్థానంలో సంప్రదాయ పద్ధతిలో శిలావిగ్రహం ప్రతిష్ఠించారు. నేటికి 151 సంవత్సరాల నుంచి నిత్య పూజలు జరుగుతున్నాయి. ఇప్పుడు ఆలయ ధర్మకర్తగా సురిటి కామేష్ ముదిరాజ్ కొనసాగుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అమ్మవారి ఊరేగింపు మొదలుకొని ఘటోత్సవం, బోనాలు, రంగం, బలి, గావు, ఘటం వీడ్కోలు మొదలైన పర్వాలు క్రమపద్ధతిలో సాగుతాయి. కులాలుగా విభజించబడిన హిందూ సమాజాన్ని, ప్రత్యేకించి శ్రామికవర్గాలైన శూద్రులను, అతిశూద్రులను ఈ వేడుకలోని పనుల విభజనలో మమేకం చేసి కలిపి నడిపించాడు అప్పయ్య ముదిరాజ్. అతిశూద్ర కన్యను అమ్మవారి ఉపాసకురాలిని చేసి, అమ్మ ప్రతిరూపంగా మాతంగ కన్యగా రంగ మెక్కించి భవిష్యవాణి సమాజానికి వినిపించారు అప్పయ్య ముదిరాజ్. అప్పటి నుంచి నేటివరకు ఈ భవిష్యవాణి ముదిరాజ్ వంశీకులు సమాజానికి వినిపిస్తునే ఉన్నారు.

లక్షల మంది పాల్గొనే ఈ జాతర ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సాగుతాయి. పని విభజనతో అన్ని కులాలు మమేకమై తమ కులదైవంగా అమ్మవారిని కొలుస్తూ వస్తున్నారు.

ఒక వ్యక్తి ఈ విధంగా ప్రారంభించిన వేడుకలు నేడు భాగ్యనగరానికే తలమానికంగా నిలిచాయి.

నేడు హైదరాబాద్ అంటే గుర్తుకు వచ్చే అంశాల్లో ఉజ్జయిని మహంకాళి బోనాలు కూడా ఉంటాయంటే అతిశయోక్తి కాదు.

- దక్కన్ న్యూస్ ద

అగ్నిలో ఆజ్యం పోసినట్లు

తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములమవుదాం!

**తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో**
**ప్రజల అజెండాను రూపొందిద్దాం**
**ప్రభుత్వ కార్యాచరణలో**
**ప్రజల అజెండాను భాగం చేద్దాం**

**ఇప్పటి వరకూ చర్చించిన అంశాలు:**

తెలంగాణలో విద్యుత్ సమస్యలు - పరిష్కారాలు
తెలంగాణ రాష్ట్రంలో బాలల హక్కులు - చట్టాలు
న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధులతో ముఖాముఖి
ఉమ్మడి హైకోర్టు విభజన
ఎంపీ వినోద్‌కుమార్‌తో ముఖాముఖి
పుస్తకాలు - సమాజం - హైదరాబాద్ బుక్ సొసైటీ

... ఇంకా మరెన్నో!

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కల నెరవేరింది. అక్కడితోనే మన లక్ష్య సాధన ఆగిపోకూడదు. తెలంగాణ పునర్ నిర్మాణం మన లక్ష్యం కావాలి. ఈ పునర్ నిర్మాణం ఎలా ఉండాలి, ఎలా జరగాలి, సమాజం లోని విభిన్న వర్గాలకు ఇందులో ఎలా ప్రాతినిధ్యం కల్పించాలి లాంటి అంశాలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ పునర్ నిర్మాణానికి దిశానిర్దేశం చేసేలా ప్రతీ వారం ఒక అంశంపై ఆయా రంగాల్లో నిపుణులతో కలసి చర్చిద్దాం. ప్రజల అజెండాను రూపొందిద్దాం. ప్రభుత్వ అజెండాలో అది భాగమయ్యేలా చూద్దాం. ఆ దిశలో సాగే చర్చలో పాల్గొనేందుకు మీకిదే మా ఆహ్వానం.

టి.ఆర్.సి
**చర్చ**
TRC CHARCHA

**ప్రతి శనివారం సా॥ 5 గం॥ల 30 ని॥లకు**
**ఒక్కో వారం.. ఒక్కో అంశం**

**రండి! చర్చిద్దాం...**

TELANGANA RESOURCE CENTRE

**"చంద్రం" 490, స్ట్రీట్ నం.12,**
**హిమాయత్ నగర్, హైదరాబాద్ - 500 029.**
**ఫోన్: 9030626288 ఫ్యాక్స్ : 040-27635644**

E-mail: trchyd@gmail.com
website : www.trchyd.org

# ఎవరేమన్నారు?

☞ ప్రజా ఒత్తిళ్ళతోనే భూసేకరణపై మోదీ వెనక్కు తగ్గారు
– పాట్నా స్వాభిమాన్ ర్యాలీలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ

☞ సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించాలి. రాజకీయమో, ప్రజాసంక్షేమమో ప్రధాని తేల్చుకోవాలి.నీటి కష్టాలకు చంద్రబాబు వైఫల్యమే కారణం
– ఎంపీ కవిత

☞ ఇతర దేశాల్లో ఉన్న తెలంగాణకు చెందిన వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం
– కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ

☞ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్రం సానుకూలంగా ఉంది. ఆ డిమాండ్‌ను నెరవేర్చేందుకు మార్గాలను అన్వేషిస్తోంది. తొమ్మిది రాష్ట్రాలు ఈ హోదా కోరుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇస్తాం – కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు

☞ నంబర్ వన్ రాజధానిని అమరావతిలో కడతామంటూ ఏపీ సీఎం చంద్రబాబు మాయమాటలు చెప్పి రైతుల నుంచి విలువైన భూములు లాక్కుంటున్నారు – సీపీఎం ఏపీ కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వై.వేంకటేశ్వర రావు

☞ ప్రాజెక్టుల విషయంలో ప్రస్తుతం ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు తాము పదేండ్లు అధికారంలో ఉన్న కాలంలో బ్యారేజీలను ఎందుకు నిర్మించలేదు?ప్రాజెక్టుల విషయంలో కమీషన్లపై ఎవరు శ్రద్ధ చూపారో కాంగ్రెస్ నాయకులకు తెలియదా ?
– ఎంపీ వినోద్ కుమార్

☞ ప్రాజెక్టుల రీడిజైన్‌తో రాష్ట్రం సస్యశ్యామలం కానుంది. ప్రాణహిత, పెన్‌గంగా, ఇంద్రావతి నదుల నీటిని వినియోగించుకునేందుకు డిజైన్ మారుస్తున్నాం. తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టున్నీ పూర్తి చేసి ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు అందిస్తాం
– ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి

## విభజన వివాదాలు

### టీఎస్‌పీఎస్‌సీకి 2, 3 అంతస్తులు

➲ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ), ఏపీపీఎస్‌–సీల మధ్య నెలకొన్న కార్యాలయాల వివాదం సద్దుమణిగింది. ఐదు అంతస్తులున్న ప్రతిభా భవన్‌లో మొదటి అంతస్తు రెండు కమిషన్ల పార్కింగ్‌కు చెందగా, టీఎస్‌పీఎస్‌సీకి 2,3 అంతస్తులు, ఏపీపీఎస్‌–సీకి 4,5 అంతస్తులు చెందుతాయి. ఈ మేరకు కార్యాలయాల సర్దుబాటు పూర్తయింది. ఏపీ ఉద్యోగులు టీఎస్‌పీఎస్‌సీకి కేటాయించిన చాంబర్లలోకి అక్రమంగా చొరబడడంతో వివాదం మొదలైన సంగతి తెలిసిందే.

ద

అగ్నిలో మిడత పడ్డట్లు

# మరోసారి గ్రంథాలయ ఉద్యమం

## లైబ్రరీ సెస్ సద్వినియోగంతో ఎన్నో ప్రయోజనాలు




**చర్చ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ సంపాదకులు పొత్తూరి వేంకటేశ్వర రావు. చిత్రంలో ప్రొ॥ లక్ష్మణ్ రావు, సుధాకర్ గౌడ్**

**తె**లంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే చర్చా కార్యక్రమంలో భాగంగా 164వ చర్చగా 'తెలంగాణలో పౌర గ్రంథాలయాలు-రెండో గ్రంథాలయ ఉద్యమ ఆవశ్యకత' అనే అంశం పై చర్చాకార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంపాదకులు పొత్తూరి వేంకటేశ్వర రావు, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, బి.ఎస్ రాములు, రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు (డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఓయూ), స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్ శ్రీనివాసరావు తదితరులు ప్రధాన వక్తలుగా హాజరయ్యారు. లైబ్రరీల స్థాపనకు ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడం, ప్రజల భాగస్వామ్యం పెంచడం, లైబ్రరీ సెస్ సద్వినియోగం అయ్యేలా చూడడం లాంటి అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. సుధాకర్ గౌడ్ (బ్రిటిష్ కౌన్సిల్ లైబ్రరీ పూర్వ అధిపతి) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. టీఆర్‌సీ చైర్మన్ ఎం. వేద కుమార్, పి.వి.రాజేశ్వరరావు,టి.గోపాలరావు, సిహెచ్.నారాయణ, బాలరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**లైబ్రరీల కన్నా వైన్ దుకాణాలే అధికం:**

**బ్రిటిష్ కౌన్సిల్ లైబ్రరీ పూర్వ అధిపతి సుధాకర్ గౌడ్**

మిషన్ కాకతీయ అంటున్నాం.. చెరువులను మళ్ళీ పునరుద్ధరించాలని, తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాలని. ఇప్పుడు అంతా గొలుసుకట్టు చెరువుల గురించి మాట్లాడుతున్నారు. అదే విధంగా 1940 ప్రాంతంలో వచ్చిన తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రంథాలయ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. మిషన్ కాకతీయ తరహాలో మిషన్ లైబ్రరీస్ వంటి కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇన్నేళ్ళుగా ఈ రంగానికి జరిగిన అన్యాయాన్ని పక్కన బెడితే, ఇప్పుడు ఉన్నది తెలంగాణ ప్రభుత్వం కాబట్టి, ఈ అన్యాయాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. అప్పట్లో ఎంతో మంది ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. సుమారుగా 60 ఏళ్ళుగా తెలంగాణ తన అస్తిత్వ ఉనికి కోసం పోరాటం చేస్తూనే ఉంది. ఒకప్పుడు ముస్లిం పాలకులతో, ఆ తరువాత ఆంధ్ర పాలకవర్గాలతో. ఇప్పుడు తెలంగాణ వచ్చింది కాబట్టి ఈ లైబ్రరీలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది. 1920 ప్రాంతాల్లో ఈ ఉద్యమానికి పునాది పడింది. ఆ తరువాత పదేళ్ళలో సంఘటితమైంది. తెలంగాణలో నల్గొండ, వరంగల్, ఖమ్మంలో ఇది బాగా చోటు చేసుకుంది. 1950-80 మధ్య కాలంలో బాగా విస్తరణ చోటు చేసుకుంది. 1950లలో హైదరాబాద్ స్టేట్ పబ్లిక్ లైబ్రరీలకు బాగా పేరొందింది. సంబంధిత చట్టం తీసుకువచ్చిన రాష్ట్రాల్లో రెండవదిగా నిలిచింది. తెలంగాణలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ లైబ్రరీ, వరంగల్, నిజామాబాద్‌లలో రెండు రీజనల్ లైబ్రరీలు, తొమ్మిది జిల్లా లైబ్రరీ, 562 బ్రాంచ్ లైబ్రరీలు, 165

ఆగ్ని శేషం, రుణశేషం, శత్రుశేషం, వ్రణశేషం ఉంచరాదు.

విలేజ్ లైబ్రరీలు ఉన్నాయి. జనాభా దృష్ట్యా చూస్తే ఇవెంతో తక్కువ. వీటి కంటే కూడా వైన్ దుకాణాల సంఖ్యనే అధికం. నేడు రాష్ట్రంలో మూడు వేల దుకాణాలు, రెండు వేల బార్ల వరకూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో లైబ్రరీల విస్తరణకు బాగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. సిటీ మొత్తానికి 65 లైబ్రరీలు ఉన్నాయి. వీటిల్లో మౌలిక వసతులు అధ్వాన్నం. ఇంటర్నెట్ అనేది తక్షణ రెఫరెన్స్ కోసమే. పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే విజ్ఞానం పెంచుకోవచ్చు. చట్టం ప్రకారం, ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి 8 పైసలు లైబ్రరీ సెస్‌గా ఇవ్వాలి. 2003 నుంచి 2013 నుంచి ఎంత ప్రాపర్టీ టాక్స్ కలెక్ట్ చేశారు, ఎంత సెస్ చెల్లించారు అని ఎంసిహెచ్‌ను అడిగితే, 2006 నుంచి 2013 వరకు సమాచారం అందిస్తామన్నారు. ఆ లెక్కల ప్రకారం రూ. 330 కోట్లు సెస్‌గా రావాల్సి ఉంది. చెల్లించింది రూ.38 కోట్లు మాత్రమే. అంటే ఇంకా రూ.300 కోట్లు లైబ్రరీ శాఖకు రావాల్సి ఉంది. ఆ మొత్తం వస్తే ఎంతో చక్కగా పలు లైబ్రరీలను నిర్వహించుకోవచ్చు. వరంగల్, కరీంనగర్‌లాంటి వాటిల్లో సెస్ కింద ఏటా రూ.20 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంటుంది. ఆ మొత్తం సరిగా వసూలు చేసి సద్వినియోగం చేసుకోవాలి. స్థానిక సంస్థల పాలక వర్గాల నుంచి ఈ మొత్తాలను రాబట్టాల్సి ఉంది.

**నీవి రెండు... నావి రెండు! :**

**ప్రముఖ సంపాదకులు పొత్తూరి వేంకటేశ్వరరావు**

ఒక మంచి విషయాన్ని చర్చకు తీసుకున్నారు. ఇటీవలి కాలంలో పౌర గ్రంథాలయాల గురించి మాట్లాడేవారే కానరావడంలేదు. ఇంటర్నెట్ మహిమ కావచ్చు. కానీ, నాడూ, నేడూ వాటి విలువ వాటికి ఉంది. ఇప్పుడు ఉంది. ఇక ముందూ ఉంటుంది. ఉపయోగించుకోవడం చేతగావాలే గానీ... ఏ రాష్ట్రానికైనా, దేశానికైనా, జాతికైనా దాన్ని మించిన సంపద లేదు. తెలంగాణలో గ్రంథాలయోద్యమం హైదరాబాద్ విమోచనలో భాగంగా వచ్చింది. అప్పట్లో హైదరాబాద్‌లో స్టేట్‌లో పత్రిక నడపాలన్నా, ముద్రణ సంస్థ పెట్టుకోవాలన్నా పలు రకాల ఆంక్షలు ఉండేవి. అనుమతులు వచ్చేవి కావు. అలాంటి పరిస్థితుల్లో చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు నిజాం పాలన నుంచి విముక్తి పొందారు. ఆ తరువాత ప్రత్యేక రాష్ట్రం కూడా సాధించుకున్నారు. తెలంగాణ పునర్‌నిర్మాణ కార్యక్రమంలో గ్రంథాలయ సముద్ధరణను కూడా భాగం చేయాలి. అలా భాగం కావాలని కోరుకునే వారిలో నేనూ ఒకడిని. నేడు అంతా కూడా తమకు కావాల్సిన సమాచారం కోసం ఇంటర్నెట్‌పై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రంథాలయాల గురించి మాట్లాడేవారే కరువయ్యారు. తెలంగాణ ఉద్యమం ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది. నేడు మొదటి సారిగా రూ.300 కోట్ల సెస్ ఏమైపోయిందని ప్రశ్నించే వారు కనిపిస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వమే.. ప్రజలు ప్రజలే. ప్రజలు తమకు కావాల్సిన వాటిని అడగాలి. డిమాండ్ చేయాలి. వాటిని సాధించుకునేందుకు పోరాటం చేయాలి. ఆయా మొత్తాలను రాబట్టాలి. గ్రంథాలయాలకు పుస్తకాలు సేకరించే దగ్గరి నుంచి ఇతంత్రాగా అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని సంస్కరించాల్సిన అవసరం ఉంది.

> **పైరవీలు చేసుకొని జిల్లా, రాష్ట్రస్థాయిల్లో చైర్మన్‌లు అవుతున్నారు. అసలు వారేం చేస్తున్నారు? ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. రాజకీయ నాయకులకు ఈ పదవులు ఇవ్వవద్దు. ఇది చాలా పెద్ద తప్పు. అణా గ్రంథమాల, విజ్ఞాన చంద్రిక గ్రంథమాల, లాంటివి అప్పట్లో ఎంతో సేవ చేశాయి. గ్రంథాలయ ఉద్యమం అప్పట్లో ఉద్యమం తరహాలోనే జరిగింది.**

నేను ఒక పత్రికకు సంపాదకుడిగా ఉన్న సమయంలో నన్ను గ్రంథాలయ సెలెక్షన్ కమిటీ మెంబర్‌గా నియమించారు. ఒకసారి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏయే పుస్తకాలను కొనాలన్న అంశం చర్చకు వచ్చింది. ఒక సభ్యుడు 'నావి రెండు' అన్నారు. పెద్ద స్కాలర్ ఆయన. మరో సభ్యుడు 'నావి రెండు' అన్నారు. ఆయన కూడా ప్రముఖుడే. ఇలా ఇద్దరు, ముగ్గురు చెప్పారు. ఈ సమావేశానికి గ్రంథాలయ శాఖ మంత్రి కూడా వచ్చారు. ఆమె ఈ ఎంపిక తీరు ఆశ్చర్యపోయారు. ఎంపిక ఇలా జరుగుతుందని ముందుగా నాకెందుకు చెప్ప లేదు... నేనూ ఓ రెండు రాసుకొచ్చి చెబుతుంటి...అన్నారు. ఈ విధంగా పుస్తకాల ఎంపిక జరిగితే ఇక గ్రంథాలయాలు ఎప్పుడు బాగుపడుతాయి. వెంటనే నేను మీటింగ్ నుంచి బయపడి, ఆఫీస్‌కు వెళ్ళి రాజీనామా లేఖ పంపించాను. కమిటీ ఉన్నది పంచుకునేందుకా... అన్ని చోట్లా ఇదే పరిస్థితి ఉంది.

పైరవీలు చేసుకొని జిల్లా, రాష్ట్రస్థాయిల్లో చైర్మన్‌లు అవుతున్నారు. అసలు వారేం చేస్తున్నారు? ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. రాజకీయ నాయకులకు ఈ పదవులు ఇవ్వవద్దు. ఇది చాలా పెద్ద తప్పు. అణా గ్రంథమాల, విజ్ఞాన చంద్రిక గ్రంథమాల లాంటివి అప్పట్లో ఎంతో సేవ చేశాయి. గ్రంథాలయ ఉద్యమం అప్పట్లో ఉద్యమం తరహాలోనే జరిగింది. కొమర్రాజు లక్ష్మణ రావు పంతులు, కోదాడ నారాయణ రావు లాంటి వారెందరో ఇందులో పని చేశారు. తేనెటీగ పువ్వు పువ్వు నుంచి మకరందం సేకరించినట్లు వారు లైబ్రరీలు ఏర్పాటు చేసి ఎన్నో పుస్తకాలు సమకూర్చారు. అప్పట్లో కృష్ణదేవరాయాంధ్రా భాషా నిలయంలో సమావేశాలు జరుపుకునే వాళ్ళం. ఎంతో గొప్ప గ్రంథాలయమది. భారతి సంచికలు అక్కడ ఉన్నాయి. నేను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్నప్పుడు వాటిని డిజిటలైజ్ చేయించాను. మన పత్రికలకు, గ్రంథాలకు ఘన చరిత్ర ఉంది. దాన్ని కాపాడుకోవాలి. అందుకు ప్రశ్నించే తత్వం కావాలి. ఇప్పుడు డిమాండ్ చేద్దాం. నేనూ గొంతు కలుపుతాను. నేడు టెక్నాలజీ మన లైబ్రరీ వ్యవస్థను ఎంతో ప్రభావితం చేసింది. ఉదాహరణకు ఒకప్పుడు లాయర్ల వద్ద, జడ్జీల వద్ద ఎన్నో పుస్తకాలు ఉండేవి. ఇప్పుడలా కాదు.. కంప్యూటర్, ఇంటర్నెట్ ఉంటే చా

లు. పనయిపోతోంది. న్యాయవాది ఇంటర్నెట్ చూసి కోట్ చేస్తాడు. న్యాయమూర్తి కూడా ఇంటర్నెట్‌లో చూసి రెఫర్ చేస్తాడు. ఇప్పుడు డిజిటలైజ్ అవసరం అధికమైపోయింది. ఎన్నో పత్రికల ప్రతులు, గ్రంథాలు కనుమరుగై పోతున్నాయి. ఇటీవలి వరకూ, హనుమకొండలో రాజ రాజనరేంద్ర భాషా నిలయం దీన స్థితిలో ఉంది. ఒక ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకం, రెండో తరగతి పుస్తకం మాత్రమే ఉండేవి. ఇప్పుడు కొంత పునరుద్ధరించారు. రెండేళ్ళ క్రితం ఒక వెయ్యి పుస్తకాలు దానికి ఇచ్చాను. గ్రంథాలయాలను నిర్మించుకోవాలి. టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. గ్రంథాలయాల్లో టెక్నాలజీని భాగం చేయాలి. తెలంగాణ అన్ని జిల్లాల్లో, గ్రామాల్లో డిజిటలైజ్డ్ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి. జనాభాకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేయాలి. నేను మీజామ్ అనే పత్రిక ప్రతుల కోసం వెతికాను. స్టేట్ లైబ్రరీలో ఒక కాపీ దొరికింది. అదెంత ముఖ్యమైంది అంటే.. హైదరాబాద్ స్టేట్ స్వతంత్రంగా ఉంటుందని నిజాం చేసిన ప్రకటన అందులో ఉంది. దాన్ని లామినేట్ చేయించాను. అదిప్పుడు ప్రెస్ అకాడమీలో ఉంది. తెలంగాణలో వచ్చిన రాజకీయ చైతన్యం ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటుతో చల్లబడకూడదు. లైబ్రరీల బాగు కోసం డిమాండ్ చేయాలి. ప్రజల్లో చైతన్యం రావాలంటే లైబ్రరీలు కావాలి. తమ హక్కుల్ని తాము సాధించుకోవాలనుకుంటే లైబ్రరీలు తోడ్పడుతాయి. ఇక్కడి నుంచి పబ్లిష్ అయ్యే పత్రికలన్నీ వాటిలో ఉంచాలి. లైబ్రరీలో ఉంచే పుస్తకాల విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నావి రెండు..నీవి రెండు అనే ధోరణి ఉండకూడదు. తెలంగాణ సంపన్న రాష్ట్రమైనా....ప్రజల వద్ద డబ్బుల్లేవు. ఇలాంటి పరిస్థితిలో లైబ్రరీలు ఎంతో ముఖ్యం. ప్రజలకు ఉపయోగపడే పుస్తకాలు ఉంచాలి. వారి విజ్ఞానాన్ని పెంచాలి. ఎన్ని లైబ్రరీలు ఉన్నాయి, ఏ దశలో ఉన్నాయి లాంటివి గమనించాలి.

**గ్రాంట్‌లను సద్వినియోగం చేసుకోవాలి : ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు**

ఒకప్పుడు పౌర గ్రంథాలయాలు ఎన్నో ఉద్యమాలకు ఎంతో తోడ్పడ్డాయి. స్థానిక సంస్థలు సెస్ జమ చేయడం లేదు. ఇప్పుడు దీన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. రాజా రామమోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ మ్యాచింగ్ గ్రాంట్ లాంటివి ఇస్తుంది. సెస్ పూర్తిగా వసూలైతే అలాంటి నిధులను పొందే అవకాశం లభిస్తుంది. పుస్తకాలు కొనేందుకు, భవన నిర్మాణాలకు, ఫర్నీచర్ కోసం దీన్ని వినియోగించుకోవచ్చు. అందుకు కొన్ని నిబంధనలుంటాయి. సెస్ రానందువల్ల లైబ్రరీలు ఏవీ కొనలేని పరిస్థితి నెలకొంది. కొనుగోళ్ళలో గతంలో కొన్ని పొరపాట్లు జరిగేవి. ఒకే పుస్తకం మొదటి ఎడిషన్, రెండో ఎడిషన్, మూడో ఎడిషన్ ... కూడా ఒకే సారి కొనేవారు. కొన్ని సార్లు ప్రచురణకర్తలు నవలల పేర్లు మార్చి అదే నవలను తిరిగి ముద్రించే వారు. వాటిని కూడా కొన్న దాఖలాలు ఉన్నాయి. ఈ విభాగంలో సిబ్బంది సరిగా లేరు. ఒకే లైబ్రేరియన్ రెండు, మూడు లైబ్రరీలు చూస్తుంటారు. కొన్ని చోట్ల వాచ్‌మన్‌లే అన్నీ చూస్తుంటారు. ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థమవుతోంది. యూనివర్సిటీ లైబ్రరీల్లోనూ ఇదే పరిస్థితి. అక్కడ ఖాళీలను భర్తీ చేయడం లేదు. దేశంలో నేషనల్ మిషన్ ఫర్ లైబ్రరీస్ కింద కొంత సాయం చేద్దామనుకున్నా అవీ అందుబాటులోకి రావడం లేదు. వివిధ సంస్థల నుంచి నిధులు పొందే అవకాశం ఉంది. నాయకులు ఈ విషయం పట్టించుకోవాలి. ఈ రోజున పోరాటం చేయకపోతే ఎంతో నష్టపోతాం. కొత్త లైబ్రరీలు ఏర్పాటు చేయడం లేదు. సిబ్బందిని నియమించడం లేదు. ఇప్పుడు ఉన్న డైరెక్టర్ కూడా పార్ట్‌టైమ్ డైరెక్టరే. అంతా దీన్ని పనిష్మెంట్ కింద భావిస్తున్నారే తప్ప ఆసక్తితో పని చేస్తున్న దాఖలాలు లేవు. ప్రతీ రెండు, మూడేళ్లలో విజ్ఞానం రెట్టింపు అవుతోంది. దాన్ని ప్రజలకు అందించాలంటే లైబ్రరీలు కావాలి. స్థానిక సమాచారం కూడా లైబ్రరీల్లో అందుబాటులో ఉండాలి. వివిధ డేటాబేస్‌లను లైబ్రరీల్లో ఉంచాలి. ప్రచురణ అయ్యే ప్రతీ పుస్తకం కొన్ని కాపీలు లైబ్రరీ విభాగానికి అందేలా చూడాలి. లైబ్రరీ నిర్వహణలో టెక్నాలజీని వినియోగించుకోవాలి. పబ్లిక్ లైబ్రరీల్లో టాయ్‌లెట్లు ఉండడం లేదు. టెక్స్ట్‌బుక్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి. నిధులు అందించేందుకు ఎమ్మెల్సీ నాగేశ్వర్ ముందుకు వచ్చినా ప్రయోజనం లేకపోయింది. దాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు.

**నేను మీజామ్ అనే పత్రిక ప్రతుల కోసం వెతికాను. స్టేట్ లైబ్రరీలో ఒక కాపీ దొరికింది. అదెంత ముఖ్యమైంది అంటే.. హైదరాబాద్ స్టేట్ స్వతంత్రంగా ఉంటుందని నిజాం చేసిన ప్రకటన అందులో ఉంది. దాన్ని లామినేట్ చేయించాను. అదిప్పుడు ప్రెస్ అకాడమీలో ఉంది. తెలంగాణలో వచ్చిన రాజకీయ చైతన్యం ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటుతో చల్లబడకూడదు. లైబ్రరీల బాగు కోసం డిమాండ్ చేయాలి. ప్రజల్లో చైతన్యం రావాలంటే లైబ్రరీలు కావాలి.**

సీడీల రూపంలో భద్రపరిచినంత మాత్రాన లాభం లేదు. వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాలి. డిజిటలైజ్ చేసింది ఎందుకు? అందరికీ అందుబాటులోకి తేవాలనే కదా.. డిజిటలైజ్ చేయడంలో, వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారిని ఈ విభాగంలోకి తీసుకురావాలి. యూకేలో అన్ని పబ్లిక్ లైబ్రరీలలో కూడా అన్ని జర్నల్స్‌ను ఉచితంగా యాక్సెస్ చేసే అవకాశం ఉంటుంది.

**తెలంగాణ సాధించిన తరువాత ... మరెన్నో విస్మరిస్తున్నాం: ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు**

ఈ చర్చా కార్యక్రమంలో రెండవ గ్రంథాలయ ఉద్యమం ఆవశ్యకత అనే అంశం నన్ను ఆకర్షించింది. తెలంగాణ పునరుజ్జీవన కాలం అంటే 1930-40 అనుకుంటే, ఒక చరిత్రను సృష్టించింది ఒక రైతాంగ చైతన్యాన్ని పెంపొందించింది, రాజకీయ విజ్ఞానానికి అది తోడ్ప

అగ్రహారం పోయిందికానీ, ఆక్టు బాగతెలిసింది.

డింది. ఒక తరానికి ముందు కాలంలో గ్రంథాలయోద్యమం ఎంతో కీలక పాత్ర వహించింది. మార్క్సిజం ప్రాచుర్యానికి కూడా తోడ్పడింది. స్వాతంత్ర్యోమానికీ ఇది తోడ్పడింది. ఇప్పుడు మనం గ్రంథాలయాలను కాపాడుకోవాలి. ముందుగా ఉన్న వాటిని పరిరక్షించుకోవాలి. కొత్తగా వాటిని ఏర్పరచుకోవాలి. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీ బాగా వచ్చింది కాబట్టి ఎలా దాన్ని ఉపయోగించుకోవాలో అలోచించాలి. అప్పట్లో గ్రంథాలయోద్యమం కోసం జీవితాలను ధారపోసిన వారు ఉన్నారు. గత 40,50 ఏళ్ళుగా సీమాంధ్ర పాలకుల చిన్న చూపు వల్ల కూడా మన లైబ్రరీలు దెబ్బ తిన్నాయి. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం లాంటి వాటిని ప్రభుత్వాలు తీసుకున్నాయి తప్పితే బాగు చేయలేదు. గ్రంథాలయాల సెస్ ఎక్కడికి పోతున్నదో చర్చించాం. ఈ సెస్‌ను ఎక్కడ, ఎలా వినియోగిస్తున్నారో చూడాలి. మధ్యతరగతి నగరవాసులెందరికో ఇంటర్నెట్ ఇంట్లో ఉంటుంది కాబట్టి మనకు లైబ్రరీల అవసరం లేకపోవచ్చు కానీ, పురాతన గ్రంథాలు, రాతప్రతుల్లో ఎంతో విజ్ఞానం ఉంది. తాళపత్రాలు, రాతప్రతులు, రాగిరేకులు, శాసనాలు.. ఇవన్నీ లైబ్రరీలకు సంబంధించిన అంశాలే. వీటన్నింటినీ డిజిటలైజ్ చేయించాలి. పారిశ్రామికవేత్తల సమస్యలు తీర్చేందుకు ఒక సెల్ ఉంటుంది గానీ ఇంత ముఖ్యమైన అంశాన్ని పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు. చెబితే నవ్వుకుంటారు... అందుకే ఇక ఎవరూ ఈ అంశాన్ని లేవనెత్తడం లేదు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో మూడు వేల మంది విద్యార్థులు ఆరుబయట కూర్చొని పోటీ పరీక్షలకు చదువుకుంటూ ఉంటారు. అంటే గ్రంథాలయాల అవసరం మరింత పెరిగింది. కళాశాలల లైబ్రరీల్లో ఆ పుస్తకాలు ఉండవు. పౌర గ్రంథాలయాల్లోనూ ఉండవు. కొన్ని లైబ్రరీల్లో విద్యార్థులకు ఇలా చదువుకునేందుకు ప్రవేశం ఉండదు. కొన్న పుస్తకాలను బైండ్ చేయించేందుకు డబ్బులు ఉండడం లేదు. చెద పురుగులు పట్టి నాశనమవుతున్నా పట్టించుకునే దిక్కు లేదు. దీనిగురించి మాట్లాడే వాళ్ళు నవ్వులపాలవుతున్నారు. కొత్త రాష్ట్రానికి ఇది తగదు. వెంటనే ఈ విషయంపై దృష్టి సారించాలి. పత్రికలన్నింటినీ డిజటలైజ్ చేసి ప్రెస్ అకాడమీలో పెడుతున్నారు కానీ వాటిని ప్ర జలకు అందుబాటులోకి తెచ్చేందుకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. మంచి పత్రికలు, మన పత్రికలు డిజిటలైజ్ చేయలేకపోయారు. ప్రపంచంలో ఎక్కడా లేని మంచి పుస్తకాలు స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో ఉన్నాయి. ఇప్పుడు అదెంతో దుస్థితిలో ఉంది. తెలంగాణ కోసం ఉద్యమించి, దాన్ని సాధించిన తరువాత ఇక వీటిని పట్టించుకోవడం లేదు.

**లైబ్రరీలకు శాశ్వత భవనాలు అవసరం: బి.ఎస్.రాములు**

నేను చిన్నప్పుడు జగిత్యాలలో శాఖా గ్రంథాలయానికి వెళ్ళి ఎన్నో పుస్తకాలు చదివాను. చాలా ప్రాంతాల్లో లైబ్రరీల్లో పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచడం లేదు. ఇప్పుడు చదవాలనే ఆసక్తి తగ్గిపోయింది. జగిత్యాల లైబ్రరీకి సొంత భవనం లేదు. ఈ విషయమై సినారెతో మాట్లాడితే ఆయన రూ.20 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చినా అది కార్యరూపం దాల్చలేకపోయింది. రాజరాజ నరేంద్ర భాషానిలయానికి వెళ్ళి చూసినప్పుడు దాని దుస్థితి బాధ కలిగించింది. దాని భవనం పిల్లర్ల స్థాయిలో ఆగిపోయింది. సమన్వయం కొరవడింది. లైబ్రరీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టేందుకు అంతా ముందుకు రావాలి. ప్రజల దగ్గరకు పుస్త కాలను తీసుకెళ్ళాలి. ఈ విషయంలో రచయితలు అహంకారాన్ని వదులుకోవాలి. తెలంగాణ రచయితల పుస్తకాలనే... తెలంగాణ ప్రచురణ సంస్థలు ప్రచురించిన వాటినే ఇక్కడి లైబ్రరీలు కొనాలి.. ఇలాంటి నిబంధనలు పెట్టుకోవాలి. ఇక్కడ ఏడాదికోసారే పుస్తకాలు కొంటారు. అమెరికా లాంటి చోట్ల నెలకోసారి కొంటుంటారు. కొనుగోళ్ళలో అవినీతి ఉండకుండా చూడాలి.

**కళాశాలల లైబ్రరీల్లో ఆ పుస్తకాలు ఉండవు. పౌర గ్రంథాల యాల్లోనూ ఉండవు. కొన్ని లైబ్రరీల్లో విద్యార్థులకు ఇలా చదువుకు నేందుకు ప్రవేశం ఉండదు. కొన్న పుస్తకాలను బైండ్ చేయించేందుకు డబ్బులు ఉండడం లేదు. చెద పురుగులు పట్టి నాశనమవుతున్నా పట్టించుకునే దిక్కు లేదు. దీనిగురించి మాట్లాడేవాళ్ళు నవ్వులపాల వుతున్నారు. కొత్త రాష్ట్రానికి ఇది తగదు. వెంటనే ఈ విషయంపై దృష్టి సారించాలి.**

**ఏ వ్యవస్థకైనా పునరుజ్జీవం ముఖ్యం :**
**శ్రీనివాస్‌రావు, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్**

ఏ వ్యవస్థకైనా పునరుజ్జీవం అవసరం. ప్రతీ వ్యవస్థలోనూ సమస్యలు ఉంటాయి. ఈ ఉద్యమంలో మీతో కలసి పని చేస్తాం. స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో 25,000 దాకా అరుదైన పుస్తకాలను స్కాన్ చేసి సీడీల రూపంలో భద్రపరిచాం.

ప్రెస్ అకాడమీ సౌజన్యంతో 1960కి ముందు ఉన్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ పత్రికలను కూడా సీడీల రూపంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్‌కు కొన్ని ప్రతిపాదనలు చేశాం. ఆ నిధులు వస్తే మరిన్ని కార్యక్రమాలు చేపడుతాం.


- దక్కన్ న్యూస్ ద

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

**తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'చర్చ' కార్యక్రమాల వీడియోలను యూట్యూబ్‌లో అప్ లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియోలను అప్ లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం. దక్కన్ టీవీలో ప్రసారమవుతున్న 'చర్చ' కార్యక్రమాలను కూడా యూట్యూబ్ దక్కన్ టీవీ చానల్‌లో చూడవచ్చు.**

అచ్చమ్మ పెళ్లిలో బుచ్చమ్మ శోభనం

# హక్కుల పోరాట యోధుడు సెబాస్టియెన్



ప్రజలారా, ప్రజాస్వామ్య వాదులారా!

పి.ఎ. సెబాస్టియెన్ మహారాష్ట్రలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కమిటీ (Committee For the Protection Of Decmocratic Rights) వ్యవస్థాపక సభ్యుడు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకు రావడంలో ఆయన కృషి ఉంది. మనదేశంలో పనిచేస్తున్న హక్కుల సంస్థలతో సత్సంబంధాలు కొనసాగించాడు. ఉమ్మడి రాష్ట్రంలో పౌరహక్కుల సంఘంతో అవినాభావ సంబంధం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పౌర హక్కుల సంఘం అనేక కార్యక్రమాల్లో, సభల్లో పాల్గొన్నాడు. సెబాస్టియెన్ కేరళ రాష్ట్రంలో జన్మించారు. చిన్నతనంలోనే పోలియో వ్యాధి సోకింది. వికలాంగుడుగానే పెరిగి పెద్దవాడయ్యాడు. మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన తర్వాత బొంబాయికి వచ్చాడు. ఇక్కడ డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తర్వాత న్యాయశాస్త్రంలో పట్టాతీసుకొని బొంబాయి హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించాడు.

విద్యార్థి దశలోనే రాడికల్ ఉద్యమాలతో సన్నిహితంగా ఉన్నాడు. ఎమర్జన్సీ తర్వాత హక్కుల సంఘాన్ని (CPDR) ను స్థాపించి మహారాష్ట్రలో హక్కుల ఉద్యమాన్ని విస్తరించాడు. మహారాష్ట్రకే పరిమితం కాకుండా దేశంలో ఎక్కడ హక్కుల ఉల్లంఘన జరిగినా వాటి పూర్వాపరాలను పరిశీలించడానికి నిజనిర్ధారణ కమిటీలను వేసి వాటికి సారథ్యం వహించాడు.

1977 మార్చిలో ఎమర్జెన్సీ ఎత్తివేయబడింది. కానీ తెలంగాణ ప్రాంతంలో అనధికారంగా ఎమర్జన్సీ కొనసాగింది. రైతాంగ పోరాటాలపై ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేసింది. కల్లోల ప్రాంతంగా ప్రకటించింది. ఈ నిర్బంధాన్ని అధ్యయనం చేసి నివేదిక తీసుకురమ్మని సిపిడిఆర్‌ను, పౌరహక్కుల సంఘం విజ్ఞప్తి చేసింది. సిపిడిఆర్ బృందం తెలంగాణలో గ్రామీణ పేదలపై నిర్బంధం పేరుతో విలువైన నివేదికను మార్చి 1980లో విడుదల చేసింది. ఈ నివేదిక తయారు చేయడంలో సెబాస్టియెన్ పాత్ర ప్రముఖమైనది.

మార్చి-మే, 1987 కాలంలో విశాఖ జిల్లా చింతపల్లి మండలంలో అనేక ఆదివాసీ గూడేలను పోలీసులు తగులబెట్టారు. ఆదివాసీలు మావోయిస్టులకు సహకరిస్తున్నారనే నెపంతో వారి గూడేలను తగలబెట్టడం జరిగింది. ఈ సంఘటనలపై పౌరహక్కుల సంఘం స్పందించింది. ఈ సంఘటనలపై పీపుల్స్ హ్యూమన్ రైట్ ట్రిబునల్ విచారణ చేయమని ఎ.పి.సి.ఎల్.సి విజ్ఞప్తి చేసింది. వాస్తవానికి ఈ పీపుల్స్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయడంలో సెబాస్టియన్ ప్రధాన పాత్ర పోషించాడు. పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు ఈ ట్రిబ్యునల్ సభ్యులుగా కొనసాగారు. దీనికి వి.ఆర్.కృష్ణయ్యర్ చైర్మన్‌గా వ్యవహరించారు. 11 మే 1987లో కేరళ హైకోర్టు రిటైర్డు జడ్జి చంద్రశేఖర్ మీనన్, కలకత్తా హైకోర్టు రిటైర్డు జడ్జి జ్యోతిర్మయనాగ్‌ల ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ విచారణను పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. కొంత కాలంగా మళ్లీ విచారణ చేపట్టారు. అక్టోబర్ 18, 1988లో విచారణ నివేదికను విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ప్రగతిశీలమైన జడ్జీలతో విస్తృత స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన పీపుల్స్ ట్రిబ్యునల్ విచారణ చేసింది. విలువైన నివేదికను విడుదల చేసింది.

> **మన రాష్ట్రంలో 2003-2004 మధ్యన ప్రజా సంఘాల కార్యకర్తలను హతమార్చడం, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో పోలీసుల హత్యలను విచారించడానికి అంతర్జాతీయ న్యాయవాదుల సంస్థ జనవరి 23-27 తేదీల్లో గుంటూరు, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలో పర్యటించింది. ఈ బృందంలో ఫిలిఫైన్స్, బెల్జియం, టర్కీ, న్యూజిలాండ్, కెనడా దేశాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.**

అంతర్జాతీయ ప్రజాన్యాయవాదుల సంస్థ (IAPL) సెబాస్టియెన్ చొరవతో ఏర్పడింది. కొంతకాలం ఆయన దానికి చైర్మన్‌గా వ్యవహరించాడు. ఈ సంస్థలో అణగారిన ప్రజల తరపున, ప్రజా ఉద్యమాలకు మద్దతు తెలిపే న్యాయవాదులు సభ్యులు. వివిధ దేశాల్లో మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనలకు నిరసన తెలపడం ఈ సంస్థ ఉద్దేశం. మన రాష్ట్రంలో 2003-2004 మధ్యన ప్రజాసంఘాల కార్యకర్తలను హతమార్చడం, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో పోలీసుల హత్యలను విచారించడానికి అంతర్జాతీయ న్యాయవాదుల సంస్థ జనవరి 23 - 27 తేదీల్లో గుంటూరు, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో పర్యటించింది. ఈ బృందంలో ఫిలిఫైన్స్, బెల్జియం, టర్కీ, న్యూజిలాండ్, కెనడా దేశాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ బృందం పర్యటన సెబాస్టియెన్ నేతృత్వంలో జరిగింది.

సెబాస్టియెన్ దళితులు, ముస్లింల, ఆదివాసీల హక్కుల కోసం నినదించాడు. ముంబైలో మతఘర్షణల సంఘటనల తర్వాత ముస్లిం బాధితులవైపు నిలబడ్డాడు. భారత శిక్షాస్మృతి నుండి రాజద్రోహం (Sedition) నేరాన్ని తొలగించాలని డిమాండ్ చేసాడు. ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రజాస్వామిక బాధ్యత అని నినదిస్తూ ధైర్యం ఉంటే నన్ను సె

అచ్చిపెల్లి బుచ్చి చావుకు వచ్చింది.

డిషన్ కింద అరెస్టు చేయండి అంటూ గర్జించాడు. రాజకీయ ఖైదీల విడుదల కోసం ప్రచారం చేశాడు.

పీపుల్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంలో ప్రధాన బాధ్యత వహించాడు. 1992 బాంబే అల్లర్ల బాధితుల పక్షాన నిలబడి సుమారు 275 మంది హిందువుల పక్షాన, 575 ముస్లింల పక్షాన శ్రీకృష్ణ కమీషన్ ముందుకు వీరి న్యాయమైన కేసులను వివరించారు. మహారాష్ట్రలోని రమాబాయినగర్ హత్యాకాండ, కళ్యాణ్ మతఘర్షణలు, ముంబై మత ఘర్షణలలో కచ్చితమైన నిజనిర్ధారణ నివేదికలను సంస్థ తరపున వెలువరించడంలో ప్రాధాన భూమిక పోషించాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న సెటాస్టియెన్ గోవాలో చికిత్స పొందుతున్నాడు. జులై 23న తుదిశ్వాస విడిచాడు. దేశం ఒక హక్కుల యోధున్ని కోల్పోయింది. పౌరహక్కుల సంఘం అతని మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

మనిషి జీవితాన్ని ఉన్నతీకరించడానికి పౌర హక్కుల అవసరం ఎంతైనా ఉంది. పౌర ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాల కార్యాచరణ ద్వారానే హక్కులు వ్యవస్థీకృతమవుతున్నాయి. హక్కులను రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికి అమలుచేయాల్సిన రాజ్యం ధనవంతుల పక్షాన నిల బడుతున్నది. హక్కుల కోసం ప్రశ్నించే కార్యకర్తలపై, సామాజిక ప్రజాతంత్ర ఉద్యమకారులపై తీవ్ర నిర్బంధాన్ని అమలుచేస్తున్నాయి. మహారాష్ట్రలో పౌర ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలే కాకుండా హేతువాద ప్రజాస్వామ్య ఉద్యమాలపై కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నది. దబోల్కర్, పన్సారేల హత్యలు ఈ రాజ్య హింసలో భాగమే. రాజ్యం కొనసాగిస్తున్న నిర్బంధానికి వెరవక హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ప్రముఖపాత్ర వహించాడు మన సెబాస్టియెన్. రాష్ట్రంలో, దేశంలో ప్రపంచంలోని పీడిత ప్రజల పక్షాన నిలబడి హక్కుల కోసం నిరంతరం శ్రమించిన హక్కుల పోరాట యోధుడు పి.ఎ. సెబాస్టియెన్‌కు హక్కుల ఉద్యమం వినమ్రంగా జోహార్లు అర్పిస్తుంది.

**(హక్కుల యోధుడు పి.ఎ. సెబాస్టియెన్ స్మరిస్తూ హక్కుల కార్యరంగంలో మరింత నిబద్ధతతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ 23-08-2015 నాడు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులందరూ హాజరవ్వాలని ఆహ్వానిస్తూ వెలువరించిన కరపత్రం)**

**- పౌర హక్కుల సంఘం (సిఎల్‌సి)**

**- రాజకీయ ఖైదీల విడుదల కమిటీ (సిఆర్‌పిపి)**

# చీప్ లిక్కర్‌పై యుద్ధభేరి

ప్రభుత్వ చీప్ లిక్కర్‌పై తెలంగాణ యాంటీ చీప్ లిక్కర్ మూమెంట్ కమిటీ సమరశంఖం పూరించింది. రాష్ట్ర వ్యాప్తంగా చీప్ లిక్కర్‌పై ఉద్యమించాలని సారా వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు పార్టీల నాయకులు, ఎన్జీవోలు, మహిళా, విద్యార్థి, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చీప్ లిక్కర్‌పై ప్రజల్లో చైతన్యం తేవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోని పక్షంలో పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని నిర్ణయించారు. ఉద్యమాన్ని గ్రామ, గ్రామానికీ విస్తరించేలా కార్యాచరణను రూపొందించుకోవాలని సమావేశం అభిప్రాయపడింది.

ప్రభుత్వ నిర్ణయం సామాజిక విధ్వంసంతో పాటు కుటుంబాల విచ్ఛిన్నానికి కారణమవుతుందని సమావేశంలో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. చీప్ లిక్కర్ వ్యతిరేక ఉద్యమంలో అందరినీ భాగస్వామ్యం చేసేందుకు ఫేస్‌బుక్, ట్విట్టర్ ఎకౌంట్లును ఆవిష్కరించారు. ఈ సామాజిక ఉద్యమంలో అందరు భాగస్వామ్యం అయ్యేందుకు telangana anty cheapliquor movement పేరుతో ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు @anty cheapliquor పేరుతో ట్విట్టర్ అకౌంట్‌ను ప్రారంభించారు.

# స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో చిన్న నగరాలకు చోటు

## ప్రాజెక్టులో హైదరాబాద్‌తో సహా 98 నగరాలు


**స్మార్ట్**‌సిటీ ప్రాజెక్టులో ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, లక్నో, జైపూర్, రాంచీ, భువనేశ్వర్ నగరాలు చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో బెంగళూరు, తిరువనంతపురం, పాట్నా, సిమ్లా, గ్యాంగ్‌టాక్ నగరాలు లేకపోగా, కొన్ని చిన్న నగరాలు స్థానం దక్కించు కోవడం విశేషం. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుకు 98 నగరాలు ఎంపికైనట్టు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇక ఈ నగరాలు దేనికదే 'స్మార్ట్‌సిటీ ప్రణాళిక' ను రూపొందించుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. రెండోదశలో జరిగే సిటీ ఛాలెంజ్ పోటీలో ఈ ప్రణాళికలను పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖలోని అత్యున్నత కమిటీ విశ్లేషిస్తుందని తెలిపింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాతిపదిక ప్రకారం ఉత్తరప్రదేశ్ కు 13 స్మార్ట్ సిటీ స్థానాలు దక్కాయి. దాదాపు ప్రతి రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం నుంచి కనీసం ఒక నగరం ఎంపికయ్యేలా కేంద్రం చర్యలు తీసుకున్నది. రెండో దశలో జరిగే విశ్లేషణ ఆధారంగా 100 నగరాల నుంచి 20 నగరాలను ఎంపిక చేసి, వాటికి ఏటా రూ.200 కోట్లు అందచేస్తామని కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు తెలిపారు.

అచ్చివచ్చిన భూమి అడుగడే చాలు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు కేటగిరిలలో ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించింది. ఇందులో బహుమతులు పొందిన కొన్ని చిత్రాలు...



మొదటి కేటగిరిలో ప్రథమ బహుమతి పొందిన చిత్రం



మొదటి కేటగిరిలో తృతీయ బహుమతి పొందిన చిత్రం



రెండవ కేటగిరిలో ప్రథమ బహుమతి పొందిన చిత్రం



రెండవ కేటగిరిలో తృతీయ బహుమతి పొందిన చిత్రం



మూడవ కేటగిరిలో తృతీయ బహుమతి పొందిన చిత్రం

అనుమానం ముందు పుట్టి ఆడది తర్వాత పుట్టింది



రుద్రమదేవి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రొ.కె.శ్రీనివాసులు రచించిన 'కొండా లక్ష్మణ్ బాపూజీ దార్శనికత' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరిస్తున్న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎం.ఎన్.రావు. చిత్రంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కేశవ్‌రావు జాదవ్, స్వాతంత్ర్య సమరయోధులు జైన్ మల్లయ్య గుప్తా, సొసైటీ అధ్యక్షురాలు సుభాషిణి, కె. కొండల్‌రావు, మాచర్ల మోహన్, అడపా సత్యనారాయణ తదితరులు

2015 కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైన పసునూరి రవీంద్రబాబు రచించిన 'అవుట్ ఆఫ్ కవరేజ్ ఏరియా' పుస్తకం పున:ప్రచురణను ఆగస్టు 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరిస్తున్న ప్రముఖులు





' పేద ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు'పై హైదరాబాద్‌లోని నాంపల్లిలో మదీనా ఎడ్యుకేషన్ సెంటర్‌లో ఆగస్టు 8న ముస్లిం రిజర్వేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్‌సి చైర్మన్ యం. వేదకుమార్. హాజరైన ప్రముఖులు

అడిగింది రొట్టె, ఇచ్చింది రాయి

# మా భూమి...మా భూపాల్ !




**మూసీనదితో ఎంతో అనుబంధం ఉండేది. దానితోనే, మూసీనది మురికిలో... అనే పాట రాసిన. అది బాగా ఫేమస్ అయింది. మూసీనదితో అనుబంధం ఉన్న అందరి జీవితాలు అందులో వచ్చాయి. ఏ కళారంగం, సాహిత్యంతో సంబంధం లేని నాకు అవి ఎలా అలవడ్డాయంటే... చుట్టూ ఉన్న పరిసరాలే కారణం. మా బస్తీలో గుడి ఉండేది. అక్కడ హరికథలు, ఎదురుగా నాటకాలు, బుర్రకథలు జరిగేవి.**

**మా** భూమి ...తెలుగు సినీరంగంలో వేళ్ళ మీద లెక్కించదగిన సినిమాల్లో ఒకటి అది. అలాంటి సినిమాలో తన నటనతో వెండితెర రంగప్రవేశం చేసిన భూపాల్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి. మొన్ననే ఆయన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం కూడా పొందారు. అంతకు ముందు ఆయన బాలసాహిత్య రంగంలో 'ఉగ్గుపాలు' పుస్తకానికి గాను కేంద్ర సాహిత్యపురస్కారం కూడా పొందారు. నవోదయ, జీవనాడి, డిఎస్ఒ, పిడిఎస్‌యు, ఆర్ఎస్‌యు, జననాట్యమండలి ... ఇలా ఆయన కార్యక్షేత్రంలో పలు మజిలీలు. ఎక్కడ ఉన్నా విలువలతో రాజీపడని వ్యక్తిత్వం. అంకితభావంతో ముందుకు సాగే దృక్పథం. ఈ నేపథ్యంలో 2015 మార్చి 21న తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆయనతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించింది. స్వపరిచయంతో మొదలైన కార్యక్రమం ప్రశ్నోత్తరాలతో ముగిసింది.

**బాల్యం - కుటుంబ నేపథ్యం**

మా నాన్న పేరు రామిరెడ్డి. అమ్మ పేరు అంబమ్మ. నాన్న లేరు. అమ్మ వయస్సు 85 ఏళ్ళు. ఇటీవలే ఆమెకు ఆపరేషన్ జరిగింది. మా ఇంట్లోనే ఉంది. ముగ్గురు అన్నదమ్ములం. నలుగురు అక్కచెల్లెళ్ళు. నా తరువాత పుట్టిన వారు ఇద్దరు చనిపోయారు. మాది వ్యవసాయ కుటుంబం. సాహిత్యం, కళారంగంతో పరిచయం ఉన్న కుటుంబం కాదు. నాన్న ఏసీబీలో కానిస్టేబుల్‌గా పని చేసే వారు. యూనిఫామ్ వేసుకునే వారు కాదు. మూసీనది కింద ఒక ఎకరంలో గడ్డి పెంచే వాళ్ళం. అన్నదమ్ములిద్దరిదీ ఆ భూమి. అక్కడే గడ్డి కోసి రోజుకు ఎనిమిది సార్లు సైకిల్‌పై ఇంటికి గడ్డి కట్టలు తెచ్చేవాడిని. మా అమ్మవాళ్ళ తలపై మోపులు పెట్టుకొని తెచ్చేవారు. ఇంతమంది పిల్లలను గడ్డి, పాలు అమ్మడంపై ఆధారపడి పెంచారు. గడ్డి కోయడం తెలుసు. పాలు పితకడం తెలుసు. చిన్నప్పటి నుంచి కూడా వ్యవసాయం, భూమి అంటే ఇష్టం.

**రచయితగా...**

మొదట్లో చదవు అంటే అంత ఇష్టం లేకున్నా, ఆ తరువాత కోరికతో చదువుకున్నాను. అప్పట్లో ఏరొచ్చి ఇసుక మేట వేసిది. ఎంతో కష్టపడి ఇసుక మేటలు తొలగించే వాళ్ళం. మూసీనదితో ఎంతో అనుబంధం ఉండేది. దానితోనే, మూసీనది మురికిలో... అనే పాట రాసిన. అది బాగా ఫేమస్ అయింది. మూసీనదితో అనుబంధం ఉన్న అందరి జీవితాలు అందులో వచ్చాయి. ఏ కళారంగం, సాహిత్యంతో సంబంధం లేని నాకు అవి ఎలా అలవడ్డాయంటే... చుట్టూ ఉన్న పరిసరాలే కారణం. మా బస్తీలో గుడి ఉండేది. అక్కడ హరికథలు, ఎదురుగా నాటకాలు, బుర్రకథలు జరిగేవి. సురభి వాళ్ళు కూడా అక్కడ నాటకాలు వేశారు. భజనలు, కీర్తనలు, బతుకమ్మ ఆడడం... ఇవన్నీ ప్రభావం కనబర్చాయి. అప్పట్లో అంబర్‌పేటలో ఉండేవాళ్ళం. అప్పట్లో దాన్ని తహసిల్ అంబర్‌పేట్ అనేవారు. తహసిల్ కార్యా లయం అక్కడ ఉండేది. బతుకమ్మ కుంట మీద ఎన్నో కథలు రాశా. నా కథల్లో అంబర్‌పేట ప్రస్తావన అప్పుడప్పుడూ వచ్చేది. ఏడెనిమిది కథలు అంబర్‌పేట్‌ను బేస్ చేసుకొని రాశా. పట్నం వచ్చినపల్లెలో ఈ కథలున్నాయి. అమ్మానాన్నలపై ఆధారపడి హెచ్ఎస్సీ వరకే చదివా. అప్పట్లో ఆ సర్టిఫికెట్ చించేసి పోరాటంలోకి వెళ్దామనుకున్నా. మా నాన్న వద్దని మొత్తుకున్నాడు.

**రాజకీయాల్లోకి...**

జీవనాడి (డిఎస్ఒ (గ్రూప్)తో నా రాజకీయ కెరీర్‌తో మొదలైంది. నాగిరెడ్డి, డి.వి.ల సాహిత్యంతో వారికి దగ్గరయ్యాను. జీవనాడిలో భూపాల్, నిర్మల...రకరకాల పేర్లతో పాటలు, వ్యాసాలు రాసేవాడిని. ఆ తరువాత న్యూసైన్స్ కాలేజీలో పీయూసీ చేశాను. అక్కడ కొన్నేళ్ళు చదువు ఆగిపోయింది. ఆ తరువాత బి.ఎ, చేశాను. రాజకీయాలు పట్టు

అచ్చిరాని కాలానికి అడుక్కతినబోతే, ఉన్న బొొచ్చికాస్తా ఊడ్చుకోనిపోయిందట.

> నా దృష్టిలో కాళోజీ కంటే కూడా పొట్లపల్లి రామారావు గొప్ప కవి అని నేను భావిస్తాను. కాకపోతే ఏ కారణం వల్లనో ఆయన అంతగా వెలుగులోకి రాలేదు. ఆయన ఎప్పుడూ స్టేజ్ ఎక్కి మాట్లాడ లేదు. ఆయన తెర వెనుక ఉండేవారు. తన ఎంఫిల్ చేయడానికి అప్ప ట్లో ఆయన అనుమతించలేదు. ఆయన గనుక బతికుంటే నన్ను కూడా చేయనిచ్చే వారు కాదేమో.

కొని రాష్ట్రమంతా తిరిగాను. కొంతకాలం బ్రేక్ వచ్చింది. ఆ తరు వాత ఎంఎ చేశాను. తెలుగులో. అప్పటికే పెళ్ళి... పిల్లలు...పోరాటం ... అన్నీ జరుగుతున్నాయి. డిఎస్ఒ నుంచి పిడిఎస్‌యూ.. ఆ తరువాత ఆర్ఎస్‌యూకు వచ్చాను. అప్పట్లో నర్సింగరావుతో పరిచయమైంది. 1973 ప్రాంతంలో జీవనాడిలో పని చేసేవాడిని. చెరబండరాజు దాని గురించి నాకు చెప్పారు. అక్కడే నాకు ప్రపంచం నాకు అర్థమైంది. అంజయ్య సార్ నేను కలిసి పని చేసే వాళ్ళం. పిడిఎస్‌యూ విడిపోవడానికి మేము కూడా ప్రధాన కారణం. అలా ఆర్ఎస్‌యూ ఏర్పడింది. 1967-68లో తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నాం. అరెస్టులయ్యాం. హైస్కూల్‌లో చదువుతున్న సమయంలో డిటెక్టివ్ నవలలు చదివేవాడిని ఓ డిటెక్టివ్ నవల కూడా రాశా. అదెక్కడో పోయింది. పాటలు రాసేవాడిని. జీవనాడితో సంబంధం ఏర్పడిన తరువాత కరువు కథ అనే నాటిక వేసే వాళ్ళం. నవోదయ సంస్థలో ఉండి ఈ నాటిక వేసిన తరువాత జానపద శైలిలో ఓ పాట పాడా. ఆ పాట పాడినందుకు చెరబండరాజు వచ్చి మందలించారు. ఇలాంటి సాహిత్యం దేనికి ఉపయోగపడుతుంది అంటూ బోధ చేశారు. ప్రజల కోసం రాయాలని చెప్పారు. అలా కొత్త బాట మొదలైంది. మీ అవగాహన పెరగాలంటే జీవనాడికి వెళ్ళాలని సూచించారు. అశ్విని, వసంత.. లాంటి వారంతా అక్కడ పరిచయమయ్యారు.

**జానపదం ప్రభావం...నాటకరంగం**

జానపదం నా జీవితంపై ఎంతో ప్రభావం కనబర్చింది. బతుకమ్మ ఆడేవాడిని. కులాలు, మతాలు పట్టించుకునే వాడిని కాదు. ఆయా కులాల వారి వద్ద వారి ఆటపాటలు నేర్చుకొనే వాడిని. అలాంటి తపనతో ఇంట్లో తన్నులు కూడా తిన్నాను. ఇంట్లో మాత్రం మా పెదనాన్నకు కులం పిచ్చి ఉండేది. నేను మాత్రం అలా ఉండే వాడిని కాదు. మా భూమిలో తెరపై నా పేరు భూపాల్ రెడ్డిగా వేశారు. అది అలా కొనసాగింది. తెలంగాణలో ఇలా మట్టి నుంచి పుట్టుకొచ్చిన కళాకారులు అప్పట్లో తక్కువే. పొలం దున్నడం కూడా నాకు వచ్చు. మా అత్త, అమ్మమ్మ ఊరిలో వ్యవసాయం పనులు నేర్చుకున్నా. జననాట్యమండలిలో నేను రూపొందించిన నృత్యాలు అలాంటి మట్టి వాసనతో ఉన్నాయి. అలా కళాకారులు ఉండాలన్నది నా తపన. పాత్రలో విలీనం కావాలి. నా కన్నా గొప్ప కళాకారులు కూడా ఉన్నారు. నాటకరంగానికి వస్తే... కరువు కథ ఒక్క రోజులో రాశా. అది బాగా ఫేమస్ అయింది. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఈ నాటకాలు వేసేవాళ్ళం. అప్పట్లో ఫలితం శూన్యం అనే నాటిక రాశాను. వినాయక చవితి లాంటి సందర్భాల్లో వాటిని వేసేవాళ్ళం. రిథమ్ వినిపిస్తే అనాలోచితంగానే మనస్సు స్పందించేది. ట్యూన్ కట్టడంలో పర్‌ఫెక్ట్‌గా ఉండేవాడిని. నా జీవన విధానం, పరిసరాలే అందుకు కారణం. జననాట్యమండలి పై నిషేధం ... నేను ఇన్‌యాక్టివ్ కావడం జరిగాయి.

**పరిశోధన - రచనలు**

రచనలకు వస్తే, లక్ష్మణ స్వామి పట్టుబట్టి భూపాల్ పాటలు అని పుస్తకం తీసుకువచ్చారు. ఈ రోజున నావి 21 పుస్తకాలు ముద్రితమయ్యాయి. పొట్లపల్లి రామారావు రచనలపై నేను పిహెచ్.డి చేశాను. ఒకానొక సందర్భంలో తన కంటే గొప్పకవిగా ఆయనను కాళోజీ అభివర్ణించారు. కాళోజీ కంటే కూడా పొట్లపల్లి రామారావు గొప్ప కవి అని నేను భావిస్తాను. కాకపోతే ఏ కారణం వల్లనో ఆయన అంతగా వెలుగు లోకి రాలేదు. ఆయన ఎప్పుడూ స్టేజ్ ఎక్కి మాట్లాడ లేదు. ఆయన తెర వెనుక ఉండేవారు. తన ఎంఫిల్ చేయడానికి అప్పట్లో ఆయన అనుమతించలేదు. ఆయన గనుక బతికుంటే నన్ను కూడా చేయనిచ్చే వారు కాదేమో. జైలు కథలు అనే పుస్తకం ఉంది. ఎనిమిది కథలతో పుస్తకం వచ్చినా, మొత్తం 24 కథలు నేను సేకరించాను. బిడ్డ పెళ్ళి అప్పుడు ఎంఏ ఫస్ట్ ఇయర్ రాశా. కొడుకు పెళ్ళి అప్పుడు సెకండ్ ఇయర్ చేశా. ఆ తరువాత పిహెచ్.డి మూడేళ్ళలో పూర్తి చేశా. నేను రాసిన ఉగ్గుపాలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా వచ్చింది. అవార్డు వచ్చింది. సాహిత్యం, కళ కుడి, ఎడమ చేతులుగా ఉన్నాయి.

**ఎన్నెన్నో ఉద్యోగాలు... ఆ పై నటుడిగా...**

అప్పట్లో యాంటెన్నాలు అమర్చే ఉద్యోగం చేశా. మూడు నెలలు చేశా. నెలకు 80 రూపాయల జీతం. ఆ తరువాత బి.నర్సింగ్‌రావు ఆఫీస్‌లో 180 రూపాయల జీతం ఉండేది. వారి కుటుంబంతో, అన్నదమ్ములతో ఎంతో సన్నిహిత అనుబంధం. వారంతా నన్నెంతగానో ప్రోత్సహించిన వారే. మా భూమి చిత్ర నిర్మాణం జరుగుతుండేది. ఆఫీస్ వ్యవహారాల్లో సహకరించే వాడిని. దాని నిర్మాణానికి ఎంతో కష్టపడా

### ప్రఖ్యాత రచయిత ఒలివర్ మృతి

**ప్రపంచ ప్రఖ్యాత న్యూరాలజిస్టు, గొప్ప వైద్య రచయిత ఒలివర్ సాక్స్ (82) మృతి చెందారు. కొంత కాలంగా కంటి కేన్సర్‌తో బాధ పడుతున్న ఆయన అమెరికా నగరంలోని న్యూయార్క్ నగరంలోని తన స్వగృహంలో ఆగస్టు 30న మరణించారు.**

అచ్చుబోసిన ఆబోతువలే

ల్సి వచ్చింది. ఆఫీస్ బాయ్‌గా ఉన్నవాడిని ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా మారాను. సైడ్ హీరోగా మారాను. ఒకసారి గెస్ట్‌హౌస్‌లో ఉన్నప్పుడు గౌతమ్‌ఘోశ్ నా ఆటపాట చూసి నాకు పాత్ర ఇచ్చారు. పాపిరెడ్డి అనే క్యారెక్టర్ నాది. ఎదురు తిరిగే పాత్ర. ఆ తరువాత మరెన్నో సినిమాల్లో నటించా. ఆరేడు సినిమాల్లో హీరోగా ఉన్నా. మా భూమి, కొమరం భీమ్, ఎల్లమ్మ, దాసి, గులాబీ అత్తరు, ఎంతెంత దూరం, జ్యోతిరావు పూలె... ఇలా ఆ జాబితా ఉంటుంది.

**అవార్డులు... అభిప్రాయాలు..**

ఇటీవలే ఏకశిల వారి అవార్డు, అది వచ్చిన పదిహేను రోజులకే రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం లభించాయి. నేను కట్నం తీసుకోలేదు. కట్నం ఇవ్వలేదు. విలువలతో కాంప్రమైజ్ కాలేదు. ఈ విషయంలో నా భార్య నాకెంతో సహకరించింది. నాకే దురలవాట్లూ లేవు. ఓటు హక్కునూ వినియోగించుకోలేదు. నాకు నమ్మకం లేదు. ఓటేస్తేనే పౌరుడని ఎక్కడుంది? పిల్లలు ఇప్పుడు మంచి స్థితిలో ఉన్నారు. వారి పద్ధతిలో వారు బతుకుతున్నారు. పిల్లలవి కులాంతర వివాహాలు. నా రచనలన్నీ ప్రజలకు దగ్గరగా ఉంటాయి. వారి కోసమే రాశాను. ఒక పార్టీవారు తమకు పాటలు రాయాల్సిందిగా కోరితే తిరస్కరించాను. బాలసాహిత్యంపై మొదటి నుంచి ఆసక్తి ఉండేది. మా లాంటి వాళ్ళం అవార్డులు తీసుకోవాలా వద్దా అనే విషయంలో ఎన్నో వివాదాలు ఉన్నాయి. అవార్డు తీసుకోవద్దని మా వాళ్ళు సూచించారు. నేను మాత్రం తీసుకుంటే నా రచనలు ఇతర భారతీయ భాషల్లోకి అనువాదం అవుతాయనే ఉద్దేశంతో, అవి ప్రజలందరికీ చేరుతాయనే భావనతో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు తీసుకున్నాను. నేను తీసుకునేది పేరు కోసం, డబ్బు కోసం కాదు.. అందుకని నచ్చచెప్పే ప్రయత్నం చేసి తీసుకున్నాను. దానిపై విమర్శలేవీ రాలేదు. పిల్లల కోసం మొత్తం పది పుస్తకాలు రాశాను.

**ఓటేస్తేనే పౌరుడని ఎక్కడుంది? పిల్లలు ఇప్పుడు మంచి స్థితిలో ఉన్నారు. వారి పద్ధతిలో వారు బతుకుతున్నారు. పిల్లలవి కులాంతర వివాహాలు. నా రచనలన్నీ ప్రజలకు దగ్గరగా ఉంటాయి. వారి కోసమే రాశాను. ఒక పార్టీవారు తమకు పాటలు రాయాల్సిందిగా కోరితే తిరస్కరించాను. బాలసాహిత్యంపై మొదటి నుంచి ఆసక్తి ఉండేది. మా లాంటి వాళ్ళం అవార్డులు తీసుకోవాలా వద్దా అనే విషయంలో ఎన్నో వివాదాలు ఉన్నాయి.**

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ముత్యం రెడ్డి, మానవహక్కుల వేదిక ప్రతినిధి జీవన్ కుమార్, కృష్ణ కుమార్, సయ్యద్ సాబీర్, బక్క బాబూరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. - దక్కన్ న్యూస్ ద

# చారిత్రక నిధి... పుల్లూరు బండ..!

**ఆ**దిపమానవుల జీవన విధానం, వైవిధ్యాలపై పురావస్తుశాఖ చేపట్టిన అన్వేషణలో మూడు వేల ఏండ్ల కిందటి చారిత్రక ఆనవాళ్లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలోని మెదక్ జిల్లా సిద్ధి పేట మండలం పుల్లూరు బండ కింద భాగాన గుర్తించారు. ఇక్కడ సుమారు 50 పైచిలుకు సమాధులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఆగస్టు 9 నుంచి పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ బ్రహ్మచారి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మనాభ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రేమ్‌సాగర్, సీనియర్ కేర్ టేకర్ ఎర్రమరాజు భానుమూర్తి, పురావస్తు సాంకేతిక బృందంతో కొనసాగుతున్న తవ్వకాల్లో అప్పటితరం వాడిన కుండలు, ఉంగరం, బరిసె, కత్తి, మూతలు బయటపడుతున్నాయి. ఇట్టి తవ్వకాలను సంబంధిత స్థల యజమాని ప్రదీప్‌రావుతో పలువురు గ్రామస్తులు త్వవకాల వద్ద ఉంటూ పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా బృహత్ శిలాయూగం నాటి సమాధులు తవ్వుతుండటంతో పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శిస్తున్నారు. మెన్‌హీర్ శిల వద్ద సమాధిలో కత్తి, రెండు కుండలు లభించగా, పక్కనే ఉన్న మరో సమాధిలో రెండు కుండలు బయట పడ్డాయి. మూడు వేల సంవత్సరాల కిందటి బృహత్ శిలా యుగపు బరియల్స్ (సమాధులు) తవ్వుతుండటంతో చరిత్ర కలిగిన వస్తువులు లభిస్తున్నాయి. సమాధుల తవ్వకాల్లో పలు వస్తువులు దొరుకుతుండటంతో ఇంకా తవ్వకాల పనులను కొనసాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు బయటపడిన వస్తువులను తీసి పుల్లూరు గ్రామ పంచాయితీలో భద్రపరుస్తున్నామన్నారు అధికారులు.

తొలుత సమాధులపై ఉన్న స్టోన్ క్యాప్స్ (పెద్ద బండరాళ్ల)ను క్రేన్ల సహాయంతో తీశారు. వీటిలో సిస్ట్, డాల్మెన్, స్టోన్, సర్కిల్ బరియల్స్ (సమాధులు)లో నాలుగు రకాలను గుర్తించారు. బృహత్ శిలాయుగం నాటి 8 రకాల ఆనవాళ్లు ఉన్నట్లు అంచనా వేశారు. తవ్వకాలు చేపట్టిన చోట 15 అడుగుల మెన్‌హిర్ శిల ఉన్నది. ఆరో శతాబ్ధంలో అప్పటి తెగ నాయకుడి జ్ఞాపకార్థం స్మారకశిల నిర్మాణం జరిగిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.


వీటి పరిసరాల్లో మరో 50పై చిలుకు సమాధులను గుర్తించారు. నవీన శిలాయుగంలో రాయినే ఆయుధాలుగా వాడుకుని జీవించిన ఆది మానవుల జీవన స్థితిగతులు వెలుగులోకి వచ్చాయి. వారు ఉపయోగించిన రాతి పనిముట్లను పదునుకు బండలపై రాపిడి చేసినట్లుగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.

- దక్కన్ న్యూస్ ద

అటుకులు బొక్కే నోరు, ఆడిపోసుకునే నోరు ఊరుకోవు

# కాళోజీ బతికుంటే...

**కాళోజీ నిరంతరంగా చలనమున్న మనిషి. గాంధీ ఇజంతో ప్రారంభమై మావో ఇజం దాకా చేరుకున్న మారుతున్న మనిషి. అలాగే విశాలాంధ్రను బలపరిచి, తెలంగాణ రాష్ట్రం కొరకు తపించిన మనిషి. ఇది సమాజంలో వస్తున్న మార్పులకు, వైరుధ్యాలకు స్పందించగలిగిన వ్యక్తికే సాధ్యమవుతుంది. విశాలాంధ్రను బలపరిచినప్పుడు తెలుగు భాష, చరిత్ర, సాహిత్యం,విశాల రాష్ట్రం, సర్వత్రా అభివృద్ధి అనే భావన ఆ రోజు కమ్యూనిస్టు పార్టీకైనా, కాళోజీకైనా ప్రమాణాలు.**



చరిత్ర గమనంలో, సమాజ పరిణామంలో వ్యక్తుల పాత్ర ఎంత ఉంటుందనేది నిరంతరంగా చర్చనీయాంశమే. చరిత్రను వ్యక్తులు ప్రభావితం చేస్తారా, వ్యక్తులు చరిత్రకు ప్రభావిత మవుతారా? అనే అంశానికి కూడా సరియైన సమాధానం దొరక లేదు. అయితే సామాజిక సమిష్టి జ్ఞాపకంలో కొందరు వ్యక్తుల జ్ఞాపకం చాలా కాలం ఎందుకు ఉంటుంది అనే ప్రశ్నకు బహుశ – గత తరాలు, తర తరాలుగా తమలో తాము పోరాడి, తమ చుట్టూ ఉండే పరిస్థితులతో పోరాడి సాధించుకున్న నాగరికత విలువలను, ఆచరణలో బలంగా వ్యక్తీకరించి ఆ విలువలను సజీవంగా నిలుపడమే కాక, రాబోయే తరాలకు వాటిని అందించడంలో తమ పాత్ర నిర్వహించినందుకే సమాజం వాళ్ళను గుర్తు పెట్టుకుని, వాళ్ళన్న మాటలను మళ్ళీ మళ్ళీ చెప్పుకుని స్ఫూర్తి పొందుతుంటుంది. అలాంటి అరుదైన కోవకు చెందిన మన తరం మనిషి కాళోజీ. ఆయన జీవిత విధానమే అరుదైన ప్రయోగం. నిజాయితీగా మాట్లాడాడు. తను అనుకున్నది కుండబద్దలు కొట్టినట్లుగా వ్రాసాడు. తన లోతైన పరిశీలనని కవిత్వీకరించాడు. వ్రాసిన కవిత్వం సామాన్యుడి కొరకు, సామాన్యుడికి అర్థమయ్యేలా వ్రాసాడు. అయన కవిత్వానికి కాపీరైట్ సమాజానికిచ్చాడు. 'పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది' అని ఆయన అన్న మాటలే ఆయనకు వర్తిస్తాయి. ఆయన జీవితాన్ని వర్ణించడానికి ఆయన మాటలే ఉప యోగించవలసి వచ్చింది.

కాళోజీ నిరంతరంగా చలనమున్న మనిషి. గాంధీ ఇజంతో ప్రారంభమై మావో ఇజం దాకా చేరుకున్న మారుతున్న మనిషి. అలాగే విశాలాంధ్రను బలపరిచి, తెలంగాణ రాష్ట్రం కొరకు తపించిన మనిషి. ఇది సమాజంలో వస్తున్న మార్పులకు, వైరుధ్యాలకు స్పందించగలిగిన వ్యక్తికే సాధ్యమవుతుంది. విశాలాంధ్రను బలపరిచినప్పుడు తెలుగు భాష, చరిత్ర, సాహిత్యం,విశాల రాష్ట్రం, సర్వత్రా అభివృద్ధి అనే భావన ఆ రోజు కమ్యూనిస్టు పార్టీకైనా, కాళోజీకైనా ప్రమాణాలు. ఒక అభివృద్ధి చెందిన ప్రాంతం వారు తమతో కలిసిన వెనుకబడిన ప్రాంతాన్ని గౌరవంగా చూసుకుంటారని, వాళ్ల అభివృద్ధి కొరకు తన వాటాలో కొంత తగ్గించుకొంటారని అశించారు. కాని గున్నార్ మిర్దాల్ అన్నట్లు మానవ సమాజానికి లేని దాని కొరకు పోరాడడం తెలుసు కాని, తన కున్న ప్రివిలెజస్‌ను వదులుకోవడం ఎలాగో తెలియదు. ఈ విషయం గత అరవై ఏళ్ళ అనుభవం రుజువు చేస్తున్నది. ఆంధ్ర ప్రాంత ప్రజలందరూ దోపిడీదార్లని ఎవరూ భావించడం లేదు. అలా భావించడం ఆంధ్ర ప్రాంత పేదలను అవమానించినట్లే. కేవలం కోస్తా ఆంధ్ర ప్రాంత పెట్టుబడుదారులు రెండు పంటలకు సమృద్ధిగా నీళ్ళు అంది, వ్యాపార పంటల ద్వారా కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వెనక వేసుకున్న సంపదను కొంత వెనుకబడిన ప్రాంతంలో, అలాగే దయనీయమైన జీవితాలు గడుపుతున్న పేద వర్గాల జీవితాలు మెరుగుపడడానికి ఉపయోగించడానికి బదులు, ఆ సంపదను ఎలా పెంచుకుందామనే ధ్యాసే తప్ప ఏదీ లేకుండా ఈ రోజు వేలాది కోట్ల సంపద మీద ఆధిపత్యాన్ని కలిగి ఉన్నారు. అందుకే రెండున్నర జిల్లాల రెండున్నర శాతం మందికి మాత్రమే విశాలాంధ్ర పనికొచ్చిందని కాళోజీ వాపోయాడు. ఆర్థిక అసమానతలు వర్గాల మధ్య ప్రాంతాల మధ్య విపరీతంగా పెరిగాయి. ఈ పెరుగుతున్న అసమానతలు కాళోజీని కదిలించాయి. ఆయన చేత కవిత్వాన్ని వ్రాయించాయి. ఈ అసమానతలు ఆధిపత్య భావజాలానికి దారి తీసి మనుషుల మధ్య అంతరాలను పెంచాయి. అంతరాలకు, అసమానతలకు, ఆధిపత్యాలకు కాళోజీ వ్యతిరేకి. తాను స్వయంగా చాలా నిరాడంబరత, ఏ సొంత ఆస్తి లేకుండా, తన అన్న మీద ఆధారపడి ఈ ప్రపంచంలో తానొక అతిథిగా జీవించానని అనే ఒక గొప్ప అనుభవాన్ని సమాజానికి ఇచ్చాడు. వ్యక్తిగత నైతికత, నిజాయితీ, నిరాడంబరత, సాహస ఆచరణ కాళోజీ చేత ఎలాంటి ప్రశ్నలనైనా సంధించే, ఎలాంటి నియంతలనైనా ప్రశ్నించే ధైర్యాన్ని ఆయనకు ఇచ్చాయి. పబ్లిక్ మీటింగ్‌లో ఆయన ముఖ్యమంత్రులను అన్న మాట చాలా మందికి సాధ్యం కాదు. 'నేను పౌరుడిగా ముఖ్యమంత్రిని అడుగుతున్నా' అని తన ప్రశ్నలు సంధించేవాడు. ఎవరినైనా నిలదీసే మనిషి ఇప్పుడు జరుగుతున్న తెలంగాణ ఉద్యమంలో, అందులో పాల్గొంటున్న లక్షలాది మంది ప్రజల మధ్య ఉంటే ఉద్యమా

అటునుంచి నరుక్కురమ్మన్నారు.

**కాళోజీ బతికుంటే ఈ ప్రజా ఉద్యమాన్ని చూసి కదిలిపోయేవాడు. ఆనందంతో చాలా కన్నీళ్లే కార్చేవాడు. కాళోజీ కన్నీళ్లు ఒక నిరంతరం కృష్ణా, గోదావరి ప్రవాహంలో ఉండేవి. మా చిన్నప్పుడు భూమిని కొంచెం ముట్టితే ఊటతో నీళ్లు వచ్చేయి. కాళోజీ కన్నీళ్లు అంతే. ఆయన తన ఏ అనుభూతినైనా కన్నీళ్లతో మాట్లాడేవాడు. పబ్లిక్‌గా ఇంత కన్నీళ్లు కార్చిన మనిషి చాలా అరుదు. తెలంగాణ చాలా కన్నీటి బాష్పాలను కోల్పోయింది.**

నికి తన మీద తనకు ఎంత విశ్వాసం కలిగేది. ఉద్యమం ముందుకు పోవడానికి ఎంత దోహదపడేది ?

తెలంగాణ రాజకీయ నాయకుల నాటకాలు, రోజుకు ఒక మాట, మనసులో పదవీ కాంక్ష. మాటల్లో ప్రజాస్వామ్య జిమ్మిక్కులను కాళోజీ సహించేవాడు కాదు. ఒక్కొక్కరిని పేరుపేరున నిలదీయడమే కాక పాలన వర్గాల స్వభావం మీద చాలా కవిత్వం ఆయన కలం నుంచి తప్పక వచ్చేది. అది కాళోజీ గోడు గానో గోసగానో ఉండేది కాదు, అది ఖడ్గసృష్టిగానే ఉండేది. అది నరసింహ అవలోక ఆగ్రహంగానే ఉండేది. బహుశా ఆత్మహత్యలు చేసుకుంటున్న పిల్లలకు ప్రహ్లాదుడి కున్న విశ్వాసాన్ని కలిగించేది. అలాగే రాజకీయ నాయకులకు దడ పుట్టించేది. రాత్రుల్లు కాళోజీ వాళ్లకు తప్పకుండా కలల్లో వచ్చేవాడు. ఎందుకంటే అదొక నైతిక స్వరం. అదొక నిజాయితీ నినాదం.

కాళోజీ బతికుంటే ఈ ప్రజా ఉద్యమాన్ని చూసి కదిలిపోయేవాడు. ఆనందంతో చాలా కన్నీళ్లే కార్చేవాడు. కాళోజీ కన్నీళ్లు ఒక నిరంతరం కృష్ణా, గోదావరి ప్రవాహంలో ఉండేవి. మా చిన్నప్పుడు భూమిని కొంచెం ముట్టితే ఊటతో నీళ్లు వచ్చేయి. కాళోజీ కన్నీళ్లు అంతే. ఆయన తన ఏ అనుభూతినైనా కన్నీళ్లతో మాట్లాడేవాడు. పబ్లిక్‌గా ఇంత కన్నీళ్లు కార్చిన మనిషి చాలా అరుదు. తెలంగాణ చాలా కన్నీటి బాష్పాలను కోల్పోయింది. ఆయన ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి ఏం చేస్తున్నావ్ ఇక్కడ అని అడిగేవాడు. ఢిల్లీ పెద్దలను గద్దించేవాడు. బహుశా ఆయన పద్మవిభూషణ్ వాపస్ ఇచ్చేవాడేమో ! పబ్లిక్‌గా ఏడ్చేవాడు. ప్రజాప్రతినిధుల మీద మూడవ కన్ను తెరిచేవాడు. కాళోజీ లేకపోవడం ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చే మనిషి లేకపోవడమే. నిజానికి జయశంకర్‌కు కాళోజీ చాలా పెద్ద స్ఫూర్తి. కాళోజీ వరంగల్‌లో లేకుంటే జయశంకర్ తెలంగాణ కోసం పడ్డ ప్రయాసలో అలసిపోయే వాడేమో! జయశంకర్‌తో ఎప్పుడు కలిసినా, మాట్లాడినా కాళోజీ ప్రస్తావన తప్పకుండా ఉండేది. కాళోజీ హాస్పిటల్‌లో జీవిత చివరి అంకంలో దాదాపు మనుషులను గుర్తించని స్థితిలో జయశంకర్ కలిస్తే తెలంగాణ ఉద్యమం ఎట్ల నడుస్తున్నది అని అడిగేవాడు. అంటే జీవిత చివరి దశదాకా తెలంగాణ ఒక స్వప్నంగా స్వప్నించినవాడు కాళోజీ. ఇప్పుడు కాళోజీ, జయశంకర్ ఇద్దరు లేకపోవడం ఒక పెద్ద లోటే. అయితే కాళోజీ జీవితం తెలంగాణ ఉద్యమానికే కాదు, తెలంగాణ భవిష్యత్తుకు చాలా అవసరం. తెలంగాణ రాష్ట్రంలో పాఠ్యపుస్తకాలలో వ్యక్తుల గురించి ఉండే పాఠశాలలో విద్యార్థులకు కాళోజీ మీద ఒక వ్యాసం తప్పనిసరిగా ఉండాలి. ఆ పాఠం చిన్న పిల్లల మనసు మీద ప్రభావం కలిగించి, వాళ్ల జీవితంలో కొన్ని విలువలకు, మానవత్వానికి నిలబడేలా మలిచితే మానవీయ తెలంగాణకు కాళోజీ వేసిన పిల్లదారి రహదారిగా మారినట్లే, మార్పుకు స్ఫూర్తి అయినట్లే.

– ప్రొ॥హరగోపాల్

**(కాళోజీ కాహళి – కాళోజి శతజయంతి సంచిక సౌజన్యంతో)**

**చందాదారులుగా చేరండి!  చందాదారులను చేర్పించండి!!**

## మీ సహకారం మాకెంతో ముఖ్యం!

ఒక మాసపత్రికను తీసుకురావడం ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో వనరులు తక్కువే అయినప్పటికీ, ఒక మహత్తర సంకల్పంతో ఆరంభమైన దక్కన్‌ల్యాండ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే మీ అమూల్య సహకారాన్ని మేము కోరుతున్నాం.

పత్రికకు అధికసంఖ్యలో చందాదారులను చేర్పించడం ద్వారా, వాణిజ్య ప్రకటనలు అందించడం ద్వారా మీరు మీ వంతు సహకారాన్ని అందించవచ్చు. ముఖ్యంగా సమాజాన్ని చైతన్యవంతు లను చేయగల శక్తిసామర్థ్యాలున్న మేధావి, ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగవర్గాలకు చెందిన వారు ఈ బాధ్యతను స్వీకరించాల్సిందిగా కోరుతున్నాం. పత్రిక ప్రతీ పాఠకుడు మరో పది మందిని చందాదారుల రూపంలో పాఠకులుగా మార్చేందుకు ప్రయత్నించాలి.

- వార్షిక చందా (రూ. 150) రూపంలో దక్కన్‌ల్యాండ్‌ను మీకు తెలిసిన వారికి బహుమతిగా ఇవ్వవచ్చు.
- ఉద్యోగసంఘాల వారు తమ సభ్యుల కోసం ఏకమొత్తంగా నిర్దిష్ట సంఖ్యలో వార్షిక చందాలను చెల్లించవచ్చు.
- చందాలను దక్కన్‌ల్యాండ్ పేరిట డి.డి. లేదా చెక్కు, యం.ఓ. రూపంలో పంపించవచ్చు.

**మా చిరునామా:**

TRC
TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

**"CHANDRAM"** 490, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029.
Mobile: 9030626288

అట్టే చూస్తే అయ్యవారు కోతిలా కనపడతారు.

## మానవ కార్యకలాపాల పెరుగదల వల్లే

# వాతావరణ పరామితుల్లో మార్పులు

**టెరి సర్వేలో స్పందించిన విజయవాడవాసుల్లో
80 శాతం మంది అభిప్రాయం ఇదే**

- గత ఐదేళ్ళలో ఉష్ణోగ్రతలో పెరుగుదల, తీవ్ర సంఘటనలు చోటు చేసుకున్నాయని విజయవాడలో సర్వేలో పాల్గొన్నవారిలో 97 శాతం మంది అభిప్రాయపడ్డారు.
- గత ఐదేళ్ళలో వర్షపాతం తగ్గిందని 98 శాతం మంది పేర్కొన్నారు.
- పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెట్టపట్టాలతో సాగాలని 53 శాతం మంది భావించారు.

**ది** ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (టెరి) ఇటీవల టెరి పర్యావరణ సర్వే 2015 అంశాలను విడుదల చేసింది.

ఈ ఏడాది సర్వే దేశంలో నదులు ప్రవహించే ఏడు నగరాల్లో జరిగింది. యమునా నది ఒడ్డున ఢిల్లీ, గంగా తీరాన వారణాసి, మహానది ఒడ్డున కటక్, తపతి తీరాన సూరత్, నర్మద తీరాన జబల్పూర్, కృష్ణా ఒడ్డున విజయవాడ, బ్రహ్మపుత్ర తీరాన దిబ్రు గఢ్ వీటిలో ఉన్నాయి. ఈ అధ్యయనం ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించింది. మొత్తంపై పర్యావరణం, ఆరోగ్యం-పర్యావరణం, నదీతీర నగరాల్లో పర్యావరణం అంశాలు వీటిలో ఉన్నాయి.

విజయవాడ అధ్యయనం మొత్తం శాంపిల్ పరిమాణం 2040. వివిధ వయస్సులకు, వివిధ వృత్తులకు, వివిధ విద్య, ఆదాయ నేపథ్యాలు గలవారిని ఎంచుకోవడమైంది.

ఈ సందర్భంగా టెరి యాక్టింగ్ డైరెక్టర్-జనరల్ డాక్టర్ లీనా శ్రీవాస్తవ మాట్లాడుతూ, "ప్రజల దృక్పథం వాస్తవికతను ప్రతిబింబించవచ్చు లేదా ప్రతిబింబించకపోవచ్చు. కానీ, ప్రభుత్వాలపై, సామాజిక సమస్యల పట్ల స్పందనను, వారి రోజువారీ భయాలను ఇవి వ్యక్తం చేస్తాయి" అని అన్నారు.

టెరి ఫెలో ప్రకాష్ మాట్లాడుతూ, "వయస్సు, ఆదాయ స్థాయి, చదువు స్థాయిలతో సంబంధం లేకుండా పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజల ప్రగాఢ ఆందోళనను ఈ అధ్యయనం స్పష్టంగా వెల్లడించింది. అంతేగాకుండా, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, ఒకదాని కోసం మరో దాన్ని పణంగా పెట్టవద్దని విశ్వసించే ప్రజల శాతం అధికమవుతోందని కూడా వరుసగా జరిగిన సంవత్సర పర్యావరణ సర్వేలు వెల్లడించాయి" అని అన్నారు. సర్వే ఫలితాల వెల్లడి సందర్భంగా 'భారతీయ నగరాల్లో నదులపై ప్రజల దృక్పథం, అభిప్రాయం, ప్రవర్తన-అవగాహన'అంశంపై ప్యానెల్ డిస్కషన్ జరిగింది. చింతన్ డైరెక్టర్ భారతి చతుర్వేది, డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సెజల్ వోరా, స్వేచ్ఛ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విమలేందు ఝా, ఎన్ఐయూఏ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామల మణి పాల్గొన్నారు.


**విజయవాడ సర్వేలో ముఖ్యాంశాలు :**

- ☞ తమ నగరంలో నది స్వచ్ఛతను మెరుగు పర్చడంలో 'స్వచ్ఛ్ భారత్ అభియాన్' విజయం సాధించగలదని 62 శాతం మంది ఆశాభావంతో ఉన్నారు.
- ☞ తమ నగరంలోని నదిలో నీటి స్వచ్ఛత మొత్తం మీద బాగానే ఉందని 70 శాతం మంది పేర్కొన్నారు.
- ☞ గత ఏడాది నదిలోకి వదిలేసిన పారిశ్రామిక వ్యర్థాల పరిమాణం పెరిగిందని 91 శాతం మంది భావించారు.
- ☞ నది పరిస్థితిలో మార్పు తీసుకురావడంలో ఒక ప్రెషర్ గ్రూప్‌గా తీర్చిదిద్దడంలో యువత అతి ముఖ్యమైన వర్గమని 70 శాతం మంది గుర్తించారు.
- ☞ నది ఆరోగ్యానికి మురికివాడలు ముప్పుగా పరిణమిస్తున్నట్లు 96 శాతం మంది అభి ప్రాయపడ్డారు.

### నదీతీర నగరాల్లో పర్యావరణం

ఈ అధ్యయనం ప్రకారం, విజయవాడలోని నదీజలాల నాణ్యం మొత్తం మీద బాగానే ఉందని 63శాతం మంది అభిప్రాయపడ్డారు. 28శాతం మంది అంత బాగా లేదని పేర్కొన్నారు. 9శాతం మంది మాత్రమే బాగా ఉందని భావించారు.

నది ఒడ్డున పచ్చదనం పరిస్థితి అధ్వాన్నంగా మారిందని 64




అడక్కుంటే జోలె అడుక్కుపోతుంది.

శాతం మంది పేర్కొన్నారు. నదీజలాల్లో చేపల ఉనికిలో 2010 నుంచి ఎలాంటి మార్పు లేదని 48శాతం మంది భావించారు.

నగర మురికినీరు నదికి ముప్పుగా పరిణమిస్తున్నట్లు 99శాతం అంగీకరించారు. నదిలోకి మురికినీళ్ళను వదిలేందుకు ముందుగా వాటిని తగు విధంగా శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని 86శాతం భావించారు. గత ఏడాది కాలంలో నది లోకి విడుదల చేస్తున్న పారి శ్రామిక వ్యర్థాల్లో పెరుగుదల చోటు చేసుకున్నట్లు 90శాతం మంది పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ వ్యర్థాలను నది లోకి విడుదల చేస్తున్నట్లు 53శాతం మంది అభిప్రాయ పడ్డారు.

నది ప్రస్తుత నాణ్యత-పరిశుభ్రతలు ఆ స్థానిక ప్రభుత్వం లేదా మునిసిపల్ కార్పోరేషన్ బాధ్యత వహించాలని 93శాతం పేర్కొన్నారు. అందుకు వ్యకిగతంగా పౌరులే బాధ్యత వహించాలని కేవలం 3శాతం మాత్రమే అభిప్రాయపడ్డారు. నదీజలాలు (శుద్ధిచేయకుండానే) తాగేందుకు సురక్షితమని సుమారుగా 33శాతం మంది అభిప్రాయపడ్డారు.

నదికి సంబంధించిన అంశాలకు స్థానిక ప్రభుత్వం తగు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న వారిలో 75శాతానికి పైగా పేర్కొన్నారు. నది నాణ్యం, పరిశుభ్రత మెరుగుపర్చడంలో స్థానిక ప్రభుత్వం / మునిసిపల్ కార్పొరేషన్ అధికంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని 96 శాతం మంది భావించారు.

**మొత్తంపై పర్యావరణం**

గత ఐదేళ్ళలో వాయు నాణ్యత అధ్వాన్నంగా మారిందని విజయవాడలో ఈ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 84 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఆ తరు వాతి స్థానంలో, పచ్చదనం పరిస్థితి బాగా లేదని 74శాతం భావించారు. వ్యర్థాలు, వ్యర్థ జలాల నిర్వహణ మెరుగైందని 30శాతం మంది మాత్రమే పేర్కొన్నారు. తాగునీటి లభ్యత మెరుగుపడిందని 26శాతం మంది అన్నారు. మానవ కార్యకలాపాల పెరుగుదల వల్లే వాతావరణ పరామితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని సర్వేలో పాల్గొన్న వారిలో 80శాతం మంది అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్ళలో ఉష్ణోగ్రతలో పెరుగుదల, తీవ్రమైన వాతావరణ ఘటనలు చోటు చేసుకున్నాయని విజయవాడలో 97శాతం మంది అభిప్రాయ పడ్డారు. గత ఐదేళ్ళలో వర్ష పాతం తగ్గిందని 98శాతం మంది పేర్కొన్నారు. వాతావరణ మార్పు మానవులపై నేరుగా ప్రభావం కనబరుస్తుందని 80శాతం మంది అభిప్రాయపడ్డారు. వాయు కాలుష్యంపై ప్రభుత్వ విధానాల పై, అసలేవిధమైన విధానాలు, చట్టాలు లేవని 25శాతం అభిప్రాయపడ్డారు. విధానాలు, చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సరిగా అమలు చేయడం లేదని 30శాతం పేర్కొన్నారు.


నదుల నాణ్యతను మెరుగుపర్చడంలో 'స్వచ్ఛ్ భారత్ అభియాన్' విజయం సాధించ గలదని 62శాతం మంది ఆశాభావంతో ఉన్నారు. ఇదే అంశంపై 38శాతం మంది మాత్రం నిరాశాధోరణి వ్యక్తం చేశారు. పరిశుభ్రత డ్రైవ్ గురించి సర్వేలో పాల్గొన్న వారిలో, గృహిణులతో (58శాతం) పోలిస్తే ప్రభుత్వ ఉద్యోగులు (79శాతం), విద్యార్థులు (76శాతం) లలో అధిక భాగం సానుకూల ధోరణి వ్యక్తం చేశారు. కృష్ణా నదిని పరిశుభ్రం చేసేందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపడం ముఖ్యమని విజయం మీద నమ్మకం ఉన్న అందరూ భావించారు.

**ఆరోగ్యం -పర్యావరణం**


పర్యావరణ నాణ్యత మానవ ఆరోగ్యంపై తక్షణ ప్రభావం కనబరుస్తుందని సర్వేలో పాల్గొన్న వారిలో 99శాతం మంది అంగీకరించారు. వాయునాణ్యం తమ ఆరోగ్యంపై గణనీయ ప్రభావం కనబరుస్తోందని 40శాతానికి పైగా పేర్కొన్నారు. వ్యర్థాలు (32శాతం), నీటి నాణ్యం (28శాతం) ఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. అలర్జీలు, చర్మ కేన్సర్ లాంటి చర్మ వ్యాధులకు పర్యావరణమే కారణమని సర్వేలో పాల్గొన్న వారిలో 57శాతం మంది, ఆస్తమా, ఊపిరి తిత్తుల కేన్సర్ లాంటి వాటికి పర్యావరణం కారణమవుతోందని 43శాతం అభిప్రాయపడ్డా రు. నీళ్ళ ద్వారా సంక్రమించే నీళ్ళ విరోచనాలు, జాండిస్, కలరా లాంటి వ్యాధులకు పర్యావరణ నాణ్యత అధ్వాన్నంగా ఉండడమే కారణమని 35శాతం మంది పేర్కొన్నారు. నగరం గుండా ప్రవహించే నది నాణ్యత తమ ఆరోగ్యంపై తక్షణ ప్రభావం కనబర్చగలదని 98శాతం అభిప్రాయపడ్డారు.

– దక్కన్ న్యూస్

**గత ఐదేళ్ళలో పర్యావరణ పరిస్థితిలో మార్పులు**




**గత ఐదేళ్ళలో పర్యావరణ పరిస్థితిలో మార్పులు**




అడక్కుండ చెప్పులిచాడు, అడిగితే గుఱ్ఱమిస్తాడని అనుకొన్నట్లు

# బానప్ప మృతిపై న్యాయవిచారణ జరిపించాలి

## 'మానవ హక్కుల వేదిక' నివేదిక – డిమాండ్లు

**మా**రేడ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసిన గాంధీ నగర్ బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ బానప్పను పోలీసులు వదిలిన తరువాత తెల్లవారి అస్వస్థతకు గురై మరణించిన సంఘటనపై ఆరుగురు సభ్యులతో కూడిన మానవ హక్కుల వేదిక బృందం 4.8.2015 నాడు పర్యటించి వివరాలు సేకరించింది. ఈ బృందం మరణించిన బానప్ప భార్యను, ఇతర కుటుంబ సభ్యులను గాంధీ నగర్, వాల్మీకి నగర్ బస్తీకి ప్రజలను, నాయకులను, స్థానిక వైద్యుడిని, మారేడ్‌పల్లి పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను కలిసి వివరాలను సేకరించడం జరిగింది.

ఆదివారం రాత్రి బోనాల పండుగకు సంబంధించిన ఊరేగింపు మారేడ్‌పల్లి మెయిన్‌రోడ్డు మీదుగా గాంధీనగర్ వైపు వస్తుండగా పెట్రోలు పంపు దగ్గర సివిల్ దుస్తుల్లో వున్న కానిస్టేబుల్‌కు ఊరేగింపులో వున్న వారికి చిన్న ఘర్షణ జరిగిందనీ, ఆయన గాంధీనగర్‌లో బంధువుల ఇంటికి వచ్చి ఊరేగింపులో పాల్గొన్నాడనీ, జరిగిన చిన్న తోపు లాటలో ఆయన కూడా వున్నట్టుందనీ బస్తీవాసులు మాతో తెలిపారు. అది అతి చిన్న సంఘటన కావడం వల్ల ఏమీ పట్టించుకోకుండా ఊరే గింపు కొనసాగించి తమ బస్తీలోకి వెళ్లామని మేము కలిసిన ప్రజలు తెలిపారు. పోలీసు కానిస్టేబుల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తమకేమీ తెలియదని కూడా వారు చెప్పారు. తరువాత రాత్రి 9.45 ప్రాంతంలో ఇంట్లో అన్నం తింటున్న తన భర్త బనప్పను మాట్లాడి పంపిస్తామని చెప్పి మారేడ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు సంబంధించిన కానిస్టేబుల్ తీసుకుకెళ్లారనీ, తన భర్త అప్పుడు కొంచెం మద్యం మత్తులో వున్నాడనీ, బోనాల పండుగ కావడంతో చాలా మందితో పాటు తన భర్త కూడా మద్యం తాగాడనీ, రాత్రి 11 గంటల వరకు కూడా బానప్ప రాకపోవడంతో ఆయన తల్లి, భార్య సుమిత్ర, తమ్ముడు అర్జున్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి బానప్పను వదిలిపెట్టమని అడిగామనీ, గంట సేపు వేచి వున్న తరువాత పోలీసులు లోపలికి పిలిచి బానప్ప బాగా మద్యం మత్తులో వున్నాడనీ, రేషన్‌కార్డు, రూ.500 జమానతు డబ్బు తీసుకుని ఉదయం వస్తే వదిలి పెడతామని అన్నారని వారు చెప్పారు. దాని ప్రకారంగానే ఉదయం 8.30 గంటలకు రేషన్‌కార్డు, రూ.500 ఇచ్చి తమ అన్నను ఆటోలో ఇంటికి తీసుకువచ్చామనీ తమ్ముడు అర్జున్ తెలిపారు. ఆటోలో ఏమీ మాట్లాడలేదనీ, ఇంటికి రాగానే మాట్లాడే ప్రయత్నం చేస్తే మాటలు రాక కండ్ల నీళ్లు పెట్టుకున్నాడనీ, చాయ కూడా తాగలేకపోయాడనీ, గొంతు దగ్గర నల్లగా వాతపడి వాచిందనీ, కాళ్లు కూడా బాగా వాచి వున్నాయనీ ఆయన తల్లి తెలిపింది.

"ఈ చిన్న సంఘటనలో పోలీసులు ప్రతిష్టకు పోకుండా వుండి వుంటే బానప్ప ప్రాణాలు పోయేవి కావని" ఈ సంఘటనను లోతుల్లోకి వెళ్లి పరిశీలించిన మా బృందం ప్రగాఢంగా అభిప్రాయపడుతున్నది. బానప్పపై అకారణంగా ఆగ్రహం ప్రదర్శించి, ఆయనపై బల ప్రయోగం చేయడం వల్లే ఆకస్మికంగా మరణించాడనీ మేము భావించాల్సి వస్తోంది. ఇక్కడ నివసించే వారంతా ఎక్కువగా దినసరి కూలీలు. బానప్ప భార్య కూడా మూడు ఇండ్లల్లో పనిచేస్తుంది. మారేడ్‌పల్లి పోలీసులు నిత్యం తమను వేధిస్తుంటారనీ, చిన్న సంఘటన జరిగినా తీసుకెళ్లి లంచం ఇచ్చిన తరువాతనే వదిలిపెడతారనీ, తమ బస్తీపై పోలీసులకు చాలా కోపం వుందనీ ప్రజలు చెప్పారు. ఈ బస్తీలో దాదాపు 30 కుటుంబాలు 40ఏండ్ల క్రితం కర్ణాటక నుండి వలస వచ్చాయి. బానప్పది కూడా అటువంటి కుటుంబమే.

> **ఉదయం 8.30 గంటలకు రేషన్‌కార్డు, 500 రూపాయలు ఇచ్చి తమ అన్నను ఆటోలో ఇంటికి తీసుకువచ్చామని తమ్ముడు అర్జున్ తెలిపారు. ఆటోలో ఏమీ మాట్లాడలేదనీ, ఇంటికి రాగానే మాట్లాడే ప్రయత్నం చేస్తే మాటలు రాక కండ్ల నీళ్లు పెట్టుకున్నాడనీ, టీ కూడా తాగలేకపోయాడనీ, గొంతు దగ్గర నల్లగా వాతపడి వాచిందనీ, కాళ్లు కూడా బాగా వాచి వున్నాయనీ ఆయన తల్లి తెలిపింది.**

**డిమాండ్లు : -**

- పోలీసులు ఆధీనంలో ఒక రాత్రి వుండి అనుమానాస్పద స్థితిలో మరణించిన బానప్ప మరణంపై జిల్లా జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలి. (పోలీసు కస్టడీ మరణాలన్నింటికీ జిల్లా జడ్జిచే విచారించాలన్న నియమం వున్నప్పటికీ ప్రభుత్వం ఆర్డీవోతో మాత్రమే విచారణ చేయిస్తూ వస్తుంది.)
- బానప్ప భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఏదైనా ఒక స్కీములో ఇల్లు మంజూరు చేయాలి.
- పోలీసు స్టేషన్‌పై దాడి చేశారనే నెపంతో యువకులను, ప్రజలను అరెస్టు చేసి వేధించవద్దు
- బస్తీ ప్రజలపై వేధింపులు మాని స్నేహపూరిత వాతావరణం నెలకొల్పడానికి పోలీసులు, బస్తీ పెద్దలు కృషి చేయాలి.

– మా.హ.వే.

అడగననిదే అమ్మయినా పెట్టదు

# పరిమితులున్నా.. ప్రజలకెంతో మేలు!

**టీఆర్‌సీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కార్యకర్త రాకేష్ రెడ్డితో ముఖాముఖి**




**ఎంపీకి, ఎమ్మెల్యేకి సమాచారం పొందేందుకు ఉన్న హక్కులు పౌరులకు కూడా అందాయి. ఇదంతా బాగానే ఉంది.. కానీ అమలు ఎలా? చట్టంలో సమాచారం అంటే ఏమిటో నిర్వచనం కూడా ఇచ్చారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే మనం అడిగిన ప్రశ్న ఆ నిర్వచనం పరిధిలోకి వస్తుందో లేదో తెలుసుకోవాలి.**

**స**మాచార హక్కు చట్టం కొన్ని సందర్భాల్లో బ్రహ్మాస్త్రంగా ఉపయోగపడినప్పటికీ, మరికొన్ని సందర్భాల్లో అధికార వర్గాలు దాన్ని పూచిక పుల్లలా పక్కనపడేసిన ఉదంతాలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సమర్థంగా వినియోగించుకునే అంశంపై తెలంగాణ రిసోర్స్ సెంటర్ (టీఆర్‌సి) ఏప్రిల్ 4న 169వ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లో హిమాయత్‌నగర్‌లోని 'చంద్రం' భవన్‌లో ఈ కార్య క్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కార్యకర్త రాకేష్ రెడ్డితో ముఖాముఖిని ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ 'చర్చ' పై దక్కన్ ల్యాండ్ ప్రత్యేక కథనం...

**ఇదీ నేపథ్యం...**

ఈ చట్టం రావడానికి పెద్ద చరిత్ర ఉంది. అది తెలుసుకోవడం కూడా ముఖ్యమే. 1990 దశకంలో ఉపాధి హామీ పథకం తరహాలో పనికి ఆహారం పథకం ఉండేది. కూలీలకు సరైన డబ్బులు ఇస్తున్నారా, సరైన ఆహారం ఇస్తున్నారా లేదా అనే సందేహాలు ఉండేవి. బేవార్ (రాజస్థాన్)లో ఈ పథకం కింద పని చేస్తున్న నిరక్షరాస్యులు సంబంధిత మస్టర్ రోల్ కాపీలు అడిగారు. రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం అది రహస్యం అని అంది. వివరాలు ఇవ్వబోమని పేర్కొంది. మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ (ఎంకేఎస్) వారు నిరాహారదీక్ష చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అది సంచలనం సృష్టించింది. సీఎం స్వయంగా దిగివచ్చి ఆ వివరాలు వెల్లడించేందుకు అంగీకరించారు. అలా ఈ చట్టానికి నాంది పడింది. 2005 కంటే ముందు దాదాపు పది రాష్ట్రాలు ఇలా ఈ చట్టం చేశాయి. 1995 ప్రాంతంలో జాతీయస్థాయిలో ఒక ఉద్యమం మొదలైంది. ఎన్‌డీఏ హయాంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఈ తరహా చట్టం తెచ్చేందుకు ప్రయత్నించినా సఫలం కాలేకపోయింది. యూపీఏ తన మేనిఫెస్టోలో ఈ చట్టం తెస్తామని చెప్పింది. 2005లో ఈ బిల్లు చట్టంగా మారింది. అక్టోబర్ 12 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఇది చాలా చిన్న చట్టం. 31 సెక్షన్లు ఉన్నాయి. ఇందులో మనకు పనికొచ్చేవి 8, 9 సెక్షన్లు ఉన్నాయి. దీని రూపకల్పనలో ప్రధాన పాత్ర వహించింది ప్రజాసంఘాలే. ప్రభుత్వం చేసిన మార్పుచేర్పులు తక్కువే. దేశంలో మొత్తం మీద 5 వేల చట్టాలు ఉన్నా, దేనికీ లేని ప్రత్యేకత ఉంది. మిగితా చట్టాలకు ఏ విభాగానికి ఆ విభాగంగా పరిమితి ఉంటుంది. దీనికి మాత్రం అలాంటి పరిమితులు లేవు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రపతి భవన్ వరకు అన్నింటికీ ఇది వర్తిస్తుంది. అదే దీని ప్రత్యేకత. జమ్మూ కాశ్మీర్‌కు విడిగా ఆ రాష్ట్రస్థాయిలో చట్టం ఉంది. 2009లో అది వచ్చింది. మొత్తం మీద, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటే పాలన బాగుంటుంది అనేది ఈ చట్టం ముఖ్యలక్ష్యం.

మనం గనుక సరిగా మానిటర్ చేస్తే అవినీతికి ఆస్కారం తక్కువగా ఉంటుంది. ప్రభుత్వం వ్యయం చేసే నిధులు లబ్ధిదారులకు చెందే అవకాశం ఉంటుంది. ఈ చట్టం ఎలా అమలు అవుతుందో చూస్తే... ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం అంతా ప్రజలకు చేరాల్సిన సమాచారం. ఎంపీకి, ఎమ్మెల్యేకి సమాచారం పొందేందుకు ఉన్న హక్కులు పౌరులకు కూడా అందాయి. ఇదంతా బాగానే ఉంది కానీ అమలు ఎలా? చట్టంలో సమాచారం అంటే ఏమిటో నిర్వచనం కూడా ఇచ్చారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే మనం అడిగిన ప్రశ్న ఆ నిర్వచనం పరిధిలోకి వస్తుందో లేదో తెలుసుకోవాలి. సమాచారం అంటే ఏమిటో కూడా తెలిపారు. ఈ చట్టం సమాచారం అందించేందుకే. సమస్యలు పరిష్కరించడం దీని లక్ష్యం కాదు. అయితే చాలా సందర్భాల్లో ఆ సమాచారం ఇచ్చే ప్రక్రియలో భాగంగా తప్పులు సరి దిద్దుకోవడం వల్ల సమస్యలు పరిష్కారమవుతున్నాయి.

చట్టం అమలుకు ప్రతీ విభాగంలో మూడు అంచెల వ్యవస్థ ఉంది.

అడవిపంది చేనుమేసిపోతే, ఊరపంది చెవులు కోసినట్లు

> **ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేసుకోవాలంటే... మనకు ఏ సమాచారం కావాలో అవగాహన ఉండాలి. ఏ విభాగం నుంచి ఆ సమాచారం లభిస్తుందో తెలిసి ఉండాలి. అప్పుడు దరఖాస్తు రాయడం ప్రారంభించాలి. ఇతర చట్టాలతో పోలిస్తే, దీన్ని వాడుకోవడం తేలిక. సామాన్యులు సైతం దీన్ని వాడుకోవచ్చు. నిర్దిష్ట ఫార్మాట్, నిర్దిష్ట పత్రం అంటూ ఏవీ ఉండవు. ఏం కావాలో స్పష్టంగా, సూటిగా అడగాలి.**

దిగువ స్థాయిలో సహాయ ప్రజాసమాచార అధికారి ఉంటారు. వీరెవ రూ కొత్తగా నియమితులైన వారు కాదు. ప్రస్తుతం ఉన్న అధికారులకే ఈ బాధ్యతలు అప్పగించారు. దిగువ స్థాయిలో గ్రామపంచాయితీ స్థాయిలో గ్రామ కార్యదర్శికి ఈ బాధ్యతలుంటాయి. అంగన్‌వాడీకి వెళ్తే అంగన్‌వాడీ వర్కర్ ఈ బాధ్యతలు చేపడుతారు. మండలస్థాయి, జిల్లా స్థాయిలో కూడా ఆయా హోదాల్లో ఈ ముగ్గురు అధికారులు ఉంటారు. అంటే రాష్ట్రపతిభవన్‌లో ఈ ముగ్గురు అధికారులు ఉంటారు. మండలస్థాయిలోనూ ఈ ముగ్గురు అధికారులు ఉంటారు. గ్రామ స్థాయిలో మాత్రం సహాయ అధికారి ఉంటారు. సీనియర్ అధికారులను నియమించాలని చట్టం చెబుతోంది.

ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేసుకోవాలంటే... మనకు ఏ సమాచారం కావాలో అవగాహన ఉండాలి. ఏ విభాగం నుంచి ఆ సమాచారం లభిస్తుందో తెలిసి ఉండాలి. అప్పుడు దరఖాస్తు రాయడం ప్రారంభించాలి. ఇతర చట్టాలతో పోలిస్తే, దీన్ని వాడుకోవడం తేలిక. సామాన్యులు సైతం దీన్ని వాడుకోవచ్చు. నిర్దిష్ట ఫార్మాట్, నిర్దిష్ట పత్రం అంటూ ఏవీ ఉండవు. ఏం కావాలో స్పష్టంగా, సూటిగా అడగాలి. ఒక పాఠశాల గురించి అడగదలిస్తే.. ఏ స్కూల్, దేనికి సంబంధించి ఎన్నేళ్ళ సమాచారం కావాలి లాంటివి. ఇది అభ్యర్థన కాదు.. హక్కు. కారణాలు చెప్పాల్సిన అవసరం లేదు. దరఖాస్తు రాసిన తరువాత స్వయంగా లేదా పోస్ట్ ద్వారా ఇవ్వవచ్చు. ఈ హక్కు అమలు బాధ్యత రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఉంటుంది.

ఈ చట్టం కింద సమాచారం కోరేవారు దరఖాస్తు రుసుము చెల్లించాలి. గ్రామస్థాయి సమాచారం ఉచితం. మండలస్థాయిలో సమాచారం కావాలంటే రూ.5, జిల్లాస్థాయి, ఆపై స్థాయి సమాచారం కోసం రూ.10 చెల్లించాలి. వైట్ రేషన్ కార్డు ఉంటే దాని జిరాక్స్ పెడితే ఈ ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. తెలంగాణ ప్రభుత్వ సంస్థలకైతే, నగదు, డి.డి., ఇండియన్ పోస్టల్ ఆర్డర్, నాన్ జ్యుడిషియల్ కోర్టు ఫీజు స్టాంపు, చలాన్ ద్వారా కూడా చెల్లించవచ్చు. కేంద్ర విభాగాలకైతే నాన్ జ్యుడిషియల్ కోర్టు ఫీజు స్టాంప్ మినహా పై రూపాల్లో చెల్లించవచ్చు. ఆన్‌లైన్ ద్వారా కేంద్ర సంస్థల నుంచి సమాచారం పొందవచ్చు. దరఖాస్తు రెండు ప్రతులు తీసుకెళ్ళి మన వద్ద ఉంచుకునే కాపీపై వారి స్టాంపు వేయించుకోవాలి. సంతకం తీసుకోవాలి. తేదీ వేయించుకోవాలి.

చట్టంలో మరో ప్రధానాంశం కాలవ్యవధి. 30 క్యాలెండర్ దినాల్లోగా సమాచారం అందించాల్సి ఉంటుంది. ఆలోగా రాకుంటే, ఫస్ట్ అప్పీల్ వేసుకోవచ్చు. మూడు అంచెల వ్యవస్థలో పైన ఉండేది ఈ ఫస్ట్ అప్పిలేట్ అధికారి. ఏ సమాచారం రాకున్నా, వచ్చిన సమాచారం రాకున్నా ఫస్ట్ అప్పిలేట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒరిజనల్ దరఖాస్తు జిరాక్స్ జోడించి దీన్ని అందించాలి. తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు. 30 నుంచి 45 రోజుల్లోగా దీన్ని పరిష్కరించాలి. చట్టప్రకారం ఆయన క్వాజీ జ్యుడిషియల్ అధికారి. పిఐఒకు ఆదేశాలు జారీ చేసే అధికారం కూడా ఉంటుంది. ఆ అధికారిని, దరఖాస్తుదారును పిలిచి వివరాలు తెలుసుకోవచ్చు. ఇక్కడ కూడా గడువులోగా పరిష్కారం కాకుంటే, సెకండ్ (ఫైనల్) అప్పీల్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో రాష్ట్ర సమాచార కమిషన్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కేంద్ర సమాచార కమిషన్ ఉంటుంది. కమిషన్‌కు సెకండ్ అప్పీల్ చేసుకోవాలి.

చట్టంలో ఉన్న లొసుగు ఏమిటంటే, సెకండ్ అప్పీల్ పరిష్కరించేందుకు కాలవ్యవధి లేదు. దీనికి ప్రభుత్వ వర్గాలు చెప్పిన కారణం ఏమిటంటే...కమిషన్ అనేది కోర్టు లాంటిది. కోర్టుకు కాలవ్యవధి పెట్టనప్పుడు దీనికి కూడా పెట్టలేం అని. అది ఇప్పుడు మనల్ని వెంటాడుతోంది. కమిషన్ అనేది ఈ అప్పీళ్ళను పరిష్కరించాలి. సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు కమిషన్‌కు ఉంటాయి. నోటీసులు, సమన్లు జారీ చేయవచ్చు. హియరింగ్‌కు పిలుస్తారు. దరఖాస్తుదారులను, అధికారులను పిలుస్తారు. దరఖాస్తుదారు పోకపోయినా, అధికారి మాత్రం తప్పనిసరిగా హాజరుకావాలి. జాప్యానికి కారణాలేంటో పరిశీలిస్తారు. పిఐఒ కావాలని ఇవ్వకపోతే మాత్రం కమిషన్ ఆ అధికారికి జరిమానా విధిస్తుంది. రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25000 వరకు జీతంలో కట్ అయ్యే విధంగా జరిమానా వేయవచ్చు. క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా సిఫారసు చేయవచ్చు. కావాల్సిన సమాచారాన్ని ఆయా శాఖల నుంచి తెప్పించుకోవచ్చు. ఇంకా మరెన్నో అధికారాలు ఉంటాయి.

చట్టంలో, అమలులో లోపాలు ఉన్నాయి. కాదనడం లేదు. అదే సమయంలో ఉన్న చట్టాన్ని వీలైనంతగా ఎలా ఉపయోగించుకోవాలో చూద్దాం. దీన్ని మూడు విధాలుగా వాడుకోవచ్చు. ప్రభుత్వ సేవలు పొందడంలో ఆలస్యం జరగడం, మనకు రావాల్సింది మనకు రాకపోవడం వంటి సందర్భాల్లో దీన్ని వాడుకోవచ్చు. కుంభకోణాలు, అవినీతి, అధికార దుర్వినియోగం బయటపెట్టేందుకు దీన్ని ఉపయోగించుకోవచ్చు. ప్రజా ఉద్యమాల్లోనూ దీన్ని వాడుకోవచ్చు. తెలంగాణ ఉద్యమంలోనూ దీన్ని వాడుకున్న సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వ సేవల విషయానికి వస్తే... గ్రామస్థాయిలో తీసుకుంటే, సంక్షేమ పథకాల కోసం వినియోగించుకోవచ్చు. ఎంత మంది లబ్ధి పొందారో తెలుసుకో

అడవినిగాచిన వెన్నెల, ముదిముని చేసున పెండ్లి

వచ్చు. ఎన్ని రిజెక్ట్ అయ్యాయో తెలుసుకోవచ్చు. చాలా మంది ఈ విధంగా పెన్షన్ లాంటివి పొందారు. తప్పుడు సమాచారం ఇస్తే అది క్రిమినల్ అఫెన్స్ అవుతుంది. అందుకే ప్రభుత్వ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ఇష్టపడరు. తప్పు చేసి ఉంటే సరిదిద్దుకొని సరైన సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు.

యూపీఏ ఉన్నప్పుడు పౌరసేవల చట్టం తెచ్చే ప్రయత్నం చేశారు. రాష్ట్రస్థాయిలో ఈ చట్టం తెచ్చేందుకు మనం ప్రయత్నించవచ్చు. దీన్ని కూడా హక్కులాగా తీసుకువస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి. పౌర సేవల ఫిర్యాదులను రాతపూర్వకంగా చేసి ఆధారాలు మన దగ్గర ఉంచుకోవాలి. ఆ తరువాత సమాచార హక్కు కింద దరఖాస్తు చేసుకుంటే ఫలితం ఉండే అవకాశం ఉంటుంది. తమ ఫిర్యాదుపై ఏ చర్య తీసుకున్నారని ఆర్‌టీఐ యాక్ట్ కింద కోరవచ్చు. ఉదాహరణకు ఓ వ్యక్తి తమ ప్రాంతంలో ఎన్ని ఓపెన్ మ్యాన్‌హోల్స్ ఉన్నాయి అని అడిగారు. ఇది ప్రాణరక్షణకు సంబంధించింది కాబట్టి 48 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని కోరారు. మూడువారాల తరువాత ఆయనకు సమాధానం వచ్చింది.. ఏమని ఎలాంటి ఓపెన్‌మ్యాన్ హోల్స్ లేవని. ఈ వ్యవధిలో అధికారులు ఆ మ్యాన్‌హోల్స్‌కు మూతలు అమర్చారు.

ఇక అవినీతి, కుంభకోణం, అధికార దుర్వినియోగం లాంటి విషయానికి వస్తే... నోటింగ్స్ కోరవచ్చు. ప్రతీ ఫైలులో ఎడమ, కుడి పక్కన అధికారులు తమ నోట్ రాస్తుంటారు. అవి కూడా ఫైల్‌లో భాగమే. ఫైల్ కాపీ తీసుకుంటే ఏ అధికారులు సంతకం చేశారు, ఎవరెవరు పరిశీలించారు లాంటి వివరాలు తెలుస్తాయి. సివిల్ పనులు (బ్రిడ్జి, రోడ్..) విషయానికి వస్తే, మనకు కొంత సబ్జెక్ట్ పరిజ్ఞానం కూడా అవసరమవుతుంది. ఇలాంటి పనులకు ఎన్నో రకాల సాంకేతిక అంశాలపై ఫైల్స్ నిర్వహిస్తుంటారు. ఏ రికార్డు అడిగితే ఏమి తెలుస్తుందో అవగాహన ఉండాలి. మెజర్‌బుక్ లాంటి రికార్డులెన్నో ఉంటాయి. నిపుణుల సలహా తీసుకోవాలి. సరే... సమాచారం అందిన తరువాత ఏం చేయాలి... మీడియాకు ఇవ్వవచ్చు లేదా లోకాయుక్తను ఆశ్రయించవచ్చు. లేదా సోషల్‌మీడియాలో ప్రాచుర్యంలోకి తీసుకు రావచ్చు.

సామాజిక అంశాలపై అడ్వకసీ కోసం కూడా ఈ చట్టాన్ని వాడుకోవచ్చు. శైలేష్ గాంధీని ఉదాహరణగా తీసుకోవచ్చు. సీఆర్‌పీసీలో ఒక సెక్షన్ ఏం చెబుతుందంటే, అండర్‌ట్రయల్స్ గనుక, తమకు పడే అవకాశం ఉన్న గరిష్ఠ శిక్షలో సగభాగం కంటే ఎక్కువ గనుక జైల్లో ఉండి ఉంటే, వారు ఆటోమేటిక్‌గా బెయిల్ పొందవచ్చు. ఉదాహరణకు నేరం రుజువై మూడేళ్ళ శిక్ష పడే అవకాశం ఉన్న సందర్భాల్లో, ఏడాదిన్నర గనుక జైల్లో ఉంటే, బెయిల్ ఆటోమేటిక్‌గా పొందే అవకాశం ఉంది. శైలేష్‌గాంధీ ఈ విధమైన సమాచారం కోరారు. ఎంతమంది అండర్‌ట్రయల్స్ తమకు పడే అవకాశం ఉన్న గరిష్ఠ శిక్షలో సగభాగం కంటే ఎక్కువ కాలం జైల్లో ఉన్నారని ప్రశ్నించారు. అప్పట్లో ఇది బాగా సంచలనం సృష్టించింది. కొన్ని వేల మంది పేర్లు బయటకొచ్చాయి. వారంతా బెయిల్‌కు అర్హులైనారు. అదే విధంగా చిన్న పిల్లలు కూడా

**తమ ఫిర్యాదుపై ఏ చర్య తీసుకున్నారని ఆర్‌టీఐ యాక్ట్ కింద కోరవచ్చు. ఉదాహరణకు ఓ వ్యక్తి తమ ప్రాంతంలో ఎన్ని ఓపెన్ మ్యాన్‌హోల్స్ ఉన్నాయి అని అడిగారు. ఇది ప్రాణరక్షణకు సంబంధించింది కాబట్టి 48 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని కోరారు. మూడువారాల తరువాత ఆయనకు సమధానం వచ్చింది.. ఏమని ఎలాంటి ఓపెన్‌మ్యాన్ హోల్స్ లేవని. ఈ వ్యవధిలో అధికారులు ఆ మ్యాన్‌హోల్స్‌కు మూతలు అమర్చారు**

ఈ సమాచార హక్కు వినియోగించుకుంటున్నారు. జనన ధ్రువపత్రం ఉన్న నవజాత శిశువు కూడా సమాచార హక్కు చట్టం వినియోగించుకోవచ్చు. భారతీయ పౌరులైతే చాలు. ఈ చట్టం ఉపయోగించుకొని ఓ బాలుడు స్కాలర్‌షిప్ పొందాడు. తమ రాష్ట్రంలో పులుల సంఖ్య ఎంతనో ఓ బాలిక తెలుసుకోగలిగింది.

**ప్రజలకు ఆయుధం : వేదకుమార్**

సమాచార హక్కు ప్రజలకు ఒక ఆయుధం లాంటిది. ఈ చట్టం కోసం ఎంతో మంది కృషి చేశారు. ఎంతోమంది దీన్ని వినియోగించుకున్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కూడా పలు సందర్భాల్లో దీన్ని ఉపయోగించింది. ఈ హక్కు సమాచారాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేసింది. వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బందిలో దీనిపై అవగాహన పెంచేందుకు ప్రయత్నించింది. పర్యావరణవేత్తలు, విద్యావేత్తలు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద అంతా ఒక్కటిగా కలసి పని చేశాం. ఒక వారం రోజుల పాటు ఈ ఫోరమ్‌లో ఉన్న సంఘాల వారంతా ఒక్కొక్కరు ఒక్కో విభాగాన్ని తీసుకొని దీనిపై అధికారుల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేశాం. ఆయా విభాగాల్లో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లను నియమించేందుకు కృషి చేశాం. హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశాం. ఈ ప్రయత్నాల్లో రాకేష్ లాంటి వారు ఎంతో కీలకంగా పని చేశారు. తన ఐటీ పరిజ్ఞానాన్ని ఆయన ఇందుకు వినియోగించారు. ఎన్నికల సందర్భంగా కూడా ఆయన ఎంతో కీలకంగా పని చేశారు. ఎలక్షన్‌వాచ్‌లో ఆయన కీలకపాత్ర వహించారు. అభ్యర్థుల నేరచరితను వెలికితీయడంలో ప్రముఖంగా కృషి చేశారు. ఈ విషయంలో బెదిరింపులు కూడా వచ్చాయి. మనం వారం రోజుల్లో చేసే పని ఆయన ఒక్క పూటలో చేస్తారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచే తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

**చార్వాక చండాల**

సమాచారం ఇవ్వాల్సిన వారు దాన్ని తప్పించుకునే మార్గాలు అన్వేషిస్తుంటారు. నేను హైకోర్టు రిజిస్ట్రార్ నుంచి ఒక సమాచారం కోరా

అడవి నక్కలకు కొత్వాలు ఆజ్ఞలా?

ను. ఆయన స్పెషల్ జడ్జ్ ర్యాంక్. ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పుడు ఆర్‌టీఐ యాక్ట్ కింద సమాచారం ఎందుకు కోరారని ప్రశ్నించారు. ఏ మార్గం ఎంచుకోవాలన్నది నాకు ఉన్న హక్కు. నా ప్రశ్నలకు వారు సమాధానం ఇవ్వలేదు. నేను ఫస్ట్ అప్పిలేట్‌కు వెళ్ళాను. అక్కడా నాకు న్యాయం జరగలేదు. నేను కమిషన్‌కు వెళ్ళాలి. దానికి టైమ్ లిమిట్ లేదు. మరి నాకు న్యాయం జరిగేదెలా? ఇలా చూస్తే ఈ చట్టం ద్వారా మనకు కలిగే ప్రయోజనం ఏమీ లేదు. మన దగ్గర స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఉంది. ఇక్కడ ఉండే వారు ఎక్కువ మంది రిటైర్డ్ బ్యూరోక్రాట్లు. ఎంతమందికి జరిమానా విధించారో తెలిపాల్సిందిగా కమిషన్ కోరితే అందుకు వారు నిరాకరించారు. ఇదీ పరిస్థితి.

**ప్రశ్న:** ప్రభుత్వంలో ఏయే విభాగాల్లో, పథకాల్లో అవినీతి జరిగే అవకాశం ఉంది? ఏ విధంగా ప్రజలు నిఘా వేయవచ్చు?

**జవాబు:** దేశంలో అతి కొద్ది మంది మాత్రమే ఆర్‌టీఐ యాక్ట్ వినియోగిస్తున్నారు. అంతా గనుక వినియోగించుకుంటే వ్యవస్థ కుప్ప కూలుతుంది. అందుకే ఈ చట్టంలోనే ఒక ప్రతిపాదన పెట్టారు. ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా కొన్ని అంశాలను స్వచ్ఛందంగా చెప్పాలి. లబ్ధిదారుల వివరాలు లాంటివన్నీ ఇందులో ఉంటాయి. మన ఊరు-మన ప్రణాళిక కింద పంచాయత్‌రాజ్ విభాగం తమ వెబ్‌సైట్‌లో సమగ్ర సమాచారం ఉంచింది. ఇది ఇంటర్నెట్ వాడేవారికే అందుబాటులో ఉంది. మనం ఏం చేయాలంటే ముఖ్యమైన సమాచారాన్ని ఆఫ్‌లైన్‌లో గ్రామీణులకు అందుబాటులో ఉంచాలి. పెద్ద పెద్ద పోస్టర్లు ఈ వివరాలతో వేయాలి. ప్రతీ స్కీమ్‌ను పారదర్శకంగా ఈ విధంగా చేయాలి. ఆన్‌లైన్‌లోనే గాకుండా ప్రజలకు చేరేలా చేయాలి. అవినీతిని పూర్తిగా రూపుమాపలేకపోయినా, అవినీతికి పాల్పడే అవకాశాలను తొలగించుకుంటూ రావాలి. పటిష్ఠ లోకాయుక్త వ్యవస్థ రూపొందించుకోవాలి. ప్రధాన స్కీమ్‌ల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తేవాలి. ఎక్కడ, ఎందుకు, ఎలా ఖర్చు చేస్తున్నారో గమనించాలి.

**ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా కొన్ని అంశాలను స్వచ్ఛందంగా చెప్పాలి. లబ్ధిదారుల వివరాలు లాంటివన్నీ ఇందులో ఉంటాయి. మన ఊరు - మన ప్రణాళిక కింద పంచాయత్‌రాజ్ విభాగం తమ వెబ్‌సైట్‌లో సమగ్ర సమాచారం ఉంచింది. ఇది ఇంటర్నెట్ వాడేవారికే అందుబాటులో ఉంది. మనం ఏం చేయాలంటే ముఖ్యమైన సమాచారాన్ని ఆఫ్‌లైన్‌లో గ్రామీణులకు అందుబాటులో ఉంచాలి. పెద్ద పెద్ద పోస్టర్లు ఈ వివరాలతో వేయాలి. ప్రతీ స్కీమ్‌ను పారదర్శకంగా ఈ విధంగా చేయాలి.**

**ప్రశ్న:** రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ కమిషనర్లు ఎవరిని నియమించాలో ప్రజా సంఘాలు సూచిస్తే బాగుంటుంది?

**జవాబు:** తెలంగాణకు కొత్త కమిషన్ ఎంపిక చేయాల్సి ఉంది. ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. దానిపై మనం దృష్టి పెట్టాలి.

**ప్రశ్న:** ఆర్‌టీఐ యాక్ట్ వల్ల ఇప్పటి వరకు కలిగిన ప్రయోజనాలను సమీక్షించాలి. ఎన్నో సందర్భాల్లో స్టేట్ కమిషన్ దగ్గర దరఖాస్తులు నిలిచిపోతున్నాయి.

**జవాబు:** సమాచార హక్కు వల్ల ఎన్నో కుంభకోణాలు బయటపడ్డాయి. వాటి వెలికితీత మూలాలు ఈ చట్టం వినియోగించుకోవడంలోనే ఉన్నాయి. ఈ చట్టానికి ప్రాచుర్యం కల్పించాలి.

కార్యక్రమంలో శ్రీరాం, సందీప్, ఉదయానంద్, బసవరాజు, కొమ్మిడి నర్సింహారెడ్డి, రాఘవేంద్రరెడ్డి, డి.పి. రెడ్డి, సిద్ధార్థ పాల్గొన్నారు.

**- దక్కన్ న్యూస్** ద



**హైదరాబాద్‌లోని జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల శాఖ నిర్వహించిన 'మిషన్ కాకతీయ' చెరువు పనులపై మాట్లాడుతున్న మెగసెసే అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డా.రాజేందర్ సింగ్. హాజరైన వివిధ రంగాల ప్రముఖులు**

అడవి పులి మనుషులని ఆదరించునా?

## తెలంగాణ రాష్ట్రం రూపొందించిన

# తెలుగు వాచకాల విశిష్టత

**ము**ఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా తెలంగాణ తెలుగు వాచకాలు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూపొందించింది. ఇవి ఒక కొత్త ఒరవడిలో నూతన నమూనాగా నిలుస్తయి. వీటి రూపకల్పనలో ఎన్నో విశేషాలున్నాయి.

గత సంవత్సరం మే నెల 2014 చివరి వారంలో కె.సి.ఆర్. గారిని కలిసి ఏర్పడబోయే తెలంగాణ రాష్ట్రంలో పాఠ్యపుస్తకాలు ఎలా ఉండాల్నో నాకు తోచిన సూచనలను వివరంగా వ్రాసి డి.టి.పి. చేసి ఇచ్చిన.. దాని ప్రతిని మళ్లీ జులై మొదటివారం 2014లో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో, ముఖ్యమంత్రి కార్యాలయంలో కె.సి.ఆర్. గారి స్వయంగా అందజేసిన. దాని ప్రతిని అనుబంధంలో ఇచ్చిన.

అంతకుముందు మార్చి 26, 2014న ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్ సెమినార్‌లో 'తెలంగాణ మాండలిక పదాలు ప్రయోగ విశేషాలు' సెమినార్ పత్రాన్ని సమర్పించిన. దీని ప్రతిని కూడా అనుబంధంలో చేర్చిన. గత పది, పన్నెండేళ్ళ నుండి తెలంగాణ భాష పాఠ్య పుస్తకాల్లో, రేడియోలో, సినిమాల్లో, టి.వి.ల్లో, పత్రికల్లో ప్రజల మాట్లాడుకునే భాష నుండి తెలంగాణ ప్రామాణిక వాడుకభాష ఎలా రూపొందించుకోవాల్నో పత్రికల్లో ఎన్నో వ్యాసాలు వ్రాసిన. ప్రసంగాలు చేసిన. పుస్తకాలు ప్రచురించిన. ఆ అంశాలను కూడా అనుబంధంలో చేర్చిన.

**పరిశీలన - పరిధి - పరిమితి :**

ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తరపున కొత్త వాచకాలు వచ్చినయి. ఈ సందర్భంగా ఆ వాచకాల విశిష్టతను, ప్రత్యేకతలను ఈ వ్యాస సంపుటి వివరిస్తుంది. తెలంగాణ తొలి వాచకాల ప్రత్యేకతలు తెలుపుతూ ఒక పరిచయ సమీక్ష చేస్తూ కొన్ని సూచనలు చేసిన. దాంతో పాటు గతంలో వ్రాసిన వ్యాసాలు అనుబంధంగా చేర్చిన. ముఖ్యమంత్రి కె.సి.ఆర్.కు అందజేసిన లేఖను ఇందులో పొందుపరచిన. ఈ సందర్భంగా మరికొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు కూడా చేర్చిన. నేను ప్రతిపాదించిన, నిర్దేశించుకున్న అంశాలను ఈ వాచకాలకు సమన్వయించి అవి ఏ మేరకు సాధించబడ్డయో కూడా చూద్దం ఈ పరిశీలన పరిధి.

అనేకమంది సమిష్టికృషితో రూపొందించిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగు వాచకాలు ఎంతో అద్భుతంగా రూపొందాయి. పాఠ్యపుస్తక రూపకల్పలనలో పాల్గొన్నవారికి, అందుకు తగిన సూచనలు చేసిన అందరికీ అభినందనలు.

1 నుండి 10వ తరగతి వరకు గల మొత్తం వాచకాలను అతి

### తెలంగాణ తొలి తెలుగు వాచకాల ప్రత్యేకతలు
### ఒక సమీక్ష, కొన్ని సూచనలు

తక్కువ సమయంలో అనేక కోణాలలో చదివి, లోతుగా పరిశీలించి, ఈ పరిచయ సమీక్ష రాసిన. కొన్ని సానుకూల ఆచరణీయ సూచనలు చేసిన. వచ్చే ముద్రణలో వాటిని ఎలా పొందుపరచాలో సూచించిన. అయినా ఇది సర్వసమగ్రం కాదు. అనేక కోణాల నుండి, పిల్లల నుండి, ఉపాధ్యాయుల నుండి ఇంకా ఎన్నో సూచనలు వస్తున్నయి. వాటిని కూడా లెక్కలోకి తీసుకోవాలె. వాటన్నిటినుండి అవసరమైన మేరకు తీసుకుని వచ్చే ముద్రణలో మరింత సమగ్రంగా వాచకాలను తీర్చి దిద్దాలె. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ, ఈ నివేదికలో అచ్చు, అక్షర దోషాలు ఏవైనా దొర్లి ఉండవచ్చు. వాటిని సవరించుకోవాలని మనవి.

సానుకూల సూచనలు పాఠ్యపుస్తకాలను మరింత సమగ్రంగా తీర్చి దిద్దడానికి అటు ఉపాధ్యాయులకు ఇటు పాఠ్యపుస్తక రూపకర్తలకు, విద్యార్థులకు సూచనలు, ఈ సమీక్ష, పరిచయం ఎంతో కొంత ఉపయోగపడుతదని విశ్వసిస్తున్న.

నూతన ఒరవడిలో భారతీయ భాషలకు ఒక నమూనాగా రూపొందించిన ఈ వాచకాలకు పథ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి కె.సి.ఆర్., ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు కడియం శ్రీహరి, రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ వారికి, రూపకల్పనలో పాల్గొన్న అందరికీ అభినందనలు. **- బి.ఎస్. రాములు**

### తెలంగాణ రాష్ట్రం రూపొందించిన తెలుగు వాచకాల విశిష్టత
### తెలంగాణ తెలుగు వాచకాల ప్రత్యేకతలు

తెలంగాణ ప్రభుత్వం 2015 జూన్ నుండి పాఠశాలల్లో అధ్యయనం చేయడానికి రూపొందించిన తెలుగు వాచకాల్లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు అన్ని పుస్తకాలను ఒకేసారి రూపొందించి ప్రచురించారు. పలువురు విద్యావేత్తలు, అనుభవజ్ఞులు, అనేక కమిటీలు చర్చల ద్వారా ఈ పాఠ్య పుస్తకాలని రూపొందించారు. సమిష్టి కృషితో రూపొందించిన ఈ పాఠ్య పుస్తకాలు తెలంగాణ సంస్కృతిని, ప్రాంతీయ ఆట పాటలను, నుడికారాలను, పిల్లలకు పరిచయం చేస్తాయి. వీటి ప్రత్యేకతను సంక్షిప్తంగా చూద్దాం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏం వస్తుంది? అని కొందరు అమా

అడవిలో తినేసి ఆకుతో తుడిచినట్లు

యకంగా అనుకునేవారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం వస్తుందో, ఏం జరుగుతుందో ఈ తెలుగు వాచకాలను చూస్తే తెలుస్తుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దశాబ్దాల తెలుగు వాచకాలకు తెలంగాణ రాష్ట్రం రూపొందించిన వాచకాలను ఒక దగ్గర పెట్టుకొని చూస్తే ఈ కొత్త వాచకాల విశిష్టత, ప్రత్యేకత స్పష్టంగా తెలుస్తుంది. స్వాతంత్ర్యం రాక ముందు భారతదేశంలో కొనసాగిన పాఠ్యాంశాలకు, స్వాతంత్ర్యం వచ్చాక స్వంత నిర్ణయాలతో, స్వీయ అవసరాలను, అభివృద్ధిని, ఆత్మ గౌరవాన్ని, సంస్కృతిని అనుసరించి రూపొందించుకున్న పాఠ్యాంశాలకు మధ్య ఎంత తేడా ఉంటుందో అంత తేడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రూపొందించిన ఈ పాఠ్యాంశాలను చూస్తే తెలుస్తుంది.

తెలంగాణ పలుకుబడి, జాతీయాలు, వాక్య నిర్మాణం, తెలంగాణ భాషా సంపద, తెలంగాణ సంస్కర్తలు, మహనీయులు, సాహితీవేత్తలు, తెలంగాణ నుండి ఎదిగిన జాతీయ నాయకులు, తెలంగాణ ఉద్యమాలు, చరిత్ర ఈ వాచకాల్లో ప్రస్ఫుటమవుతుంది. తెలంగాణ జన జీవితం, నదులు, పంటలు, పండుగలు, ఆటపాటలు, చెరువులు, దర్శనీయ స్థలాలు, పుణ్యస్థలాలు, వాటి ప్రత్యేకత ఏమిటో ఈ వాచకాల్లో పొందుపరిచారు. ఇదీ మన తెలంగాణ అని ప్రతి ఒక్కరూ గర్వించే విధంగా పాఠ్యపుస్తకాలు రూపొందించడం జరిగింది.

ఇంతదాకా సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు కోల్పోయిందో ఏమిటో సమైక్య రాష్ట్రంలో రూపొందిన పాఠ్యపుస్తకాలను, ఈ కొత్త పుస్తకాలను తరచి చూస్తే తేటతెల్లం అవుతుంది. ఈ కొత్త వాచకాలను చూస్తే ఎంత ఆనందం వేస్తుందో...! చాలా కాలం తర్వాత స్వంత తల్లిని, స్వంత తండ్రిని, స్వంత కుటుంబాన్ని, స్వంత ఊరును కలుసుకున్నంత, చెప్పలేనంత సంతోషం కలుగుతుంది. విద్యార్థులు తమ జన్మభూమిని ప్రేమించే గొప్ప స్ఫూర్తిని అందించే విధంగా ఈ పాఠ్యాంశాలు రూపొందించడంలో పాల్గొన్న వారందరు అభినందనీయులే. భారత దేశంలోని ఇతర భాషా వాచకాలను నేను చూడలేదు కానీ, చూసినవాళ్లు ఈ తెలుగు వాచకాలు ఇతర భారతీయ భాషా వాచకాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, వీటిని ఆదర్శంగా తీసుకొని, ఆయా భాషా వాచకాలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం వస్తుంది? అని అనుకునేవారికి  ఏం వస్తుందో, ఏం జరుగుతుందో అన్నిరంగాలతో పాటు పాఠ్యపుస్తకాల రూపకల్పన కూడా ఒక ఉదాహరణగా నిలుస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఒకటో తరగతి నుండి పదవ తరగతి దాకా ఒకేసారి కొత్త వాచకాలు రూపొందించడం వల్ల ఒక ప్రత్యేకత, ఒక సమగ్రత ఈ వాచకాల్లో కనపడుతుంది. ఒకటో తరగతి నుండి పదవ తరగతి దాకా చెప్పాల్సిన అంశాలన్నిటిని ఏయే తరగతికి ఎంత మేరకు చెప్పాలో అని స్పష్టంగా గీతలు గీసి, తరగతి తర్వాత తరగతికి మెట్టుమెట్టుగా పాఠ్యాంశాలు, అవగాహన పెంచుకుంటూ రావడం జరిగింది.

పూర్వం రూపొందించిన పాఠ్యపుస్తకాలు, పద్యభాగం, గద్యభాగం

**ఇంతదాకా సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు కోల్పోయిందో ఏమిటో సమైక్య రాష్ట్రంలో రూపొందిన పాఠ్యపుస్తకాలను, ఈ కొత్త పుస్తకాలను తరచి చూస్తే తేటతెల్లం అవుతుంది. ఈ కొత్త వాచకాలను చూస్తే ఎంత ఆనందం వేస్తుందో...! చాలా కాలం తర్వాత స్వంత తల్లిని, స్వంత తండ్రిని, స్వంత కుటుంబాన్ని, స్వంత ఊరును కలుసుకున్నంత, చెప్పలేనంత సంతోషం కలుగుతుంది.**

అంటూ విడివిడిగా ఉండేవి. పద్య భాగానికి ప్రాధాన్యత ఇచ్చి ముందు చేర్చడం వల్ల విద్యార్థులకు తమ స్వంత భాష నేర్చుకోవడం కూడా కష్టమయ్యేది. జీవితంలో వాడుకలో లేని పదాలు, పద్యాలు గొట్టు పద్యాలు అప్పించి కష్టపెట్టేవి. ఈ పాఠ్యపుస్తకాలు అందుకు భిన్నంగా ఆధునిక భాషా ప్రక్రియలు, వాటి వైవిధ్యం ఒకటి వెంట ఒకటి ప్రవేశపెట్టి, పరిచయం చేస్తూ, చదివిన కొద్ది మరింత ఉత్సాహంగా, ఉల్లాసంగా చదవాలనిపించే విధంగా రూపొందించారు. ఈ పద్ధతి మన తెలుగు వాచకాల్లో కొత్త. అంతర్జాతీయంగా ఇంగ్లీషు వాచకాల్లో ఈ పద్ధతి చాలా కాలం నుంచి కొనసాగుతున్నది. ప్రతి వాచకం విద్యార్థులకు ఎంతో ఆసక్తికరంగా ఉండేవిధంగా రూపొందిస్తుంటారు. వాటన్నిటిని పరిశీలించి తెలుగులో దేశీయ, స్థానిక, నైసర్గిక పరిసరాలను, అవసరాలను అనుసరించి ఎస్.సి.ఇ.ఆర్.టి. అనే రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ నూతన వాచకాలకు మార్గదర్శకాలను రూపొందించింది. అలా భారతీయ భాషా వాచకాల్లో ఇదొక నూతన ఒరవడి సృష్టించింది. ఇతర భాషా వాచకాలకు నమూనాగా, మార్గదర్శకంగా రూపుదిద్దుకున్నాయి. వందలాది టీచర్లు, లెక్చరర్లు, విద్యాపరిశోధకులు, సామాజిక శాస్త్రవేత్తలు, అనేక పరిశోధనలు, చర్చలు, అధ్యయనం, అనుభవంతో రూపొందించిన ఈ పుస్తకాలు ఎంతో ప్రయోజనకరమైనవి.

వెనుకటి వాచకాలను నేటి వాచకాలను రూపొందించడంలో మౌలికమైన తేడా ఉంది. మేము యాభై యేళ్ళ క్రితం చదువుకున్న ఇంగ్లీషు వాచకం కూడా ఎంతో ఆసక్తికరంగా ఉండేది. కానీ, మన తెలుగు వాచకాలు మాత్రం జ్ఞాపకశక్తికి అనుకూలంగా ప్రాచీన సాహిత్యానికి, పద్యాలకు, పద సంపదకు ప్రాధాన్యత ఇస్తూ పొందుపరిచేవారు. మేం చదువుకుంటున్నప్పుడు తెలుగు వాచకం చాలామందికి బరువుగా, బోరుగా, చదువుకోవడమే బాధగా ఉండేది. ఉపాధ్యాయులు కూడా ఇదే సందు అని నీకెక్కడ వస్తదిరా చదువు అని బెత్తం పట్టి కొట్టేవారు. నేర్చుకోవాలనే తపన, ఆసక్తి స్థానంలో భయాన్ని, ఉచ్చపోసుకోవటాన్ని నెలకొల్పి విద్యార్థుల మెదళ్ళను మొద్దుబర్చడానికి కంకణం కట్టుకున్నట్టుగా ప్రవర్తించేవారు. పలకరాని 'విశ్వక్సేనుడు' వంటి పలకలేని పదాలను ఇచ్చి పలకరానందుకు చెవితమ్మెలకు ఇసుకరాళ్ళు పెట్టి ఒత్తి, తొడపాశం పెట్టి, బెత్తంతో కొట్టి హింసించేవారు. తమ పాండిత్య ప్రద

అనువుగాని చోట అధికులమనరాదు

> **తెలంగాణ రాష్ట్రం మొదటిసారిగా రూపొందించిన పుస్తకాలు అపూర్వంగా, ఆకర్షణీయంగా, ఆదర్శవంతంగా నిలుస్తాయి. రాజరికాలు పోయి, విప్లవాలు వచ్చి అనేక నూతన వ్యవస్థలు, నూతన సామాజిక నిర్మాణం మొదలయ్యాక ప్రజాస్వామ్య వ్యవస్థల్లో పారిశ్రామిక రంగం ఎదుగుతూ ఆధునిక విద్య, ఆధునిక అభివృద్ధి, నూతన సమాజ నిర్మాణానికి అవసరమైన మానవీయ విలువలు, సంస్కృతి, సంస్కారం, అనేక వాచకాల ద్వారా అందించే కృషి మొదలైంది.**

ర్శన చేయడానికి విద్యార్థులను హింసించడానికి బాగా తాపత్రయ పడే వాళ్లు.

విద్యార్థులు భవిష్యత్ సమాజ నిర్మాతలుగా, సామాజిక శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, సైంటిస్టులుగా, ఉత్తమ పౌరులుగా, ఉత్తమ తల్లిదండ్రులుగా, భావితరాలను మహోన్నతంగా తీర్చిదిద్దే వారుగా ఎదగడానికి విద్యావ్యవస్థ ఉపయోగపడాలి. నూతన ఆవిష్కరణల ద్వారా, ఆధునిక సమాజం ఎదుగుతూ వస్తున్నది. ఊహాశక్తి, సృజనా త్మక శక్తిని వెలికితీసే, స్వేచ్ఛగా ఆలోచించే వాతావరణం, ప్రోత్సహించే విద్యావిధానం ఉన్న దేశాల్లో వందలాది నూతన ఆవిష్కరణలు జరిగాయి. భారతదేశంలో ఆధునిక ఆవిష్కరణలు జరగలేదు. అన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుని అనుకరిస్తూ, అనుసరిస్తూ ముందుకు సాగుతున్నవే. ఇదే విషయం అమెరికా శాస్త్రవేత్తలు మరో రూపంలో చెప్పారు. భారతదేశం నుండి లక్షలాది మంది అమెరికాకు రావడం గురించి భయపడుతున్న వర్గాలను సంబోధిస్తూ, అలా భయపడాల్సిన అవసరం లేదని, భారతీయులు గత రెండు వందల సంవత్సరాల్లో ఏ ఒక్క నూతన ఆవిష్కరణలు చేయలేదని, వారు కేవలం నైపుణ్యం గల ఇంటలెక్చ్యువల్ గుమస్తాల వంటివారని, వారివల్ల మనకేమి ప్రమాదం లేదని, మనం నిరంతరం నూతన ఆవిష్కరణలు చేసుకుంటూ ప్రపంచానికి ముందుండాలని, అవి ఎలా చేయాలో సూచించారు. మనం కనుక్కున్న తర్వాత దాన్ని విస్తరింపజేయడంలో, మార్కెటింగ్ చేయడంలో భారతీయుల శక్తిసామర్థ్యాలు ఎంతో గొప్పగా ఉపయోగపడతాయని భావించారు. ఇలా భారతీయుల పట్ల అమెరికా తదితర దేశాలు ఇప్పటికీ ఇదే అభిప్రాయం కొనసాగుతున్నది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ఈ పాఠ్య పుస్తకాలు ఆ లోపాన్ని సవరించి ప్రపంచ దేశాలతో పోటీపడి నూతన ఆవిష్కరణలు, స్వేచ్ఛాయుతంగా ఆలోచిస్తూ, ఊహాశక్తి, సృజనాత్మక శక్తి, పరిశీలనా శక్తి పెరిగే విధంగా రూపొందించిన పుస్తకాలు. అందువల్ల ఇవి మౌలికమైన మార్పును భారతీయ విద్యావిధానంలో ప్రవేశపెట్టాయి అని చెప్పవచ్చు. ఔరంగజేబు వద్దకు చిన్ననాడు చదువు చెప్పిన గురువు తనకు, తన పిల్లలకు వృద్ధాప్యంలో సహాయం చేయాలని అడగడానికి వచ్చాడట. ఔరంగజేబు 'మళ్ళీ కనపడితే తల తీసేస్తాను. నీవు, నీ పాండిత్యాన్ని ప్రదర్శించడానికి నన్ను చిత్రహింస పెట్టావు తప్ప ఒక చక్రవర్తి కొడుకు ఎలా ఎదగాలో, చక్రవర్తి కొడుకుకు ఎలాంటి విద్య అవసరమో, పరిపాలన ఎలా చేయాలో, పరమత సహనంతో ప్రజలందరిని ఎలా జనరంజకంగా పరిపాలించాలో నేర్పలేకపోయావు, ఆనాడు అలెగ్జాండర్‌కు అరిస్టాటిల్ వంటి గొప్ప గురువు లభించాడు. నువ్వు ఎందుకు పనికిరాని చదువు చెప్పావు. అనామకంగా చచ్చిపో, నా కళ్ళ ముందు మళ్ళీ కనపడకు' అని తిట్టి పంపించేశాడట. చక్రవర్తిగా ఔరంగజేబుకే ఇంత అవస్థ ఉంటే, ప్రజలు, ఇంకెంత అవస్థ పడ్డారో ఊహించుకోవచ్చు.

ఈ పరిస్థితి ఇప్పుడు చాలా మారిపోయింది. గత ఇరవై యేళ్ళుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల్లో, వారి బోధనా పద్ధతుల్లో, విద్యార్థులతో ప్రవర్తించే తీరులో ఎలాంటివి మార్పులు రావాలో అనేక దఫాలుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. టి.టి.సి. డి.ఇ డి., అర్హతలున్నవారికే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా నియ మించాలని బి.ఇడి వంటి పెద్ద అర్హతలున్న వారిని తీసుకోకూడదని కూడా కొంత కాలం నిబంధనలను అమలు చేశారు. ఇలా పాఠశాలకు వచ్చిన విద్యార్థులను, పాఠశాలకు ఆకర్షించే అందరిని రప్పించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించి పాఠాలను, బోధనాపద్ధతులను రూపొందిస్తూ రావడం జరిగింది. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్రం తొలిగా రూ పొందించిన పుస్తకాలు అపూర్వంగా, ఆకర్షణీయంగా, ఆదర్శంగా నిలుస్తాయి.

రాజరికాలు పోయి, విప్లవాలు వచ్చి అనేక నూతన వ్యవస్థలు, నూతన సామాజిక నిర్మాణం మొదలయ్యాక ప్రజాస్వామ్య వ్యవస్థల్లో పారిశ్రామిక రంగం ఎదుగుతూ ఆధునిక విద్య, ఆధునిక అభివృద్ధి, నూతన సమాజ నిర్మాణానికి అవసరమైన మానవీయ విలువలు, సంస్కృతి, సంస్కారం, అనేక వాచకాల ద్వారా అందించే కృషి మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో, పిల్లల్లో పఠనాసక్తి, పరిశీలనాశక్తి, సృజనాత్మకశక్తి, ఊహాశక్తి, అవగాహన శక్తి పెంపొందించే విధంగా ప్రి-నర్సరీ నుండి పదవ తరగతి దాకా పాఠ్యాంశాలను రూపొందిస్తున్నారు. మానవీయ విలువలు, కుటుంబ సంబంధాలు, స్నేహం, సంస్కృతి, ఆదర్శ మూర్తిమత్వ నిర్మాణం, మన సమాజం, మన సంస్కృతి, మన చరిత్ర, మన మహనీయులు, మన ఉద్యమాలు, మన భాష, మన నుడికారాలు మొదలైనవి... దేశీయ, నిర్దిష్ట అంశాలతో, సార్వజనీన, సార్వత్రిక విలువలను, సత్యాలను, అందించే విధంగా ఈ పాఠ్యాంశాలు రూపొందించిన అనుభవజ్ఞులందరికీ అభినందనలు.

ఈ పాఠ్యాంశాలు నూటికి ఎనభై మార్కులు అనగా ఎనభై శాతం మేరకు అద్భుతంగా రూపొందాయి. నూరు శాతంకు చేరుకోవడానికి కాస్త చర్చతోపాటు, సూచనలు చేయడానికి పూనుకుంటున్నాను.

ఆ సందర్భంగా కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు కూడా అందిస్తున్నాను.

**– బి.ఎస్. రాములు**

**(తరువాయి భాగాలు వచ్చే సంచికల్లో)**

అడిగితే చిరాకు, అడుగకపోతే పరాకు

# తుమ్మేటి రఘోత్తమ రెడ్డి కథలు

(గత సంచిక తరువాయి)

**పాత స్నేహితుడు:**

"ఏమిటిది...? పూర్తిగ మంచీ చెడూ తెలియని వాని తీరుగ అయి పోయినవు నిరంజన్..? అన్నాను. చివ్వున తల నావైపు తిప్పి చీత్కార భావంతో

"నీది నీకే మంచి, నాది నాకే మంచి," అన్నాడు నిరంజన్.

స్థానువునైపోయాను ఆ మాటతో.

కలిసి పుట్టక పోయినా కలిసి పెరిగాం. కలిసి ఆడాం ఏమి తెలి యని కాలంలో ఇద్దరం ఒకటే అనుకున్నాం. బతుకులోకి వచ్చాక ఆ లోచన వచ్చేసరికి ఇద్దరి మధ్య ఎంత అఘాతం. ఎంత దూరము, ఎం త వ్యత్యాసము.

ఆ భావన రాగానే నా శరీరంలోంచి ఒక భాగం తీసేసినంత బాధ కలిగింది.

**వేటగాడి చూపులు:**

సమీర తనతో పనిచేస్తున్న సమద్ చెల్లెలు తస్లీమ్ పెళ్లికి వస్తుంది. పెళ్లి ముగుస్తుంది. పెళ్లి కూతురు తస్లీమ్ దు:ఖ నయనాలతో, భార మైన హృదయంతో కన్నవాళ్లు, తోడబుట్టిన వాళ్లు, ఇల్లు, పరిసరాలతో ఉన్న అన్ని అనుబంధాలను తెంచుకుని వెళ్లి పోతుంది.

ఒక్క క్షణం నిశ్చేష్టురాలైంది సమీర పెళ్లి కుమారుని చూసి. భయం తో వణికి పోయింది. అతని కళ్ళల్లో ఏ కరుణ, ప్రేమ కనబడలేదు. అ తనో దుర్మార్గుడు. గడప దాటుతున్న తస్లీమ్‌ను చూడగానే సమీర క ళ్లు ఆర్ద్రమైనవి. జీబుకదిలి పోతుంది.

సమీర కళ్ళ ముంది ఏవేవో దృశ్యాలు తస్లీమ్ స్థానంలో తన అక్క కనబడసాగింది. పల్లకిబోయిల ఓంకారనాదంలో పుట్టెడు దుఖంతో త రలిపోయిన తన ప్రియమైన అక్క కనబడసాగింది. ఆపైన కోటానుకో ట్ల స్త్రీ మూర్తులంతా భయవిహ్వలులై పరుగెత్తుతున్నట్లుగా...

**జాడ:**

సుజాత మధుసూదన్ భార్య. సుజాత తల్లి చనిపోతే తమ్ముణ్ని తన సర్వస్వమై పెంచుతుంది. ఓ మాదిగామెతో పసి తమ్ముడికి పాలిప్పి స్తుంది. మధుసూదన్ తన బావమరిదిని బుద్ధిమంతుణ్ని చెయాలను కుంటాడు. అది సాధ్యం కాదు. అతను ఇంటర్‌లో ఫెయిల్ అవుతా డు. చదువు అబ్బదు. విప్లవసాహిత్యం చదువుతాడు. అన్యాయాలకు, అరాచకాలకు వ్యతిరేకంగా ఎర్ర బావుటా ఎగురవేస్తాడు. అందు లోనే హతమవుతాడు.

తమ్ముని జాడ వెతుక్కుంటూ వెళ్లిన సుజాతకు, సుజాతను వెతు క్కుంటు వెళ్లిన ఆమె భర్త మధుసూదన్‌కు హింసే ఎదురవుతుంది.

అన్యాయాలకు, అక్రమాలకు వ్యతిరేకంగా చెలరేగిన హింసా, ప్రతి హింసాల మధ్య విధ్వంసమై పోతున్న మానవ సంబంధాలను చిత్రిం చిన కథ 'జాడ'.

**తమ్ముని జాడ వెతుక్కుంటూ వెళ్లిన సుజాతకు, సుజాతను వెతుక్కుంటు వెళ్లిన ఆమె భర్త మధుసూదన్‌కు హింసే ఎదురవుతుంది. అన్యాయాలకు, అక్రమాలకు వ్యతిరే కంగా చెలరేగిన హింసా, ప్రతి హింసాల మధ్య విధ్వం సమై పోతున్న మానవ సంబంధాలను చిత్రిం చిన కథ 'జాడ'. ఇవి ఆగుతాయా..? ఆగుతే ఎప్పుడు..? హింస అనివార్య పరిష్కారమార్గమా..? గమ్యమేమిటి...? ఆ ప్రశ్నలన్నింటికి జవాబుగా నిశ్శబ్దంగా సంధించిన కథ.**

ఇవి ఆగుతాయా..? ఆగుతే ఎప్పుడు..? హింస అనివార్య పరిష్కా ర మార్గమా..? గమ్యమేమిటి...? ఆ ప్రశ్నలన్నింటికి జవాబుగా నిశ్శ బ్దంగా సంధించిన కథ.

**పనిపిల్ల:**

ఈ కథలో ప్రధాన పాత్రధారులు యశోధమ్మ, క్రిష్ణారెడ్డి, మహేం ద్ర. పనిపిల్ల జాడ కోసం తన మిత్రుడు క్రిష్ణారెడ్డి వద్దకు వస్తాడు. క్రి ష్ణారెడ్డి అడవి ప్రాంతంలో ఓ మారుమూల గ్రామం. అది గిరిజన ప్రాం తం. అక్కడ గిరిజనులు తిండిగింజలు లేక ఆకలితో అలమటిస్తుంటా రు. వాళ్లు అన్నల సహాయంతో 5,6 గురి భూస్వాముల ఇండ్లల్లో అర్ధ రాత్రి ఎగబడి తిండిగింజలు, బట్టలు బాతలు బాజాప్త దోచుకుంటరు.

అందులో ఓ గిరిజన స్త్రీ చేతిలో 8,9 ఏండ్ల గిరిజన పిల్ల ఉంటుం ది. ఆపిల్లకు పైన జాకెట్టు ఉండదు. చిరిగిపోయిన మొలగుడ్డ, పరిగి కంపలాంటి రేగిన జుట్టు. సమస్త వస్తువులు కన్నా మించిన సంతోషం ఆమె చూపుల్లో ఉంది. మహేంద్ర విప్పారిన కళ్ళతో ఆ పసిపిల్లను చూ శాడు. ఆ పిల్ల కూడా మహేంద్రను గుర్తించింది. కృష్ణారెడ్డి మాత్రం ఆ పిల్లను చూసి షాక్ తిన్నాడు. సాయంత్రం గూడెంలో తాము చూసి వచ్చిన పని పిల్లే ఈ పిల్ల.

'పనిపిల్ల' కథ మీద చాలా వాదోపవాదాలు జరిగాయి. కథను పరి శీలించడం, విశ్లేషించడం కథ ఏం సందేశాన్ని ఇస్తుందో మరిచి రచ యితను విశ్లేషించారనిపిస్తోంది.

ఈ కథ ద్వారా జీవితంలో భార్యాభర్తల మధ్య వైరుధ్యాలు, భర్తపై ఓ విధమైన సాధింపు, తనదే సాగాలన్న పట్టుదల, అత్తను తల్లిలా చూ సుకోవాలన్న భావన లేకపోవడం, అత్త పొడగిట్టక పోవడం అంతర్లీనం గా కనబడుతాయి. ఓ వైపు ఆప్యాయతకు అనురాగానికి మారుపేర

అడిగినట్లు ఇస్తే, కడిగినట్టు పోతుంది. (బేరంలో)

యిన స్త్రీ మూర్తి తల్లిని దూరం ఉంచలేక మరోపైపు మూర్ఖపు భార్యతో సరిపడక నలిగిపోతాడు మహేంద్ర.

**హంతకులు:**

ఈ కథలో ఈనాటి సమాజంలో 'హంతకులు ఎవరు'? సమాజం లో, కుటుంబంలో నెలకొన్న మానవ సంబంధాలను విశ్లేషించుకుంటూ వెళితే 'హంతకులు కానిదెవరు'? అన్న మరొక ప్రశ్న ఉత్పన్నమవుతుం ది. ఇలాంటి ప్రశ్నలకు జవాబులు వెదుకటం ఆరంభిస్తే సంఘర్షణా త్మకమైన, సంక్లిష్టమైన ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి.

ఈ కథలో మూడు చావులున్నాయి. అవి వాస్తవంగా ఆత్మహత్య లేనా..? లేదా సమాజం కావించిన నిశ్శబ్ద హత్యలా..? ఒకటి తల్లీ కూ తుళ్ల ఆత్మహత్య! ఇందుకు కారణం రాజ్యం. శారద ఆత్మహత్యకు కా రణం వివాహ వ్యవస్థ కాదా..!? ఇత్యాది ప్రశ్నలు మన మనసుల్లో చెల రేగుతాయి.

**నల్ల వజ్రం:**

(ఈ నవలికను పవన్‌కుమార్ పేర 1987 నవంబర్‌లో మొదటి సారి ' అబంపి ప్రచురణలు, గోదావరిఖని వారు ప్రచురించారు)

ఈ నవలికలో ప్రధాన పాత్రలు శంకరయ్య బొగ్గు గనిలో కోల్ ఫి ల్లర్. అతని భార్య దేవమ్మ, కూతురు రామేశ్వరి. శంకరయ్యది బక్క పలుచని శరీరం. అతను పనిచేస్తున్న గని చాలా దూరం.

గని వాతావరణం పడక శంకరయ్య త్వరలోనే బలహీనమైపోతా డు. సైకిల్‌మీద గని చేరుకునేటప్పటికి కాళ్లు లాగడం జరిగేది. ఆ క్ర మంలో డ్యూటీలో చాలా నాగాలు పెట్టడం, జీతం సరిగా రాక పోవ డం.. ఫలితంగా సంసారం ఎల్లక పోయేది.

అధికారులు గనుల్లో బలవంతాన కార్మికుల్ని పని చేయించేది. యూనియన్ లీడర్లు రాజకీయంగా అధికార పక్షం వహించేవాళ్లు. ఇ లా యాజమాన్యం, అధికారులు, పోలీసులు అనైతిక సంఘ నాయకు లు.. అందరూ గని కార్మికుల రక్తాన్ని పీల్చేవాళ్లే.

శంకరయ్య మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ పెట్టుకుంటాడు. సంఘ నాయ కులు, దళారులు అందరూ ట్రాన్స్‌ఫర్ విషయంలో మోసం చేస్తారు.

**శంకరయ్య ట్రాన్స్‌ఫర్ విషయంలో గనుల కార్మికులు అందరూ ఏకమై సమైక్యంగా పోరాడుతారు. యాజమాన్యం దిగొస్తుంది. శంకరయ్య, ఇతర కార్మికులు అందరు సంవత్సరాల తరబడి పేరుకుపోయిన చెత్తా, చెదారం పెద్ద వరదలో కడిగేస్తున్నట్లు విజయగర్వంతో స్వేచ్ఛగా హాయిగా నవ్వుతారు. ఆనందంతో పొంగిపోతారు.**

ఓ దశలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న జి.ఎం.కు శంకరయ్య రక్తం గ్రూప్ పరీక్ష అనంతరం సరిపోతుందని ఇప్పిస్తాడు. వెల్ఫేర్ ఆఫీసర్ అ నుకున్న ప్లేసుకు ట్రాన్స్‌ఫర్ చేయిస్తామన్న ఒప్పందం మీద. దురదృష్ట వశాత్తు జి.ఎం. చనిపోతాడు. శంకరయ్య ట్రాన్స్‌ఫర్ ఆగిపోతుంది.

శంకరయ్య ట్రాన్స్‌ఫర్ విషయంలో గనుల కార్మికులు అందరూ ఏకమై సమైక్యంగా పోరాడుతారు.

యాజమాన్యం దిగొస్తుంది. శంకరయ్య, ఇతర కార్మికులు అందరు సంవత్సరాల తరబడి పేరుకుపోయిన చెత్తా, చెదారం పెద్ద వరదలో కడిగేస్తున్నట్లు విజయగర్వంతో స్వేచ్ఛగా హాయిగా నవ్వుతారు. ఆనం దంతో పొంగిపోతారు.

గని కార్మికుల జీవితాల వాస్తవిక దృక్పథాన్ని 'నల్లవజ్రం' నవ లికలో రచయిత సునిశితంగా వివరంగా చిత్రీకరించాడు.

తుమ్మేటి ఉద్యమ సాహిత్యం సేద్యం చేసినవాడు. స్వయాన ఉద్య మకారుడు. ఉద్యమనేత ఈయన స్వీయానుభవాలను, ఇతర గని కార్మి కుల జీవితాలను చిత్రిక పట్టి కథలుగా మలిచాడు.

1981 నుండి 1997 వరకు ఆయన కథా సాహిత్యమంతా గని కార్మికుల బతుకుల్ని, దొరల, భూస్వాముల దౌర్జన్యాన్ని, పెత్తనాన్ని ఖండిస్తూ ధిక్కరిస్తూ రాసినదే.

– పంజాల జగన్నాథ్

ద



గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 21న మెదక్ జిల్లాలోని ఎర్రవల్లి గ్రామంలో రచ్చబండ వద్ద గ్రామానికి వరాలు ప్రకటిస్తున్న సిఎం కె.చంద్రశేఖర్‌రావుకు అభివాదం తెలుపుతున్న ప్రజలు

అడిగేవాడికి చెప్పేవాడులోకువ

# పుక్కిటి పురాణంగా 'శివాజీ చరిత్ర'

ఒకప్పుడు 1960-70 కాలంలో "లుంగీ ఉఠావో పుంగీ బజావో" నినాదంతో దక్షిణ భారతీయులపై వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన శివసేన పార్టీ వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే ఆ తర్వాత కొంత కాలం పిదప 'గర్వంతో చెప్పు నేను హిందువు'నని, 'బాబ్రీ మసీదును కూల్చింది మా శివసైనికులే'నని, ముంబయి మతకల్లోలాల్లో శివసైనికులు తమ కుతి తీర్చుకున్నందుకు గర్వంగా చెప్పుకోవాలని బహిర్గతంగ ప్రకటించిన హైందవ సామ్రాట్ బాల్‌ఠాక్రే సహజ సిద్ధంగానే బాబా పురుందరే రాసిన 'శివచరిత్ర'ను ముద్దాడాడు, పెంచి పోషించాడు. రాష్ట్రవ్యాప్తంగా అతని తప్పుడు చరిత్రను నెత్తిమీదమోసి ప్రసారం చేశాడు. అదే వారసత్వదారులు శివసేన, ఎంఎన్ఎస్, బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజాభీష్టంకు విరుద్ధంగ మొండివైఖరితో ఏ శక్తి వచ్చి అడ్డుపడ్డా ఆపబోమని హెచ్చరిస్తూ.. ఆయనకు సత్కారాన్ని జరిపి తీరడంలో సఫలం కావచ్చు. అందులో ఓ కొత్త విశేషం లేదు. విచిత్రమేమిటంటే.. ఏ బాల్‌ఠాక్రే వారసులు కుటుంబ గురువుగా బాబా పురందరేను ఆయన 'శివ చరిత్ర'ను పూజించి కళ్ళకద్దుకున్నారో అదే 'శివచరిత్ర'ను బాల్ ఠాక్రే తండ్రి పురోగమన సంస్కరణవాది ప్రబోధన్‌కర్ ఠాక్రే వ్రాశాడు. స్వయంగా తండ్రి, తాత వ్రాసిన సాహిత్యాన్ని గురించి ఆలోచన చేయడం, జీర్ణించుకోవడం వరకెందుకు కనీసం చదివి ఓనమాలైనా నేర్చుకోక పోవడం ఎంత విచిత్రమో ఇక వేరే చెప్పనక్కరలేదు.

తమకు తామే మరాఠాలమని, హైందవ స్వరాజ్యాన్ని స్థాపించిన శివాజీ అనుచరులం, వారసులం మేమేననే వారు ఓటు బ్యాంకుతో అధికార పగ్గాలు చేపట్టిన వారికి ఈ మధ్య కాలంలోనే సంబాజీ బ్రిగేడ్, జిజాబాయి బ్రిగేడ్ కథా రూపకంలో వీరశివాజీ సాహస కృత్యాలు వర్ణిస్తూ వ్రాసిన సాహిత్యకారుడు. ఆనాటి చారిత్రక సాక్ష్యాలు లభించిన ఆధారాలను లోతుగా పరిశోధించకుండానే, సత్యాసత్యాలను శాస్త్రీయ దృష్టితో నిగ్గుతేల్చకుండానే తనకు నచ్చిన భావజాలంతో చరిత్రకారునిగా గుర్తింపు పొందాలన్న తపనతో ఎదిగిన వ్యక్తి, తనకు తెలిసిన ఏవో కొన్ని ఆధారాలను చేతబూని నాటక ప్రదర్శనలు నిర్వహిస్తూ శివాజీ హైందవ స్వరాజ్య వ్యవస్థాపకుడని, గో ప్రతిపాలక ఆదర్శ రాజని, విదేశీ ముస్లింల చెర నుంచి భరతమాతను విముక్తి చేయ పోరాడి గెలిచిన గొప్ప వీరుడు, దేశభక్తుడని పొగుడుతూ శివసేన-బిజెపి-ఎం ఎన్ ఎస్‌లకు ఆరాధ్య గురువుగా అభిమానించబడ్డ వ్యక్తి బాబా పురందరే.

2004లో ఎన్‌సిపి, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వపాలనలో ఇదే పురస్కారం కోసం ఇతని పేరే ప్రస్తావనకు తెచ్చారు. అప్పుడు ఫులే- అంబేడ్కర్ పురోగామి శక్తుల తీవ్ర వ్యతిరేకతతో అతనిని వదిలేసి మరొకరికి ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్, ఎన్‌సిపిలోని కొందరు ప్రముఖ నేతలు ప్రజాభిప్రాయానికి భిన్నంగా తమ భావజాల ప్రచారం కోసం ఈ చర్యని ఆరోపిస్తున్నారు. సత్తా చేతిలోకి రాగానే రవీంద్రనాట్య మందిర్‌లో

**విచిత్రమేమిటంటే.. ఏ బాల్‌ఠాక్రే వారసులు కుటుంబ గురువుగా బాబా పురందరేను ఆయన "శివచరిత్ర"ను పూజించి కళ్ళకద్దుకున్నారో అదే 'శివచరిత్ర'ను బాల్‌ఠాక్రే తండ్రి పురోగమన సంస్కరణవాది ప్రబోధన్‌కర్ ఠాక్రే వ్రాశాడు. స్వయంగా తండ్రి, తాత వ్రాసిన సాహిత్యాన్ని గురించి ఆలోచన చేయడం, జీర్ణించుకోవడం వరకెందుకు.. కనీసం చదివి ఓనమాలైనా నేర్చుకోక పోవడం ఎంత విచిత్రమో ఇక వేరే చెప్పనక్కరలేదు.**

జరుపుకొనే సత్కార సభను ప్రజాందోళనల భయంతో రద్దు చేసుకొని పూర్తి పోలీసు బందోబస్తుతో రాజ్‌భవన్‌లో పరిమిత ఆహ్వానితుల మధ్య బందీగృహంలో జరుపుకున్నారన్న ఆరోపణలతో వాతావరణం వేడెక్కిపోయింది. పురోగామి బహుజన, వామపక్ష రాజకీయ పార్టీలు మినహా మిగిలిన పార్లమెంటరీ రాజకీయ పక్షాలన్నీ మహారాష్ట్రలో శివాజీ ప్రతిమను వాడి రాజకీయ పబ్బం గడుపుతున్నారనేది కాదనలేని వాస్తవం.

ఆయనకు లేని కీర్తిని ఉన్నట్లు రాసిన చరిత్రకారుని గుర్తించి రాజకీయ గురువుగా అభిమానించే స్థాయికి చేర్చాడు. ఆ తర్వాత కొన్నాళ్ళకు పురోగామి శక్తులు అతని 'శివచరిత్ర' తదితర సాహిత్యాన్ని మూల పునాదులతో ఆధారాలతో శోధించి విశ్లేషించి అతను చరిత్రకారుడు కానే కాదని, శాస్త్రీయ ప్రామాణిక దృష్టి కొరవడినందున శివాజీని హైందవ స్వరాజ్య సంస్థాపకుడిగా, ముస్లింద్వేషిగా, గో ప్రతిపాలక సంరక్షుడిగా ఇలా అనేక రకాలుగా తప్పుడు చరిత్ర రాసి ప్రచారం చేసి ప్రసిద్ధి చెందాడన్న సత్యాన్ని తెలుసుకున్నారు. దానితో మరాఠీ చరిత్రకారుల్లో, కవులు, రచయితలు సాహితీపరుల్లో చర్చనీయ అంశమై క్రమక్రమంగా పురందరే బ్రహ్మణీయ భావజాలంతో శివాజీ చరిత్రను వక్రీకరించాడని తేలిపోయింది. ఈ మధ్యకాలంలో ఎన్నో మరాఠా సంఘాలు శివాజీపై 'శివ చరిత్ర' రాసిన బాబా పురందరేపై చరిత్రను వక్రీకరించాడన్న ఉద్యమంలో పాల్గొన్నవి. అదే క్రమంలో ఆయనకు ఇచ్చిన పురస్కారాన్ని రద్దు చేసుకోవాలని ఉద్యమించాయి.

మధ్యయుగాల నాటి శివాజీ చరిత్రపై రాజకీయ పునాదులు వేసుకున్న హిందూత్వ శివసేన, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు విరుద్ధంగా పురోగామి మరాఠీ సాహితీవేత్తలు, చరిత్రకారులు, ఫులే-అంబేడ్కర్ సామాజిక ఆలోచనాపరులు, ప్రజాసామ్యవాదులు కనీసం ప్రశ్నించి నిలదీసే తత్వాలకు ఎదగడాన్ని తెలుగు ప్రజలు, చరిత్రకారులు, సాహితీకారులు స్వాగతించాలని ఆశిస్తున్నాను.

– మచ్చ ప్రభాకర్

అడుక్కొని తినేవాడి ఆలు అయ్యేకంటె, భాగ్యవంతుడి బానిస అయ్యేది మేలు

## కుల వ్యవస్థ ఉన్నంత వరకు...

# కులాల్లేని గురుకులాలు అసాధ్యం

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

దేశంలో కుల వ్యవస్థ ఉన్నంతవరకు కులాల్లేని గురుకులాలు తేవడం అసాధ్యమని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. తరతరాలుగా అన్యాయానికి, అవమానానికి, అంటరానితనానికి గురువుతున్న వారందరినీ ఒకే గొడుగు కిందికి ఒకేసారి తేవడం సాధ్యం కాదన్నారు. గతంలో గురుకులాలన్నీ ఇమడలేకనే విడిపోయాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏకీకరణ పేరుతో అగ్రవర్ణాల విద్యార్థులను గురు కులాల్లో చేర్పించడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తెలిపారు.

కేజీ టు పీజీ విద్యను గురుకులాలకే పరిమితం చేసి, కొందరికే నాణ్యమైన విద్యను అందించాలన్న దృక్పథంతోనే ఉమ్మడి డైరెక్టరేట్ ప్రతిపాదనలను తీసుకువచ్చిందని విమర్శించారు. గురు కులాల ఏకీకరణ పేరుతో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. ఉమ్మడి డైరెక్టరేట్ వల్ల ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు నష్టం కలుగుతుందని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌వికెలో ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, టిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్య క్షులు కోట రమేష్ అధ్యక్షతన 'గురుకులాల ఉమ్మడి డైరెక్టరేట్ వాంఛనీయమా' అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నారాయణ, ఉస్మానియా యూనివర్శిటి పీజీ లా కళాశాల ప్రిన్సిపాల్ గాలి వినోద్‌కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి భీరెడ్డి సాంబశివ, నాగేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాధర్, టిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శోభన్ నాయక్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామకృష్ణ, గిరిజన సంఘం నాయకులు శ్రీరాం నాయక్, ధర్మానాయక్, గురుకుల ఉపాధ్యాయ సంఘం చైర్మన్ రవిచంద్ర, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాకేష్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గురుకులాల ఏకీకరణ ఏమాత్రం వాంఛనీయం కాదన్నారు వక్తలు. ఉన్న గురు కులాలకు ఎసరు పెట్టడానికే ఉమ్మడి డైరెక్టరేట్‌ను తెరపైకి తీసుకువచ్చారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కులాల వారీగా గురుకుల పాఠశాలల మధ్య మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కేజీ టు పేజీ ఉచిత నిర్బంద విద్య గురుకులాలకే పరిమితం చేస్తే మిగతా 23 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి విద్యార్థులకు నాణ్యమైన మిడ్‌డే మీల్స్‌తో ఉదయం పూట అల్పాహారాన్ని అందించాలని వక్తలు సూచించారు. వ్యవస్థను మార్చకుండా విద్యా రంగంలో మార్పులు తీసుకురావడం అసాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరల్డ్ క్లాస్, కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రద్దుచేసి కామన్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కూడా కార్పొరేట్ విద్యా సంస్థలకు తలొంచే నడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామజ్యోతి, గురుకులాల ఏకీకరణ అంటూ నిధులను దారి మల్లించడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఉమ్మడి డైరెక్టరేట్ ఏర్పాటు తర్వాత దళిత, గిరిజన విద్యార్థులకు నష్టం జరుగకుండా చూస్తామని ఈ సందర్భంగా వక్తలు హామీ ఇచ్చారు.

- దక్కన్ న్యూస్ ద

## తెలుగు జాతీయాలు

- కత్తులు దూశారు
- కదిపితే కందిరీగల తుట్టె
- కథ కంచికి చేరింది
- కథలు చెప్పొద్దు
- కథల రామరాజు
- కను గానక
- కన్నేయటం
- కన్నీటి వరద అయ్యింది
- కన్నీరు మున్నీరుగా
- కన్నీళ్లు కట్టలు తెంచుకున్నాయి
- కన్ను కుట్టింది
- కనుబొమలు ముడిబడ్డాయి
- కన్ను మిన్ను కానడం లేదు
- కన్ను పడింది
- కన్నెర్ర చేశాడు
- కన్నాకు
- కన్నూ మిన్నూ కానక
- కనుసన్నల మెలగు
- కన్నీళ్ళు తుడుచు
- కన్నీరు మున్నీరై పారు
- కన్నీటి వరద
- కన్నుల నిప్పులు రాలు
- కన్నులలో నిప్పులు పోసుకుంటున్నారు.
- కన్నుల పండుగ
- కన్ను పెద్ద కడుపు చిన్న
- కన్ను వేయు
- కన్ను కుట్టు
- కన్నులు కాయలు కాచు
- కన్నులు గప్పి తప్పించుకున్నారు.
- కన్నులు వాచు
- కన్నులు నెత్తిమీదికి వచ్చాయి
- కన్నులుపైకి వచ్చు
- కప్పదాటు వైఖరి
- కప్పను మింగిన పాము లాగ ఉన్నాడు
- కప్పదాటులు వేయుట
- కప్పల తక్కెడ
- కప్పను తిన్న పాము
- కబంధ హస్తాలు

అడుక్కొని తినేవాళ్లకు అరవై ఊళ్లు

# మన యాస... ఇక మన బాస!

మన దప్పుల దరువుల్లో పుట్టాయి మన అచ్చులు
మన నాగేటి చాళ్ళలో మొలకెత్తాయి మన హల్లులు
మన కన్నీళ్ళ నుంచి పుట్టుకొచ్చాయి మన అచ్చులు
మన కష్టాల నుంచి అవతరించాయి మన హల్లులు
మన అచ్చులు, మన హల్లులు మనకెరుకే...
ఆంధ్ర ఆధిపత్యం నుంచి తెలుగును కాపాడుకుందాం

ఆంధ్ర ఆదికవికే నేర్పిన ఘనత మనది...
కాదంటారా చరిత్ర తెలిసినవారెవరైనా
మన వద్దే నేర్చుకుని మనకే నేర్పుతామంటే ...
తెలుగు పుట్టిన గడ్డపై సహిస్తారా ఎవరైనా
మన అచ్చులు, మన హల్లులు మనకెరుకే...
ఆంధ్ర ఆధిపత్యం నుంచి తెలుగును కాపాడుకుందాం

మన సందుగొందులు మనకెరుకే
మన పదాల సంధులూ మనకెరుకే
పాతబస్తీ సమోసాలు మస్తుగ తిందాం
పదబంధాల సమాసాలతో ఆడుకుందాం
మన అచ్చులు, మన హల్లులు మనకెరుకే...
ఆంధ్ర ఆధిపత్యం నుంచి తెలుగును కాపాడుకుందాం

అచ్చరాలు తక్కువైతే మిన్ను విరిగి మీద పడుతదా
అన్ని బాసలకూ వందలాదిగా అచ్చరాలు ఉన్నాయా?
యాభై ఆరు అక్కరాల్లో మనకు పనికిరానివెన్నో
ఇరవై ఆరో, ముప్పై ఆరో ఉంటే పని నడవదా?
మన అచ్చులు, మన హల్లులు మనకెరుకే...
ఆంధ్ర ఆధిపత్యం నుంచి తెలుగును కాపాడుకుందాం

మన బాసను యాసగా మార్చారు
వ్యాకరణానికి అనువుగా లేదన్నారు
అసలు సిసలు అచ్చ తెలుగు బాస మనదే
వ్యాకరణంతో జట్టు కట్టింది మన యాసనే
అవసరమైతే వ్యాకరణంతో రణం చేద్దాం
మన బాసకు తెలంగాణ తోరణం కడుదాం

పరాయి అక్కరాలను తొలగించుకుందాం
మన అక్కరాలతోనే మాట్లాడుకుందాం
నిండుగుండెతో చేరిన మనల్ని చేరిన
ఉర్దూ పదాలను అక్కున చేర్చుకుందాం
పరాయి వలస పాలన వదిలించుకున్నాం
మనవి కాని అచ్చరాలనూ వదిలించుకుందాం

మన గోసనే మనకు బాస
మన యాసనే మనకు బాసట
గోసలన్నీ తీరి మన రాష్ట్రమొచ్చింది
ఒకనాటి యాస నేడు మనకు బాస
బాసమ్మా మా మదిలో నీ రూపం తెలంగానం
బతుకమ్మలా నిను బతికించుకుంటాం

తెలంగాణ గడ్డ అనాదిగా పోరాటాల అడ్డ
ప్రజలే కాదు...అచ్చరాలూ కలబడుతాయి
కలబడి నిలబడి బరిగీసి పోరు చేస్తాయి
సంస్కృతాంధ్ర విలువలను ధ్వంసం చేస్తాయి
మసిపూసి రాసిన చరిత్రను తిరగరాస్తాయి
కలకాలం ప్రజా సంస్కృతిలో నిలిచి ఉంటయి

మన యాస...మన గోస...ఇదీ మన తెలుగు
మన అచ్చ తెనుగు ప్రతి నోటా వినసొంపు
మన తెలుగు సోయి...నేల తల్లికీ ఎంతో హాయి
మన తెలుగు వెలుగు...ప్రతి నోటా నిలుచు
ప్రతి యెద నిండా ప్రవహించునిక మన తెలుగు
తెలంగాణలో ప్రతి ఇంటా ఇక మన బాస వెలుగు

– వీఎం



**'పుష్కర దృశ్యం' పేరుతో ఆగస్టు 19న తెలంగాణ టూరిజం శాఖ, ఐసిసిఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో వీక్షిస్తున్న టీఆర్‌సీ చైర్మన్ వేదకుమార్**

అడుగనేరను ఊడ్చిపెట్టు అన్నట్లు

# సంస్కృతీ పరిరక్షణ అవసరం

**తెలంగాణ మాండలికాలు, భాష ప్రయోగాలు, తెలంగాణ సామెతలు, తెలంగాణ కళలు, సంగీ తం, జానపద గేయాలు మరుగున పడిపోయాయి. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందువల్ల తెలంగాణ అకాడమీని వెంట నే స్థాపించి, 'తెలంగాణవాణి'ని, భాష, యాసను రక్షించాలి.**

**తె**లంగాణ ప్రజల భాష, యాస, సంస్కృతి, చరిత్రను రాబోయే తరాలకు అందించటానికి తెలంగాణ అకాడమీ ఏర్పాటు కావాలి. భాషలనుబట్టి కూడా మన దేశంలో రాష్ట్రాల విభజనను చేశారు. తెలంగాణ ప్రజలు అస్తిత్వం, భావం, భాష, యాసకోసం తెలంగాణ ప్రభుత్వం వెంటనే దృష్టిసారించాలి. ఒకటినుండి పదవ తరగతి దాక తెలుగు, సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలను పూర్తిగా మార్పిడి చేసి 'తెలంగాణ ఘనత'ను విద్యార్థిలోకానికి అందించటం హర్షణీయం. తెలంగాణ సంగీతం, నృత్యం, నాట్యం మొదలైనవి ప్రజలకు చేరవేయటానికి తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత, నాటక అకాడమీ, తెలంగాణ లలితకళా అకాడమీని తెలంగాణ ప్రభుత్వం సత్వరమే ఏర్పాటు చేయాలి. 'తెలంగాణ సాంస్కృతిక సారథి' పేరిట కళాకారులకు ఉద్యోగాలు కల్పించినంత మాత్రాన సరిపోదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1957సం.లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని ఏర్పాటుచేసి సాహిత్యకారులకు కొత్త జీవంపోశారు. ఇప్పుడు తెలంగాణ భాష, యాస రక్షణకోసం తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటుచేసి, తెలంగాణ భాష, సాహిత్య పరిరక్షణకు నడుం బిగించాలి.

1956లో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఏర్పాటుచేసి, కళాకారులకు నూతన ఉత్తేజం కల్పించారు. కళామతల్లిని ఆదరించారు. ఆ తర్వాత అది సంగీత, నృత్య, నృత్య నాటక అకాడమీల పేరుతో మూడుగా విడిపోయింది. 1981లో లలితకళా అకాడమీ అంతర్జాతీయ తెలుగుసంస్థలు ఆవిర్భవించాయి. ఇన్ని పేర్లతో సంస్థలు అవసరం లేదని 1983లో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ప్రభుత్వం నిర్ణ యించింది. అన్నింటినీ విలీనం చేసి 'తెలుగు విజ్ఞానపీఠం'లో కలిపివేశారు. కొత్త పేరుపెట్టారు. తెలుగుభాషను ఆధునీకరించి బోధన భాషగా, పరిపాలన భాషగా అన్ని స్థాయిల్లో అమలుచేయాలని 1966లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం ఒక కమిటీని వేసింది. ఈ కమిటీ భాష, అవసరంతోపాటు భాషా సంస్థను ఏర్పాటు చేయాలని కమిటీ నివేదిక సమర్పించింది. ఇదే సమయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రీజినల్ లాంగ్వేజెస్ను ఉన్నత విద్యాస్థాయిలో బోధన భాషగా ప్రవేశపెట్టాలని ఆదేశాలు జారీచేసింది. 1968 ఆగస్టు 6 నుండి తెలుగు అకాడమీని స్థాపించారు. ఐతే తెలుగు అకాడమీవల్ల ఇంటర్, డిగ్రీ, స్నాతకోత్తర స్థాయిలలో తెలుగు భాషను సుసంపన్నం చేయలేదు. తెలంగాణ మాండలికాలు, భాష ప్రయోగాలు, తెలంగాణ సామెతలు, తెలంగాణ కళలు, సంగీతం, జానపద గేయాలు మరుగున పడిపోయాయి. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందువల్ల తెలంగాణ అకాడమీని వెంటనే స్థాపించి, 'తెలంగాణవాణి'ని, భాష, యాసను రక్షించాలి. 'తెలుగు' పేరుతో భాష, సాహిత్య, సాంఘిక, వైజ్ఞానిక త్రైమాసిక పత్రిక వస్తున్నట్లే 'తెలంగాణ' పత్రికను ప్రచురించి కవులు, గాయకులు, సాహిత్యప్రియులను అలరించాలి. తెలంగాణ భాషా, సంస్కృతి, సాహిత్యంపై పరిశోధన చేయటానికి, విదేశీయులకు శిక్షణ ఇవ్వటానికి విశ్వవిద్యాలయాలను ప్రత్యేకంగా నెలకొల్పాలి. కవులు, పండితులు, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారి గురించి విస్తృత ప్రచారం కల్పించాలి.అఖిల భారత తెలంగాణ మహాసభలు, ప్రపంచ తెలంగాణ మహాసభలను నిర్వహించాలి. తెలంగాణ భాషా సంఘాన్ని ఏర్పాటుచేయాలి.

**– రావుల రాజేశం**

## మీ అభిప్రాయాలకు, రచనలకు ఆహ్వానం

పత్రికలో వెలువడుతున్న రచనలపై మీ అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం. పత్రిక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై మీ సలహాలు, సూచనలు కోరుతున్నాం. మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, రచనలు పంపించాల్సిన చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Fax: 040-27635644, Mobile: 9030626288; deccanlandindia@gmail.comకు కూడా మీ రచనలు, లేఖలను ఇ–మెయిల్ చేయవచ్చు.

అడుగు తప్పితే అరవై ఆరు గుణాలు

# అసలు తెలుగు ఎవరిది?

ఇంతకీ తెలుగు ఎవరిది? 'గుడ్డొచ్చి, పిల్లను వెక్కిరించడమంటే ఇదే! తెలుగు భాష పుట్టింది తెలంగాణలో. పెరిగింది తెలంగాణలో. ఇది చారిత్రక సత్యం.కానీ తెలంగాణ భాషను తెలుగు భాషే కాదంటున్నారు కోస్తాంధ్ర వాళ్లు. వాళ్లదే దండి భాష అంటూ, తెలంగాణ మాండలికాన్ని అవహేళన చేస్తున్నారు. నిజానికి తెలుగు ఎక్కడ పుట్టిందో తేలాలంటే మొట్టమొదట రాజ్యస్థాపన ఎక్కడ జరిగిందో తేలాలి. భారత దేశంలోకి ఆర్యుల రాక తర్వాత క్రీ.పూ.6 వ శతాబ్దం నాటికి ఏర్పడ్డ షోడష మహా జనపదాల్లో 'అశ్మక' ఒకటి. ఇది నేటి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ప్రాంతం. దీని రాజధాని పోతలి (నేటి బోధన్). క్రీ.పూ.5వ శతాబ్దం నాటికి ఆంధ్ర గోపులు, కరీంనగర్ జిల్లా కోటిలింగాల రాజధానిగా రాజ్య స్థాపన చేశారనీ, క్రీ.పూ.2వ శతాబ్దం నాటికి ఇది శాతవాహనుల వశమైందని శాస్త్రీయంగా రుజువైంది. దీంతో ఆయా కాలాల్లో ఆంధ్రా ప్రాంతం కంటే ముందే తెలంగాణలో భాషా వికాసం జరిగి ఉండాలి. కరీంనగర్ జిల్లా కోటి లింగాలలో జరిగిన తవ్వకాల్లో లభ్యమైన శాతవాహనుల పూర్వీకుల నాణేలపై ప్రాకృత బ్రాహ్మీలిపిలో 'రాణో గోభద', 'రాణో నారన'.. అంటూ చెక్కిన పేర్లు నేటి తెలుగుకు దగ్గరగా ఉన్నాయి. ఇదే జిల్లాలోని పెద్ద బొంకూర్ (శాతవాహనుల పట్టణం) తవ్వకాల్లో లభ్యమైన టెర్రకోట ముద్రికపై క్రీ.పూ. 2వ శతాబ్ది నాటి బ్రాహ్మీలిపి లక్షణాలతో 'విజయ పురహర కస రథస' అని చెక్కి ఉంది. ధూళికట్ట తవ్వకాల్లో లభించిన ఓ ముద్రికపై 'అజని సిరియ గామె కుమరియ' అని (కీ.పూ.2వ శతాబ్దం), ఇక్కడి బౌద్ధ స్తూపానికి అతికిన 'నాగముచిలింద' పలకంపై 'గహపతినో పతాలస మతూయదానమ్'అని చెక్కి ఉంది. ఓ గహపతి దీనిని స్తూప నిర్మాణానికి దానం ఇచ్చాడని అర్థమవుతోంది. ఇవన్నీ మన ఇప్పటి తెలుగుకు చాలా దగ్గరగా ఉన్నాయి. క్రీ.శ. 930-955 మధ్య కాలంలో వేములవాడ రాజధానిగా 'సపాదలక్ష'నేలిన రెండవ అరికేసరి ఆస్థాన కవి, పంపడి తమ్ముడు జినవల్లభుడు, కరీంనగర్ జిల్లా గంగాధర, కురిక్యాల గ్రామాల మధ్య ఉన్న బొమ్మలగుట్టపై వేయించిన శాసనంలో తొలి తెలుగు కంద పద్యాలున్నాయి. ఇక్కడ పుట్టి, పెరిగిన వందలాది కవులు, రచయితలు సుమారు వెయ్యేళ్లుగా సాహిత్య సృజన చేస్తున్నారు. ఇలా తొలి రాజ్యాల నిర్మాణం, తెలుగు భాష, సాహిత్య వికాసం గోదావరి, కృష్ణా నదుల మధ్య (నేటి తెలంగాణలో) జరిగింది. అలాంటప్పుడు తెలంగాణ భాష అసలైన తెలుగు కాకుండా ఎలా ఉంటుంది? తెలంగాణ పదాలు, తెలుగులో మొట్టమొదటి పదాలు. అందుకే ఎంత వద్దనుకున్నా ఇలాంటి వేలాది పదాలు కోస్తా, రాయలసీమల్లోని ప్రాంతాల్లోనూ సజీవంగా ఉన్నాయి. ఈ విషయం సీమాంధ్ర మేధావులకు తెలుసు. కానీ నేరుగా వాడరు. ప్రాస కావాల్సి వచ్చినప్పుడో, ఇతరత్రా తప్పనిసరి పరిస్థితుల్లోనో పక్కన పెట్టేసిన తెలంగాణ పదాలనే వాడేస్తుంటారు. 'రైక' 'పాలపిట్ట..'లాంటి పదాల్లో జరిగిందదే! ఏ భాష అయినా మొదట కొద్ది పదాలతోనే పుడుతుంది. ఆ తర్వాత అవసరానికి అనుగుణంగా కొత్త పదాలను కలుపుకుంటూ విస్తరిస్తుంది. వికాసం పొందుతుంది. సహజంగా గ్రామీణుల భాష వారు చేసే పనులు, ఉపయోగించే పరికరాలు, వస్తువులకే పరిమితమవుతుంది. చుట్టుపక్కల ప్రాంతాల వారి సంపర్కం వల్ల దినదినాభివృద్ధి చెందుతుంది. ముస్లింలు, ఆంగ్లేయుల పరిపాలన కాలంలో తెలుగు నాట చోటుచేసుకున్న (భాషా కాలుష్యం) భాషా వికాసం సంగతి తెలిసిందే!

**ఇక్కడ పుట్టి, పెరిగిన వందలాది కవులు, రచయితలు సుమారు వెయ్యేళ్లుగా సాహిత్య సృజన చేస్తున్నారు. ఇలా తొలి రాజ్యాల నిర్మాణం, తెలుగు భాష, సాహిత్య వికాసం గోదావరి, కృష్ణా నదుల మధ్య (నేటి తెలంగాణలో) జరిగింది. అలాంటప్పుడు తెలంగాణ భాష అసలైన తెలుగు కాకుండా ఎలా ఉంటుంది? ఇదిలా ఉంటే.. సీమాంధ్రులకు తెలంగాణ 'క్రియా పదాలను' వెక్కిరించడం పరిపాటిగా మారింది.**

ముస్లింల పాలనలో ఉన్న తెలంగాణ తెలుగులో ఉర్దూ పదాలు, ఆంగ్లేయుల పాలనలోని కోస్తా, రాయలసీమవాసులు మాట్లాడే తెలుగులో 'ఆంగ్ల' పదాలు దొర్లడం సహజం. ఈ విషయాన్ని అర్థం చేసుకునే పెద్ద మనసు కోస్తావాసులకు లేకే పరిస్థితి ఇంత దూరం వచ్చింది. ఆధిపత్యం నుంచి అవహేలన పుట్టింది. ఎవరేమన్నా ఇది చారిత్రక సత్యం.

**- చిల్ల మల్లేశం**



**మహబూబ్‌నగర్ జిల్లా ఫరూఖ్‌నగర్ మండంలోని హాజిపల్లి గ్రామంలో ఆగస్టు 24న నిర్వహించిన గ్రామజ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నరసింహన్, మంత్రులు కేటీఆర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీ జితేందర్‌రెడ్డి తదితరులు**

అడుగు దాటితే అక్కర దాటుతుంది.

# ఇంట్లనుండే షురుగవాలె!

నేనేంది, తెలంగాణ ఏంది, దాని వాదం ఏంది. దీని గురించి చాన రాసేదున్నది, ఈ వ్యాసం తర్వాత వచ్చేవాటిల్నుండ అవే ఉంటియి అప్పటి దాక జర ఆగాలె. తెలంగాణ వందల ఏల్ల నుంచి ఎన్నో రకాల భాషలతోటి ప్రభావితం అయింది. ముఖ్యంగా చివిరి నాలు గొందల ఏల్ల నుంచి, పైకి పోతె మరాఠీ, అటు పక్కకి పోతె ఇంగ్లీషు, ఇటు పక్కకు పోతె కన్నడ, హైద్రాబాదుకు పోతె ఉర్దు. తెలంగాణ భాషను 'సంకర భాష' 'ప్రామాణిక భాష కాదు' 'ఏవోనండి వాళ్లు మాట్టదేదాంట్లో అవగింజంత వ్యాకరణం ఉండి చావదు' అని ఎన్నో తీర్ల మజాక్ జేస్తరు. ఒక భాష గొప్ప సంభాషించుకోనీకి, సంభోధించుకోనీకి ఒక సాధనం మాత్రమే, భాషను కొలుస్తమా? ఒక భాష గొప్ప ఇంకోటి కాదని ఏముంటది, ఎవని భాష వానికి గొప్ప!

మా అమ్మగారోల్లది సికింద్రాబాద్, నయినోల్లది గంగదేపల్లె (గంగదేవిపల్లె, వరంగల్ నుంచి నర్సంపేట పొయ్యేదార్ల). (మా తాత సికింద్రాబాద్ నుంచి గంగదేవపల్లెకి 155 కిలోమీటర్లు సైకిల్ ఏస్కోని ఒచ్చెటోడంట అమ్మని నూడనీకి, ఎంతైనా ఆ జమానాల మన్సులే వేరు). నాకు ఊహ తెల్సినప్పటి నుంచి మానాయిన 'ఈనాడు' పేప రేయించుకుంటడు (పదేల్ల కింద, వేరె పేపర్లు ఎట్లుంటయో సూద్దం అని కోశిశ్ చేసిండంట, కని అల్వాటైన పానంగద నచ్చలేదంట) నేను రెండేల్లున్నప్పుడే నన్ను ఇంజనీర్ను జెయ్యాలనుకున్నడంట.

నాల్గేల్లు ఉన్నప్పుడు తెల్ల కుర్తా-పైజామ ఏసి పోడుగు నామం పెట్టి మేముండే లేబరోల్ల వాడల (పది పన్నెండేల్ల కింద మూసేసిన ఆజంజాహి మిల్లు కార్మికులంతా ఉండే వాడ పేరు) సైకిల్ మీద తీస్క పోతుంటే 'ఈల్ల పిలగాడు సూడు అచ్చం బాపనోల్ల పిలగానిలెక్క ఎంత ముద్దొస్తడో' అనెటోల్లని చెప్పేది మా అమ్మ, అదేందో బాపనోల్లు తప్ప ఇంకవేరే పిల్లగాండ్లు ముద్దుగుండనట్టు! బడిల సదివే దాని కంటె వాడల నేర్సుకునేటియే ఎక్కువ కదా? ఇంటికొచ్చి ఓనాడు ఎవర్నో 'లం*కొడ్కా!' అని తిట్టంగ ఇన్న నాయిన నెల తిర్గక ముందే వరంగల్ల ఇల్లు తీస్కున్నాడు. నాకొడ్కు 'దొరబిడ్డ' లెక్క పెర్గాలె, పెద్ద ఇంజనీరు కావాలె అన్న కోరిక, ఎన్నో కష్టాలు పడి తీర్చుకున్నడు. మా అమ్మానాయినల కష్టం నన్ను పెద్ద ఇంజనీరును జేసిందో లేదో గని, అమెరికాల సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌ని మాత్రం జేసింది.

తెలంగాణలగూడ ఒకో ప్రాంతానికి కొంచెం యాస, పదాలు మారుతుంటయి. మా అమ్మ పట్నం (సికింద్రాబాద్)ల పెరిగింది కన్క నైజామోల్ల ఉర్దు కలగలిపినట్టు మాట్లాడేది. చిన్నతనంల అప్పుడప్పుడు అమ్మను నాయిన 'ఒచ్చిండు, పోయిండు... ఏం భాష ఇది పట్నపు తుర్కం' అని ఎక్కిరించెటోడు. చిన్నతనంల ఏమైతుందో ఎర్కగాలె. అందరితోటి కలిసి నేనుగూడ నవ్వేటోన్ని. అమ్మగూడ నవ్వినా అండ్ల కొంచం బాధ కనిపించేది. ఇట్ల సంవత్సరానికోసారో రెండు సార్లో అమ్మను ఎక్కిరించినట్టనిపిచ్చేది. ఏం సమజ్ గాక పోతుండె.

> **చిన్నతనంల అప్పుడప్పుడు అమ్మను నాయిన 'ఒచ్చిండు, పోయిండు...ఏం భాష ఇది పట్నపు తుర్కం' అని ఎక్కిరించెటోడు. చిన్నతనంల ఏమైతుందో ఎర్కగాలె. అందరితోటి కలిసి నేనుగూడ నవ్వేటోన్ని. అమ్మగూడ నవ్వినా అండ్ల కొంచం బాధ కనిపించేది. ఇట్ల సంవత్సరానికోసారో రెండు సార్లో అమ్మను ఎక్కిరించినట్టనిపిచ్చేది. ఏం సమజ్ గాక పోతుండె.**

బడిలగూడ తెలుగు పాఠాలప్పుడు, పుస్తకాలల్ల ఉన్నది ఉన్నట్టు సదివినా రాసినా, అప్పుడప్పుడు వాడుక భాషదొర్లేది. పంతులమ్మ ఎక్కిరించేది, అప్పుడప్పుడు కొట్టేది, మార్కులుగూడ తీసేసేది. అరె నేను రాసినదాంట్ల తప్పేమున్నది. 'వచ్చాడు.. పోయాడు..' అనకుంట 'వచ్చిండు... పోయిండు...' అన్నంత మాత్రాన వచ్చెటోడు రాక మానుతడా, పొయేటోడు పోక మానుతాడా అనుకునేది. చెప్పేది రుబ్బి రాసి మార్కులు రాంకులు ఎట్ల తెచ్చుకోవాలో చెప్పే సదువులాయె మనయి, తర్కం నేర్పుతారా, ఎదురుప్రశ్నలడుగుతె ఊకుంటరా? ఆ మద్య వరదొచ్చినట్టు (ప్రవేట్ రెసిడెన్షియల్) ఇంటర్ కాలేజీలొచ్చె, పదో తర్గతి అయినంక తీస్కపొయ్యి గుంటూర్ల ఏసె, ఇంకేం జెప్పాలె ఆడ తుమ్మినా పాపమే దగ్గినా పాపమేనాయె. ఏడికి పోయినా భాషా, ప్రాంతం పేరుమీద వెక్కిరింతలైతే తప్పలె, ఏంది ఈ లొల్లి అనుకుని ఊకునేది. అవసరమైన దెగ్గెర మాట మార్చుకుని ఉండాల్సొచ్చేది. అట్ల ఇష్టం ఉన్నాలేకున్నా ఆడ ఉండాలె కాబట్టి 'ఆంధ్రం' అల్వాటు జేస్కున్న.

అమెరికా ఒచ్చిన కొత్తల అందర్లెక్కనే జోష్‌ల ఒచ్చిన, కొన్నేల్లకు సెప్టెంబర్ 11 దుర్ఘటన ఐంది. రోజులు మారేకొద్ది, పరిస్థితులు మారేకొద్ది, జిజ్ఞాస పెరిగి అది ఇది సదవుకుంట సింగిల్‌ట్రాక్ మైండ్‌సెట్ ఒదిలి కొంచం హేతుబద్ధంగ ఆలోచించే టైంల తెలంగాణ పేరు వార్తల్ల విన్న, కొన్ని రోజులు అయోమయ పరిస్థితుల ఉండుడు. తర్వాత తెలుస్కోవాలనె కొరికతోటి సదువుతుంటె తెలంగాణ చరిత్ర దాని భాష, కళ, సంస్కృతి, బతుకుల అనిచివేతల గురించి సదివిన కొద్ది కొత్త విషయాలు తెలుసుడు. మొత్తానికి ఆలస్యమైనా నేనెవరినో నా ఏర్లెక్క దున్నయో నాగుర్తింపు ఏందో తెలుసుకున్న, నా చిన్నతనం నుంచి అనుభవించిన (కొద్దిపాటిదైనా) అసమానతలకు ఓ సమాధానమైనా

అడుసు తొక్కనేల కాలు కడుగనేల

దొరికిందిప్పటికి.

మా నాయిన ప్రవర్తనలకి కారణాలు కనిపిచ్చుడు మొదలైనయి. గత ఇరవై ముప్పై ఏళ్ల నుంచి వస్తున్న సాంస్కృతిక మార్పులకు నాయినగూడ ఎట్ల బలైయిండని అర్థమైంది. ముందు వార్త పత్రికలతోటి ఇప్పుడు కేబుల్ టీ.వీ తోటి, ఇట్ల మాట్లాడితెనే సరిగ్గ మాట్లడినట్టు అట్టైతె కాదు అని ఒక స్లో పాయిజన్ లెక్క ముప్పై ఏల్లు తెలంగాణ ప్రజలను ఎట్ల న్యూనతాభావానికి గురిజేసిండ్రో తెల్సొచ్చింది. జనం వాడే భాష ఏడ ఇనబడ్తది, ఆకాశవాణిలనా, టి.వీలల్లనా, పత్రికలల్లనా?

మార్చి 2006ల తెలంగాణకు పోయినప్పుడు, ఆ ఊరు ఈ ఊరు తిర్గినంక ఇంక చాన అర్థమైనయి. మొత్తానికి ఇంక తిరిగి పయనమయ్యే టైం దగ్గర్కొచ్చింది. అందరం కలిసి తింటున్నప్పుడు ఎప్పటిలెక్క అమ్మ మీద ఏసే పాత జోకు ఈసారి నా మీద ఏసిండు నాయిన "ఏమిరా అమెరికా పోయినాగాని మీ అమ్మగారోల్ల భాష మర్చిపోలేదా? అని, ఎప్పటిలెక్కనే అమ్మ నవ్వుకుంట అన్నం పెట్టుకుంట కూసున్నది. 'నాయినా! నేను ఈ గడ్డ మీద పుట్టిన, ఈ నేల నాది, ఈ భాషనాది, ఇది బైటికి చెప్పనీకి నేను ఏ మాత్రం సిగ్గుపడ'నని చెప్పిన.

అమ్మ ఎప్పటి తీరుగ తల్కాయ దించుకోకుంట, నన్ను జూసి సంబర పడ్డది. తల్కాయ దించుకునుడు ఈమారు నాయిన వంతైంది. ఇదే మాట ఇర్వై ఏళ్ల కింద ఎవలన్న మా నాయినకు చెప్తె బాగుండేది. నేనిన్ని రోజులు నా గుర్తింపు కోసం కొట్లాడల్సిన అవసరం లేకుండేది, రాకుండేది. **– జయప్రకాశ్**

https://japes.wordpress.com/2006/10/05/telanganavaadam_intla_nundi_shuroogaavale/

## నీకు తెలుగు మాట్లాడరాదా.. ?

**ఓ** దినమ్ ఎప్పటిలేక్కే **Animation institute**లో క్లాసు వింటున్నాం. ఆ దినం మా ఫాకల్టీ అందర్ని ఒక్కొ క్కరుగా వచ్చి వాళ్ల గురించి చెప్పి అందరితో పరిచయం చేసు కొండ్రి అంది. కొంత మంది చెప్పిసిండ్రు, నా వంతు వచ్చింది... నాకేమో ఇప్పుడువచినంత అంగ్రేజీ గూడా రాదాయే గపుడు, మేడంతోని ముందే జెప్పిన, మేడం నాకు ఇంగ్లీష్ సరిగా రాదూ నీను తెల్గులనే పరిచయం చేసుకుంట అని, సరే అంది... నీను గూడా అందరి ముందుకేల్లి నాగురించి చెప్పడం శురూ జేసినా...

"నా పేరు శ్రీనివాస్ రావు గుంజ, మాది కేసముద్రం. గది వరంగల్ దగ్గరుంది.. నా జిందగీల శానా జేయ్యాలనుంది" గింత జెప్పిన్నో లేదో నీనేదో ప్రపంచకంలలేని నయా బాష మాట్లాడ్తనన్నట్టు అందరు సూడబట్టే నాదిక్కు... గింతల నా దోస్తొక్కడు సైగాజేయబట్టే, అదేదో పరువుపోతున్నట్టు మొకం బెట్టి గిట్లనబట్టే "ఒర్వారి జరంత ఆంధ్రల మాట్లడుర"... నాకేమో ఆంధ్రల మాట్లాడుడు నచ్చదాయే..

గట్లనే మన కమ్మనైన తెలంగాణా తెల్గుల మాట్లాడిన... తర్వాత 2 ఏండ్లు గడిసి పోయినాయి నాకుగూడ ఆంధ్ర తెలుగు వచేసే.. కానీ మన తెలంగాణా దోస్తులతోటి మన తెలంగాణా యాసల మాట్లాడుతనే ఏదో తెల్వని సంతోషం.. మన యాసల మాట్లాడితే, నీకు తెలుగు మాట్లాడరాదా అని ఎకిలి నవ్వు నవ్వుకుంట ఎక్కిరించబట్టే గీ ఆంధ్రోల్లు. అరె ఎవ్వని యాస గానికి ముద్దు, మనయాస నచ్చకపోతే మూసుకొని కూసోవలె, మనగ్గుడా నచ్చదాయేగా ఆంధ్ర తెలుగు గిట్టని మనమేమైన ఎక్కిరిస్తనమా గాళ్ళని...

నీను ఫిలింసిటీల పంజేసేటప్పుడు గాడగూడ ఒకడున్దేది, నీను మాట్లాడినప్పుడల్లా నీకు తెల్గు మాట్లాడరాద, ఇంకా మీ తెలంగానోల్లకేవ్వరికి తెలుగు సరిగా మాట్లాడరాద నేది.. నీనోక్కటే అన్న "ఒర్వారి నీను తెలంగానోన్ని తెలంగాణా యాసలనే మాట్లాడ్త.. గట్టనే నువ్వు ఆంధ్రోడివి నువ్వు నీ ఆంధ్రల మాట్లాడుతవ్... నీకు మా తెలంగాణా యాస వస్త లేదని ఎన్నడన్నా అన్నాన వారి, గిదేర బై మాకు మీకు వున్న తేడ, మా యాస అర్థంగాకపోతే మల్లోక్కసారి అడుగు దాని అర్థం జెప్తం, గంతే గాని మా యాసను గాని బాసను గాని ఎక్కిరిస్తే మర్యాద దక్కది" అన్ని జెప్పిన.

**– శ్రీనివాస్ రావు గుంజ**

**(బ్లాగ్ /ఫేస్‌బుక్ పేజ్ నుంచి)**




**ఆగస్టు 17న వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లిలో గ్రామజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజలనుద్దేశించిన మాట్లాడుతున్న సిఎం కె.చంద్రశేఖర్‌రావు. హాజరైన డిప్యూటీ సిఎం, స్పీకర్, ఎమ్మెల్యేలు**

అడేజావ్ వచ్చి బడేజావ్ అన్నదట

# ఎచ్చమ్మ కథల యశోదమ్మ

**1929**లో మహబూబ్‌నగరం జిల్లా బిజినేపల్లి గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన పాకాల యశోదారెడ్డి తన సహజమైన ప్రతిభతో విశ్వవిద్యాలయం ఆచార్యులుగా ఎదిగారు. అంతేగాక అధికార తెలుగు భాషాసంఘం ఛైర్మన్ పదవిని అధిష్ఠించిన ఏకైక మహిళ ఆమె. మంచి వక్త. అటు సంస్కృత సమాసభరితమైన శైలిలో, ఇటు తెలంగాణ జాతీయాలు, సామెతలు, పలుకుబడులు నిండిన శైలితో ఆమె సమానంగా... ధారాళంగా వేదికల మీద మాట్లాడేవారు. అభిమానం గల తెలంగాణ ముద్దుబిడ్డ యశోదారెడ్డి. తెలంగాణ ప్రాంతంలో స్త్రీలు చదువుకుని వేదికలు ఎక్కి మాట్లాడటం అరుదైన కాలంలో ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి ప్రసిద్ధ చిత్రకారుడు పి.టి.రెడ్డి ఆకర్షితుడై ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆయన గీసిన అనేక చిత్రాలకు ఆమె స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి.

ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించేవారు. అలాంటి కళాఖండాలు ఆమె వద్ద ఎన్నో ఉంటాయి. పి.టి.రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైభవాన్ని ఆమె గుర్తించగలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేవారు. యశోదారెడ్డి మంచి వక్తృత్వ పటిమ ఉన్న దివాకర్ల వెంకటావధాని శిష్యురాలు. గురువు నుంచి ఆమెకు కొన్ని లక్షణాలు అలవడ్డాయి. అందుకే విద్యార్థి దశ నుంచే మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. స్త్రీలు పరదాల చాటున ఉన్న రోజుల్లోనే ఆమె ఎంతో ధైర్యంగా వేదికల మీద ప్రసంగాలు చేసేవారు. ఇది చాలా మందికి విచిత్రంగా తోచేది. అంతటితో ఆగకుండా రేడియోల్లోనూ ఆమె మాట్లాడేవారు.

1950 నుంచే ఆమె ఆలిండియా రేడియోలో 'మావూరి ముచ్చట్లు' శీర్షికతో తెలంగాణ భాష యాసలో వ్రాసిన కథలను చదివేవారు.

ఆ విధంగా తెలంగాణ భాషను విస్తృతంగా శ్రోతలకు విన్పించిన చక్కని కథకురాలు ఆమె. అందుకే తెలంగాణ భాష అనగానే తొలుత అందరికీ ఆమె పేరే గుర్తుకు వస్తుంది. కథలను చదివినప్పుడు వింటే ఆ కథలు ఇంకా బాగా రక్తికట్టేవి. ఆమె అచ్చం తెలంగాణ భాషలో వ్రాసిన కథలు మావూరి ముచ్చట్లు, ఎచ్చెమ్మ కతలు, ధర్మశాల పేరుతో మూడు సంకలనాలుగా వచ్చాయి. తెలంగాణ పల్లె జీవితం ఆ కథల్లో బాగా ప్రతిఫలించి కన్పిస్తుంది. 50వ దశకంలో సినిమాల్లో తెలంగాణ మాండలికాన్ని ఉపయోగించాలనుకునే వాళ్లు యశోదారెడ్డి వద్దకే వచ్చేవారు. ప్రముఖ నటి, స్వర్గీయ భానుమతి ఆమెకు మంచి స్నేహితురాలు. యశోదారెడ్డి ఇంటికి భానుమతి అప్పుడప్పుడు వచ్చేవారు. ఆమెను తెలంగాణ పిల్ల అని పిలి చేవారు. ప్రముఖ కవి, పండితులు విశ్వనాథ సత్యనారాయణ కూడా యశోదారెడ్డి ఇంటికి వచ్చేవారు. ఒకసారి ఇరువురి మధ్య ఆసక్తికరమైన సంభాషణ సాగింది. గోంగూరను తెలంగాణ ప్రజలు పుంటికూర అని పిలుస్తారు. పుంటికూర అనే పదం వింటే పుండు స్ఫురణకు వస్తుంది అంటూ విశ్వనాథవారు ఎగతాళి చేస్తే.. దానికి సమాధానంగా యశోదారెడ్డి.. గోంగూర అంటే గోకుడు గుర్తొస్తుంది మాకు అన్నారట వెంటనే.... చాలా ధైర్యంగా తన అభిప్రాయాలు వెల్లడించే వారామె.

**ఆ రోజుల్లో తెలంగాణ భాష, యాసలకు ప్రతినిధిగా కన్పించేవారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాక విమర్శకురాలుగా సంప్రదాయ సాహిత్య పరిచయం గల పండితురాలుగా పేరు సంపాదించుకున్నారు. తెలుగులో హరివంశములు అన్న ఆమె సిద్ధాంత గ్రంథం మన్ననలు పొందింది. తెలంగాణ స్పృహలేని ఆ కాలంలోనే ఆమె తెలంగాణ వీరాభిమానిగా పేరు సంపాదించుకున్నారు.**

ఆ రోజుల్లో తెలంగాణ భాష, యాసలకు ప్రతినిధిగా కన్పించే వారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాక విమర్శకురాలుగా సంప్రదాయ సాహిత్య పరిచయం గల పండితురాలుగా పేరు సంపాదించుకున్నారు. తెలుగులో హరివంశములు అన్న ఆమె సిద్ధాంత గ్రంథం మన్ననలు పొందింది. తెలంగాణ స్పృహలేని ఆ కాలంలోనే ఆమె తెలంగాణ వీరాభిమానిగా పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ జాతీయాలు, సామెతలు చాలా సేకరించారామె. కానీ వాటిని సంకలనంగా తీసుకురాలేక పోయారు. కానీ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన పుస్తకాలకు సంకలనకర్తగా ఉన్నారు. భర్త వేసిన వెయ్యికి పైగా పెయింటింగులు, శిల్పాలతో ఒక మ్యూజియం రూపొందించాలనే ఆమె కల నెరవేరకుండానే కాలంచేశారు. – ('సూర్య' సౌజన్యంతో)

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

**తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'చర్చ' కార్యక్రమాల వీడియోలను యూట్యూబ్‌లో అప్ లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియోలను అప్ లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం. దక్కన్ టీవీలో ప్రసారమవుతున్న 'చర్చ' కార్యక్రమాలను కూడా యూట్యూబ్ దక్కన్ టీవీ చానల్‌లో చూడవచ్చు.**

అతుకుల కాపురం, చిదుగుల మంట వంటిది

# 'గుంట చిక్కులు' లేనిది తెలంగాణ వాక్యం

తెలంగాణ వాక్యం మిక్కిలి సరళమైంది. ఏ విధమైన 'గుంట చిక్కులు' లేనిది. కర్త, కర్మ, క్రియ... ఎప్పుడూ ఈ మూడింటి వరుస మారదు. 'రాముడు శివుని విల్లు పుసుక్కున విరిచినాడు/ విరిచిండు/ ఇరిశిండు', 'రాముడు రావణున్ని చంపినాడు/చంపిండు...' ఇవి తెలంగాణ వాక్యాలు. కర్మ ప్రధానమైన వాక్యాలు ఉండనే ఉండవు. 'బడు' ప్రయోగాలు రానే రావు. సంయుక్త, సంక్లిష్ట వాక్యాల ప్రసక్తే ఉండదు. జీవితం ఎంత సరళంగా వుంటుందో, ఆలోచన ఎంత సరళంగా ఉంటుందో అంత సరళం తెలంగాణ వాక్యం. మరిన్ని విశేషాలు చూద్దాం.

☞ తెలంగాణ మాట ధోరణి నాదమయం, లయాత్మకం. శ్రుతి సుభగం. శ్రవణపేయం. తెలంగాణ వాక్యం తాళం తప్పనిది. తెలంగాణ వాక్యం ఒక రకమైన కావ్యం. తెలంగాణ మాట పాటకు మూలం. అందుకే ప్రపంచ సాహిత్యంలోని పాటలు అన్నింటికన్నా తెలంగాణ పాట ఉత్తమోత్తమం.

☞ తెలంగాణ మాట అతి పురాతనం. అమరావతి 'నాగబు' కన్న కోటిలింగాల 'గోబద' నాలుగొందల సంవత్సరాల కిందటిది.

☞ తెలంగాణ పదాలు తెలుగు నిఘంటువుల కాలం కన్నా పాతవి. నిజానికి నిఘంటుకారులకు తెలంగాణ పదాల పరిచయమే లేదు. వాటి ప్రాచీనతే తెలియదు. అందుకే 'శబ్దరత్నాకరం'లో 'నాగుంబాము, ఆంబోతు, తాంబేలు, యాసంగి' మొదలైన నిండుసున్నతో కూడిన పదాలు కనబడవు. అసలు నిండుసున్నే తెలంగాణ మాటకు నిండుదనాన్ని ఇచ్చింది. ఈ పూర్ణబిందువే తెలంగాణ పదానికి సంగీత ప్రధానం చేసింది.

☞ తెలంగాణ వాక్యం అర్థవంతమైంది. మాట అర్థస్ఫోరకమైంది. చల్లగా ఉండేది 'చల్ల'. మెత్తగా ఉండేది 'మెత్త'. ఎర్రగా ఉండేది, చేపలు మొదలైన వాటికి ఎరగా ఉండేది 'ఎర్ర'. లోపల బోలుతనం కల్గినవి 'బోలుప్యాలాలు', ఈ విధంగా వేలాది పదాలకు అర్థ నిర్ణయం చేయడానికి వ్యుత్పత్తి చెప్పడానికి వీలున్న మాటలివి.

☞ తెలంగాణ వాక్యం జీవితానికి దగ్గర. అనుభవానికి అతిసమీపం. శ్రమజీవన గంధంతోనూ, పేద బతుకు బంధంతోనూ పరిమళ భరితం అయిన బలమైన మాటలివి. 'నేతిబీరకాయల' కన్న 'అంబటి బీరకాయలు' అనడం తెలంగాణ ప్రత్యేకత. 'నేయి' అందరికీ అందు బాటులో లేనిది.'అంబలి'తాగి బతకడం తెలంగాణ సంస్కృతి.

☞ తెలంగాణ వాక్యం సహజమైంది. అది తెచ్చిపెట్టుకున్నది కానేకాదు. కౌగిలించుకున్నట్లు ఆత్మీయంగ, కరచాలనం చేసుకున్నంత ఆప్యాయంగ, అలాయ్ బలాయ్ తీసుకున్నట్లు అనుబంధంగ, శ్వాస తీసుకున్నంత సహజంగ వచ్చేది తెలంగాణ మాట. పైగా ముచ్చట చెప్పుకున్నంత ముద్దుగ తెలంగాణ మాట మంచి ముత్యాల పేట.

☞ తెలంగాణ వాక్యం స్పష్టమైంది. అర్థకాఠిన్యం లేని, అర్థావగతికి క్షతి లేని మాట ఇది. 'కట్టె, కొట్టె, తెచ్చె'అన్నంత స్పష్టం. డొంక తిరుగుడు లేనిది, వంకర దారుల్లో రానిది. అందుకే తేట తెలుగు అనే మాట తెలంగాణ మాటకే వర్తిస్తుంది.

☞ వావి వరుసలతో, బంధువాచకాలతో కూడిన వాక్యాలు తెలం గాణలో ఉన్నవి. 'తమ్మీ, అన్నా, బావా, చెల్లే, అవ్వా, నాయినా, చిచ్చా, కాకా, మామా, మర్దలు పిల్లా, వదినే, అక్కా, తాతా..' వంటి బంధువాచక సంబోధన లేకుండా వాక్య ప్రారంభమే జరుగదు. కులం, మతం, బంధం (బంధువులది)తో సంబంధం లేకుండా ప్రజలందరూ పరస్పరం మాట్లాడుకోవడం తెలంగాణ వాక్య వైశిష్ట్యం.

☞ తెలంగాణ వాక్యం హిందూ-ముస్లిమ్ భాయీ భాయీ వంటి లౌకిక వాక్యం. తెలంగాణ ప్రజల్లో 'అంగూర్లు, సేపులు, కిస్మిస్లు, మోసంబీలు, సంత్రాలు' మొదలైన పదాలు ఫలవూపదమై ఉంటవి. తెలంగాణలో తెలుగు, ఉర్దూ పదాల మేళవింపు లంక పిండి లేదా శనిగె పిండిల కొద్దిగంత బియ్యప్పిండి కల్పితే తయారైన అప్పాల తీరుగ కమ్మగ కరకర ఉంటది.

☞ ముఖ్యంగా తెలంగాణ వాక్యం మృదుమధురం, ప్రసాద గుణభరితం. లాలిత్యం, మాధుర్యం అనేవి తెలంగాణ మాటకు పెట్టని అలంకారాలు. తెలంగాణ వాక్యానికి ఈ లాలిత్యగుణం పల్లె ప్రజల ముచ్చట్ల నుండి వచ్చింది. ఆశు కథా కథన రీతివల్ల అబ్బింది. ఉర్దూ సాహితీ ప్రభావం వల్ల వచ్చింది. తెలంగాణ ప్రజల అమాయకత్వం నుండి, నిరాడంబరత్వం నుండి తెలంగాణ వాక్యం సాదా సీదాగా అలతి యలతి లలిత పద బంధురంగా, సుందరంగా మారింది. 'అల్పాక్షరాల్లో అనల్పార్థ రచన'లా సాగింది.


☞ తెలంగాణ వాక్యం దేశికవితా సంప్రదాయంలో నడిచింది. జానపద వారసత్వంలోంచి వచ్చింది. పాల్కురికి సోమన ప్రజల కథలను ప్రజల ఛందంలో, ప్రజల భాషలో 'బసవపురాణం' రాశాడు. సోమ న వారసులు పోతన, భక్త రామదాసు, కాళోజీ తదితరుల పరంపర కొనసాగుతూనే ఉంది.

☞ తెలంగాణది ధిక్కార వాక్యం. అది అధికార వాక్యం కాదు. ఆధిపత్య భావజాల వాక్యం కాదు. రెండున్నర జిల్లాల వంటిది కాదు. పది జిల్లా ప్రజల పదిలమైన వాక్యం.


☞ తెలంగాణ వాక్యం నుడికార సమేతం. ఇక్కడి జాతీయాలు, సామెతలు ప్రత్యేకమైనవి.'వాడు చేయి తిరిగిన రచయిత' అక్కడి జాతీయం. 'వాడికి చెయ్యి తిరుగంగనే అప్పులు కడుతడు' ఇక్కడి జాతీయం. ఆంధ్ర 'చేయి తిరుగుడు'అంటే రచనలో నిపుణుడు అని. తెలంగాణ 'చెయ్యి తిరుగుడు' అంటే ఆర్థికంగా కొంత వెసులు బాటు దొరకడం అని.

– డా. నలిమెల భాస్కర్


అతుకుల బొంత, గతుకుల బాట





పుస్తకం: తెలంగాణ సాహిత్యరత్నాల వీణ
రచన : డా.ద్వా.నా.శాస్త్రి
వెల : రూ.250
ప్రతులకు : నీల్‌కమల్ పబ్లికేషన్స్ ప్రై.లి
సుల్తాన్ బజార్, హైదరాబాద్- 500095
ఫోన్ నెం: 040-24757140, 24757197
website : www.neelkamalbooks.com





పుస్తకం: వెన్నెల కొలిమి
రచన : గాజుల శ్రీధర్
వెల : రూ.60
ప్రతులకు : అనిత, ఇ.నెం. 2-4-854/1
బహుజన నిలయం, సమతాపురికాలనీ, న్యూనాగోల్,
హైదరాబాద్. (అన్ని ప్రముఖ బుక్ షాపుల్లో)
ఫోన్ నెం: 9849719609





పుస్తకం: ఎంకటమ్మ గుడి (మినీ నవల)
రచన : వీర పూర్ణచందర్‌రావు
వెల : 50
ప్రతులకు : విశ్వసాహితి
1-3-1/1, కవాడిగూడ
హైదరాబాద్ - 500080,
ఫోన్ నెం: 040-27533177





పుస్తకం: మనాది (యాది పాటలు)
రచన : మాసాయిపేట యాదగిరి మాదిగ
వెల : రూ.50
ప్రతులకు : మాసాయిపేట యాదగిరి మాదిగ
గ్రా. మాసాయిపేట, మం. వెల్దుర్తి, మెదక్- 502335
ఫోన్ నెం: 9849247751
విశాలాంధ్ర బుక్ హౌస్, మైత్రి బుక్ హౌస్





పుస్తకం: ఆచార్య ముదిగంటి గోపాలరెడ్డి జీవితం - వ్యక్తిత్వం - పాండిత్యం
రచన : ముదిగంటి సుజాతరెడ్డి
వెల : రూ.120
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ (అన్ని బ్రాంచీలు),
నవోదయ బుక్ హౌస్, కాచిగూడ,
హైదరాబాద్





పుస్తకం: రూపం - సారం (సాహిత్యంపై బాలగోపాల్)
రచన : హైదరాబాద్ బుక్ ట్రస్టు
వెల : రూ. 150
ప్రతులకు : హైదరాబాద్ బుక్ ట్రస్టు, ప్లాట్ నెం. 85
బాలాజీనగర్, గుడిమల్కాపూర్,
హైదరాబాద్ - 500067
ఫోన్ నెం: 040-23521849




పుస్తకం: స్ఫూర్తి పాటలు
రచన : ప్రజా నాట్యమండలి
వెల : రూ.200
ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌస్
(అన్ని బ్రాంచీలు)




పుస్తకం: నాటకరంగ వ్యాసాలు
రచన : ఎస్.ఎస్. కామేశ్వరరావు
వెల : రూ. 120
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ (అన్ని బ్రాంచీలు)
ప్రజాశక్తి బుక్ హౌస్ (అన్ని బ్రాంచీలు)
నవోదయ బుక్ హౌస్,
హైదరాబాద్




పుస్తకం: తొలిపూత
రచన : వంగర నరసింహారెడ్డి
వెల : రూ.50
ప్రతులకు : వంగర నరసింహారెడ్డి
గ్రా.సముద్రాల, మం. కొహెడ
జిల్లా : కరీంనగర్
ఫోన్ నెం: 9848261284




పుస్తకం: కాళోజి కాహళి
(కాళోజి శతజయంతి సంచిక)
రచన : బి.నరసింగరావు
వెల : రూ. 250
ప్రతులకు : కాళోజీ శత జయంతి ఉత్సవ కమిటి
గ్రీన్ ఛానల్, ఇం.నెం.6-3-634, నస్ర్ స్కూల్
ఎదురుగా, ఖైరతాబాద్, హైదరాబాద్ -500004

## పుస్తక పరిచయం

పుస్తక పరిచయం శీర్షిక ద్వారా వివిధ పుస్తకాలను పాఠకులకు పరిచయం చేసే ప్రయత్నం ఇది. ఈ వేదిక ద్వారా పాఠకులకు తమ పుస్తకాలను పరిచయం చేయాలనుకునే రచయితలు, ప్రచురణ సంస్థలు తమ పుస్తకాలు రెండు కాపీలను దిగువ చిరునామాకు పంపించవచ్చు. వీలు వెంట వాటిని ప్రచురిస్తాం. సమకాలీన సామాజిక అంశాలతో కూడిన కొత్త పుస్తకాలకు ప్రాధాన్యం.

పుస్తకాలు పంపించాల్సిన చిరునామా:

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND : **"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail: deccanlandindia@gmail.com www.deccanland.com

DECCAN tv

అనునిత్యం... తెలంగానం
అనుక్షణం... ప్రజల కోసం

తెలంగాణ గుండెచప్పుడుగా
మనరాష్ట్ర ప్రగతి బాటగా
పునర్‌నిర్మాణంలో చేదోడుగా
సమస్యల పరిష్కారంలో ప్రజల గొంతుకగా
అనునిత్యం మీకు తోడుగా
మీ ఉన్నతిలో మీ నేస్తంగా
విలక్షణ కార్యక్రమాలతో
విశిష్ట ప్రత్యేక కథనాలతో
మీ దక్కన్ టీవీ!

- One to One
- క్రియేటివ్ జంక్షన్
- వేకప్ న్యూస్ విత్ మ్యూజిక్
- పరంపర
- Ma... Ma.... Mazak
- రైతు
- Turning Point
- మన చరిత్ర
- లెటజ్ థింక్
- Hmmm GooooooD
- జనం సోయి
- టి.ఆర్.సి. చర్చ

హాత్ వేలో 70 నెంబర్

**Studio :** Burri Residency, 8-2-624, Road No. 10, Near City Center Mall, Banjara Hills, Hyderabad - 500 034, Telangana State, India. Ph : 040-33457802, Cell : 9505523332

DECCAN tv
Voice of Telangana

www.deccantv.com Telugu News Channel deccantvhyd@gmail.com

DECCAN LAND, Telugu Monthly PRINTED: 1- September - 2015
Postal Dates: 2nd & 3rd Every Month
RNI Regn. No. APTEL/2012/46784
Postal Permission, LII/RNT/HD/1167/2015-17




JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD

(Sponsored by Joginpally B.R. Educational Society)

JBR Architecture College, a leading architecture college, located at Banjara Hills Road No. 1, Hyderabad, is the process of recruiting staff for various full time positions. Applications are invited for the following posts:

- PRINCIPAL (1 post)
- PROFESSOR (1 post)
- ASST. PROFESSOR (2 posts)
- ASSOC. PROFESSOR (2 posts)

Qualification and experience as per Council of Architecture norms, Pay scale as per norms.

Interested candidates may send their complete Bio-Data and Copies of certificates within 7 days to :

6-3-248/1/1/A, 2nd Floor, Bhaskar Plaza, Road No. 1, Banjara Hills, Hyderabad, Telangana-500 034.
Ph : 040-66105270. or send email to : jbrarchitecture@gmail.com

Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar